DIR. OF INFORMATION & PUBLIC RELATIONS, GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD, NEWS PAPER RECORDS FILE COPY

స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

101403

సంపుటి: 14 సంచిక: 113 : : హైదరాబాద్, బుధవారము 3-5-1961 6 పేజీలు 7 నయాపైసలు

అస్సాంలో [redacted] నిర్మాణం

నవాల్ కాంటియా, మే 2: అస్సాం ఈశాన్యభాగం 250 మైళ్ల పొడవున పైప్ లైన్ వేయడానికి వెయ్యిమందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారు. గౌహతికి సమీపంలోగల నున్ మతివద్ద పబ్లిక్ విభాగంలో ఏర్పరచబడిన నూనెశుద్ధి కర్మాగారానికి ఈ పైప్ లైన్ ద్వారా నవాల్ కాటియా మోరన్ నూనెగనులనుండి ముడినూనె చేర్చబడగలదు.

నున్ మతినూనెశుద్ధి కర్మాగారం ఈ వర్తమాన సంగతులోనే ఉత్పత్తిని ప్రారంభించగలదు 250 మైళ్ల పొడవు వేయబడుతున్న పైప్ లైన్ వచ్చే అక్టోబర్ వరకు మరో 470 మైళ్ళపొడవు బిహార్ లోని బారోని నూనె శుద్ధి కర్మాగారంవరకు వేయబడుతుంది.

ఒరిస్సా ఎన్నికలకు నెహ్రూ-మొరార్జీ ప్రచారం

[illegible], మే 2. [illegible] ఎన్నికలలో కాంగ్రెసుకు ప్రచారం [illegible] తొడవడంలో పాల్గొనాని [illegible] కేంద్ర ఆర్థిక మంత్రి [illegible] జిల్లాలలో పర్యటిస్తారు.

మే 24న శ్రీ నెహ్రూ ప్రత్యేకవిమానంలో భువనేశ్వర్ కువస్తారు. పూరి, బాలాసోర్, మయూర్ భంజ్ జిల్లాల పర్యటిస్తాయి. 26వ తేదీన దుర్గాపూర్ వెళ్ళుతారు. భువనేశ్వరు, పూరీ, బాలాసోర్, బారీపాదాలో బహిరంగసభలందు ప్రసంగిస్తారు. మే 22న సంభల్ పూర్ జిల్లాలోని [illegible] గూడాకు మొరార్జిదేశాయి వస్తారు 28వరకు పర్యటిస్తారు.

లావోస్ ప్రధాన రంగంలో యుద్ధ విరమణ

అంతర్జాతీయ సమావేశానికి సావంగ్ వతానా ప్రాతికూల్యం

దానితో సమావేశ ప్రతిపాదనను ఉపసంహరించుకుంటూ ప్రిన్స్ నరోదం ప్రకటన

వియన్ టైన్, మే 2

లావోస్ రాజు సావంగ్ వతానా లావోస్ అంతర్యుద్ధ పరిష్కారానికి లావోస్‌లోని భిన్న పక్షాలు సమావేశమై తేల్చుకోవలసిందేగాని అంతర్జాతీయ సమావేశం జరుపడం అక్రమమని అభిప్రాయం తెలియపరిచినందున 14 రాజ్యాల అంతర్జాతీయ సమావేశాన్ని మే 12 కు ఏర్పాటుచేయడానికి పూనుకున్న కాంబోడియా అధిపతి ప్రిన్స్ నరోదం సిహానౌక్ తన ప్రయత్నంనుండి విరమిస్తూ ప్రకటన చేశాడు.

లావోస్ యుద్ధవిరమణ పరతుల్ని గురించి వివరాలు చర్చించుటకోసానికి లావోస్ పక్షాల నాయకులు కాంబోడియా రాజధాని పాంఫేలో సమావేశ కావాలన్న తన ఆహ్వానాన్ని కూడా నరోదం సిహానౌక్ నిన్న ఉపసంహరించుకున్నాడు. (అంతకు పూర్వమే పాంఫే సమావేశానికి హాజరు కావడానికి లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమాలు ఆమోదించి ఉన్నారు.) కాంబోడియా అధిపతి ప్రయత్నం ఫలితమే లావోస్ యుద్ధ విరమణకు బ్రిటిష్ సహాధ్యక్ష రాజ్యాలు బ్రిటన్, రష్యాలు విజ్ఞప్తిచేసి ఉన్నాయి.

లువాంగ్ ప్రవాంగ్‌లో క్రిస్మస్ పండుగ లావోస్ రాజు సీసావాంగ్ అంత్యక్రియలకు హాజరై తిరిగి పాంఫేకు బయలు దేరుతూ నరోదం సిహానౌక్ తన ప్రకటన చేశాడు. దీనితో లావోస్ సమస్య మళ్ళీ మొదటికి వచ్చినట్లు అయింది.

అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ ప్రత్యేక ప్రతినిధి అవరెల్ హారిమన్ నున్న లావోస్ సమస్యపై రాజు సావంగ్ వతానా, కాంబోడియా ప్రిన్స్ నరోదంలతో చర్చలుజరిపాడు. త్వరలో యుద్ధవిరమణ జరుగకపోతే బయటి సహాయాన్ని లావోస్ ప్రభుత్వం అభ్యర్థించాల్సివస్తుందని లావోస్ పైనికాధికారులు హారిమన్‌తో చర్చల సందర్భముగా వెల్లడించినట్లుతెలిసింది. ప్రిన్స్ నరోదం నిన్న లువాంగ్ ప్రవాంగ్‌లో బ్రిటిష్ రాయబారిని కూడా కలిశాడు.

జులై 31లోగా జోమో కెన్యాటా విడుదల

లండన్, మే 2

కెన్యా జాతీయ నాయకుడు జోమో కెన్యాటా జులై 31వ తేదీలోపలవిడుదలచేయబడతాడని లండన్‌లో పొక్కిన వార్తలను, కెన్యా లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని నయిరీ ప్రాంత ప్రతినిధి జోసెఫ్ మాతెంగె ఇక్కడకు నిన్న చేరినతర్వాత ఖాయం చేశారు. వైరోబీలోని విశ్వసనీయ వర్గాల ద్వారా యీ సమాచారం తనకు తెలిసిందని ఆయన చెప్పారు.

గమనిక

"గద్వాల మున్సిపల్ ఎన్నికలలో పౌర కాంగ్రెస్‌కు అఖండ విజయం" అను శీర్షిక మే 1 న పొరపాటున ముద్రించబడింది. పౌర కాంగ్రెస్ నిలిపిన 17 గురు అభ్యర్థులలో 15 గురిని సైకిల్ గుర్తుగల అభ్యర్థులు ఓడించి అఖండ విజయం పొందారని, యీ వర్గానికి శ్రీ సత్యారెడ్డి నాయకత్వం కలదని పాఠకులు గమనించ ప్రార్థన. సం॥

చరలకు రంగు వేయటం మాప్రత్యేకత

నగర కాంగ్రెస్ కమిటి భవనం

4వ తేదీన యు. పి. గవర్నర్ చే శంకుస్థాపన

హైదరాబాదు, మే 2

ఈ నెల నాల్గవ తేదీన సాయంత్రం ఆరుగంటలకు నగర కాంగ్రెస్ కమిటి భవనానికి ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బి. రామకృష్ణరావు శంకుస్థాపన చేస్తారు.

సుల్తాన్ బజార్‌లోని మహిళా కళాశాల ప్రక్కన రెసిడెన్సీ రోడ్డుపై రు. 1 లక్ష వ్యయంతో ఈ భవనం నిర్మింపబడుతున్నది.

కోడంత పులిపిల్ల!

హైదరాబాద్, మే 2

పబ్లిక్ గార్డెన్స్‌లోని జంతుశాల అధికారికి కొన్నాళ్ళక్రితం ఖమ్మంనుండి ఒక పులిపిల్ల పట్టుబడినట్టు దానిని తీసుకొని వెళ్ళ వలసినదిగా ఫోన్ ద్వారా వర్తమానం అందింది. ఆ పులిపిల్లను పట్టుకోరావడానికై ఖమ్మానికి ఒక సూపర్ వైజర్ రెండు పోర్టబుల్ లోనులతో ఒక మోటార్ ట్రక్ ఇచ్చి పంపబడినాడు.

ఇంతకూ ఇక్కడికితీసుకొనిరాబడిన ఆ పులిపిల్ల కోడంత ప్రమాణంలో ఉన్నది. దీన్ని తేవడానికై చేయబడిన ఆర్భాటం ఖర్చు అత్యధికం.

అస్సాం ఆయిల్ కంపెనీ

న్యూఢిల్లీ, మే 2

మన దేశంలోని ప్రధాన నూనె కంపెనీలలో ఒకటగు అస్సాం ఆయిల్ కంపెనీని రూపాయి కంపెనీగా మార్చే ప్రతిపాదన పరిశీలింపబడుతున్నదనిదిని జనరల్ మేనేజర్ ఎమ్. జె కొండన్ దిగ్బోయిలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలిపారు.

లావోస్‌లో నేడో రేపో యుద్ధ విరమణ

జరుగగలదని తాను భావిస్తున్నట్లు ప్రధాని శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 2

లావోస్‌లో ఒకటి రెండు రోజులలో యుద్ధవిరమణ జరుగగలదని తాను భావిస్తున్నట్లు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు విలేఖరులకు చెప్పారు.

లావోస్ విషయంలో యీ మధ్య జరిగిన పరిణామాల విషయమై "తమ అభిప్రాయమేమ"ని శ్రీ నెహ్రూను విలేఖరులు అడుగగా ఆయన పైవిధముగా చెప్పారు.

జెనీవాలో 14 రాజ్యాల సమావేశం జరుగాలని యువరాజు సోరోడోం సిహానోక్ చేసిన కాంబోడియా ప్రతిపాదన ఉపసంహారణపైకి శ్రీ నెహ్రూ దృష్టినిమళ్ళించగా "నాకేమీ తెలుసు. ఆ విషయమై మేము సంప్రదిస్తున్నాం. వార్తాపత్రికల్లో చూచిన విషయాలకన్నా నాకేమీ అధికంగా తెలియవు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

లావోస్‌లో యుద్ధవిరమణ అంగీకరింపబడువరకు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం అచటికి వెళ్ళగూడదని చేయబడినసూచనను ప్రస్తావించిసాధ్యమైనంత త్వరలో యుద్ధవిరమణ జరుగాలని తాము కాంక్షిస్తున్నామని, ఒకటి రెండురోజులలో యుద్ధవిరమణ జరుగగలదని పర్యవేక్షక సంఘం అచటికి పోవుచున్నచో మంచిదే. అది కొంతవరకు సహాయపడగలదని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఒకటి రెండు రోజుల్లో యుద్ధ విరమణ జరుగ గలదనుటకు నమ్మకమైన ఆధారాలేవైనా తనకు లభించాయేమోననివిలేఖరులడుగగా వివిధ ఆధారాలనుండి అది తప్పకుండా జరుగుతుందనే నమ్మకము తనకు కుదిరినట్లు ఆయన [illegible] యువరాజు [illegible]కు వార్తా [illegible] చేశు [illegible]ంచగా [illegible]గము [illegible] గలరు. పాలం విమానాశ్రయములో నేను వారితో కలువగలను. అందుకై మేమిపుడు సంప్రదింపులు జరుపుతున్నాం" అని శ్రీ నెహ్రూ ప్రత్యుత్తరించారు.

లావోస్ పరిస్థితిని గూర్చి చర్చించుటకు బ్రిటిష్ హైకమీషనర్ నేడు ప్రధానిని కలిశారు. వీరిద్దరు అరగంటసేపు మాట్లాడారు. ఆయన ప్రధానిని కలియుటకు బ్రిటన్‌నుండి యేదైనా సందేశ మొచ్చిందేమోనని ఒక విలేఖరి అడుగగా అట్టిదేమీ లేదని ఆయన చెప్పారు.

అభ్యర్థి పేరు క్రింద అతని పార్టీపేరు

బ్యాలెట్ పత్రంపై ముద్రించకూడదని ఎన్నికలసంఘనిర్ణయం

న్యూఢిల్లీ, మే 2

రానున్న సాధారణ ఎన్నికలలో పాల్గొను అభ్యర్థులు ఏ పార్టీకి సంబంధించినవారో ఆ పార్టీ పేరును బ్యాలెట్ పత్రాలపై ఆయా అభ్యర్థుల పేర్ల క్రింద ముద్రించగూడదని ఎన్నికల సంఘం నిర్ణయించింది.

నిన్న లోకసభలో శ్రీ ఎస్. ఎన్. దాస్ ప్రశ్నకు సమాధానమిస్తూ న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఎమ్. హజార్నవీస్ పైవిషయాన్ని వెల్లడించారు.

ఈ విషయమై ఎన్నికల సంఘం లోకసభకు చెందిన వివిధ రాజకీయ వర్గాల ప్రతినిధులతో సంప్రదించగా కొందరు గుర్తింపు పొందినా పొందకున్నా ఆ పార్టీ పేరు దానికి చెందిన అభ్యర్థి పేరు క్రింద ముద్రించాలని సూచించారని, మరి కొందరు అలాగాని పక్షంలో గుర్తింపు పార్టీలకు మాత్రమే యీ సౌకర్యాన్ని యివ్వకూడదనే అభిప్రాయాన్ని వెల్లడించారని. అయితే మొదటి అభిప్రాయంతోనే పలువురు ఏకీభవించారని హజార్నవీస్ తెలిపారు.

ఫెనినదిపై తాత్కాలిక ఒప్పందం

న్యూఢిల్లీ, మే 2

ఫెనినదిపై ఉభయ దేశాల మధ్య తుది పరిష్కారం కుదిరేవరకు ఇండియా పాకిస్తాన్ జాతీయులు దానిని ఉపయోగించుకొనవచ్చునని తాత్కాలికంగా ఒక ఒప్పందం కుదిరినది

విదేశాంగ వ్యవహారాల మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి జె. ఎస్. హజారికి నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఈ [illegible] తెలిపారు.

త్వరలో దేశవ్యాప్తంగా పోరాట విరమణకు అవకాశాలు

ఉభయపక్షాల ప్రతినిధుల తొలి సంప్రదింపులు సంతృప్తికరంగా ముగింపు

వియంటియెన్, మే 2

వాంగ్ వియంగ్‌కు దక్షిణాసగల ప్రధాన యుద్ధరంగంలో గతరాత్రి పోరాటం విరమించబడింది. లావోస్‌లోని రైట్ వింగ్ ప్రభుత్వ ప్రతినిధులు వామపక్ష పథెట్ లావో విప్లవకారుల ప్రతినిధులు సమావేశమైన ఫలితంగానే ఈరంగంలో పోరాటం విరమించబడినదని అధికారికంగా ప్రకటింపబడినది.

రైట్ వింగ్ ప్రభుత్వ రక్షణ మంత్రి జనరల్ ఫౌమినోసవాన్ పత్రికా ప్రతినిధులకు ఈ సమాచారాన్ని అందిస్తూ లావోస్ అంతటా యుద్ధవిరమణకై నేడు తిరిగి సంప్రదింపులు జరుగగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

బాంకాక్ నుండి అందిన వార్తల ప్రకారం ఉభయ పక్షాల ప్రతినిధుల సమావేశం నేడు గూడా జరిగింది.

లావోస్‌లో యుద్ధ రంగమంతటా పోరాట విరమణ జరిగినట్టయితే ప్రస్తుతం ఢిల్లీలో సమావేశ మవుతున్న మూడు రాజ్యాల కమిషన్ యుద్ధ విరమణ పర్యవేక్షణకై లావోస్‌కు వెళ్లుటకు బ్రిటన్ రష్యాలు ఆదేశించగలవని తలచవచ్చును.

ఇండో-చైనాపై 1954లో జెనీవాలో జరిగిన సంప్రదింపులకు సహాధ్యక్ష రాజ్యాలగు రష్యా బ్రిటన్‌లు గత సోమవారం లావోస్‌లో యుద్ధ విరమణ సంయుక్తంగా ఆపిలుపేసి ఈ కమిషన్‌ను యుద్ధ విరమణకై సన్నాహకపనుల ప్రారంభించ వలసినదిగా ఆదేశించిన విషయం పత్రికా పాఠకులు ఎరుగుదురు.

లావోస్‌లో శాంతిస్థాపనకై ఆంగ్లో సోవియట్ పథకం ప్రకారం జెనీవాలో ఈనెల 12న ప్రధానులుగు రాజ్యాల అంతర్జాతీయ సమావేశం జరుగాల్సి ఉన్నది. కాని ఇట్టి సమావేశం ఎంతవరకు పొసగగలదో అనుమానాస్పదమే.

జనరల్ ఫౌమి ప్రకటన

లావోస్ ప్రభుత్వ పక్షాన జనరల్ ఫౌమి నేడు చేసిన ప్రకటనలో ఉభయ పక్షాల మధ్య తొలి మారుగా జరిగిన చర్చలు కేవలం సైనిక స్థాయిలోనే జరిగినవని తెలిపారు.

ఇవి లెఫ్టినెంట్ కర్నల్ షివోలాం ఫోన్‌ఫాంగ్ మరియు మేజర్ పట్‌ఛాబ్ మధ్య జాన్ వాంగ్ అగ్రామానికి ఉత్తరంగా జరిగినవి. లావోస్ అంతటా యుద్ధవిరమణ ప్రకటింపబడగలదని యుద్ధవిరమణ విషయాల చర్చించేందుకు ఉన్నతస్థాయి సమావేశం జరుగగలదని జనరల్ ఫౌమి తమ ప్రకటనలో తెలియచేశారు. ఈ యుద్ధ విరమణకై ఎట్టి షరతులు విధించబడటం లేదు. ముందు ముందు పథెట్ లావో ప్రతినిధులతో రాజకీయ అంశాలపై సంప్రదింపులు జరుగగలవని ఈతను సూచించారు.

దక్షిణ లావోస్‌లోని తిరుగుబాటుదారులకు రష్యన్‌లు సైనిక సామాగ్రిని ఇంకా అందచేస్తూనే ఉన్నారని మరో సమాచారం అరిందీ.

అవసర వస్తువుల చట్ట ఆవశ్యకత

ఆహార ధాన్యాల మేరకు క్రమంగా తగ్గిపోతున్నదని శ్రీ ఎస్. కె. పాటిల్

న్యూఢిల్లీ, మే 2

ఆహార ధాన్యాలకు సంబంధించినంత వరకు అత్యవసర వస్తువుల చట్టం అవసరం క్రమంగా తగ్గిపోతున్నదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు రాజ్యసభలో పేర్కొన్నారు.

"చాలా రాష్ట్రాలలో ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించవలసిన అవసరం తీరిపోయింది. గోధుమ మండలాల ఆవశ్యకతగూడా తీరిపోతున్నది. బియ్యం పరిస్థితి మాత్రం ఇంకా కొంత అభివృద్ధి చేయబడవలెను. అందువల్ల ఆహార మంత్రాంగానికి సంబంధించినంతవరకు క్రమంగా అవసరవస్తువుల చట్టపు ఆవశ్యకతే తగ్గిపోతున్నది" అని అన్నారు.

వ్యాపారస్తులకు ఇవ్వబడు లైసెన్సులు పర్మిట్ల నిబంధనల ఉల్లంఘించినచో వారివద్ద సెక్యూరిటీ డిపాజిట్లు కోరు అధికారాన్ని ప్రభుత్వానికి ఇచ్చే ఈచట్టపు సవరణబిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ పాటిల్ పైవిధంగా తెలిపారు.

ఈబిల్లులో చిన్నతరహా నేరాలకు తక్కువశిక్షలు విధించే అవకాశం కల్పించబడినది. దీనిని పలువురు సభ్యులు ఆహ్వానించారు.

ఢిల్లీలో టాగూర్ శతజయంత్యుత్సవాలు

సమ్రూభవనంలో టాగూర్ పై డాక్యుమెంటరీ ప్రదర్శనతో ప్రారంభం

న్యూఢిల్లీ, మే 2

రవీంద్రనాథ్ టాగూర్ శతజయంత్యుత్సవాలు ఇక్కడ రవీంద్రునిపై తీయబడిన డాక్యుమెంటరీని సమ్రూభవనంలో ప్రదర్శించడంతో ప్రారంభమైనవి. ప్రఖ్యాత ఫిలిం నిర్మాత సత్యజిత్ రాయ్ ఈ డాక్యుమెంటరీని కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ యొక్క ఫిలిమ్స్ డివిజన్ వారికై నిర్మించడానికి రెండుసంవత్సరాలకు పైగా శ్రమించారు.

ప్రధాని నెహ్రూ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రిమండలి సభ్యులు విదేశాల రాయబార ప్రతినిధులు, అధికారులు, ఆర్టిస్టులు తదితరులు గంటసేపు ప్రదర్శింపబడిన ఈ చిత్రాన్ని చూచారు.

వర్కింగ్ జర్నలిస్టుల కార్యాలయంలో చోరి

హైదరాబాదు, మే 2

ఏప్రిల్ 29న రాత్రి ఫతేమైదాన్ వద్దగల ఆంధ్రప్రదేశ్ వర్కింగు జర్నలిస్టుల కార్యాలయంలో దొంగలుపడి ఒక రెమింగ్‌టన్ టైప్ రైటర్‌ను ఒక జనతా సైంటిఫిక్ గోడగడియారాన్ని ఒక క్రొత్త జంపఖానాను రెండు గ్రామోఫోన్ తాళాలను అపహరించారు. నిన్న సాయంత్రం యథావిధిగా 6 గంటలకు ఈ కార్యాలయం తాళం వేయబడినది నేటిమధ్యాహ్నం ఆఫీస్ బాయివచ్చి చూడగా తలుపులుతెరచి [illegible] యి. పోలీసులకు యీ కేసు [illegible]వెనక్కి.

బొంబాయిలోని పెద్ద భూస్వాములు!

బొంబాయి, మే 2

బొంబాయిలో ఇద్దరు భూస్వాములున్నారు, వారు మరెవరోకాదు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 7 మహారాష్ట్ర హౌసింగ్ బోర్డు. ఇవి రెండూ రు. 36 కోట్ల విలువ చేసే ఆస్థిని కల్గిఉన్నాయి. బొంబాయి ప్రభుత్వం ఏర్పరచిన హౌసింగ్ బోర్డు ఇండ్లలో దాదాపు 50 వేల కిరాయదార్లున్నారు. ఇది రు. 30 కోట్ల మేరకు భవనాల నిర్మాణానికి ఖర్చుచేసింది. ఎల్. ఐ. సి. క్రింద 185 భవనాలున్నాయి. వీనిపై ఇది రు. 6.5 కోట్ల ధనాన్ని ఖర్చుచేసింది.

వార్తాపత్రికా పరిశ్రమకు వేతన నిర్ణాయక బోర్డు

ఏర్పరచే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని స్పష్టీకరణ

కొత్తఢిల్లీ, మే 2

వార్తా పత్రికలలోని పనివారలకందరికి కలిసి వచ్చే విధంగా వేతన నిర్ణాయక బోర్డును ఏర్పరచే ప్రతిపాదనను ప్రత్యం పరిశీలించినదని అట్టి బోర్డు నిర్మాణ అవశ్యకత లేదని నిర్ణయం తీసుకోబడినదని కేంద్ర కార్మిక ఉపమంత్రి నేడు లోకసభలో తెలిపారు.

ఒరిస్సా ఎన్నికలు

120 స్థానాలకు పోటీచేయ గణతంత్ర పరిషత్తు నిర్ణయం

బాలంగీర్, మే 2

ఒరిస్సాలో జూన్‌లో జరుగు ఎన్నికలకై 120 అసెంబ్లీ స్థానాలకు గణతంత్ర పరిషత్ పోటీచేయ నిశ్చయించింది. పరిషత్ పార్లమెంటరీబోర్డు ఇక్కడ సమావేశమై 118 మంది అభ్యర్థుల నిర్ణయించినది. మిగతా ఇద్దరి పేర్లు తర్వాత నికరపరచబడగలవని పార్టీకార్యదర్శి ప్రకటించాడు. ఈ నూట పద్దెనిమిది మంది లోమిశ్రమ మంత్రివర్గంలో పనిచేసిన ఐదుగురు పరిషత్తు సభ్యులు ఉన్నారు.

ఐచ్ఛిక సెలవులు

హైదరాబాద్, మే 2

ఐచ్ఛిక సెలవుదినంనాడు అత్యవసరమైన ప్రభుత్వ పనిమూలంగా పరిశ్రమోద్యోగికి సెలవు నిరాకరించటం జరిగితే ఆరోజుకుబదులు మరొక రోజు యెప్పుడైనా వాడుకోటానికి అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇతే పరకంగానైనా ఐచ్ఛిక సెలవులుగా వాడినవి సంవత్సరానికి మూడుకంటె ఎక్కువకారాదు.

ముఖ్యమంత్రి ఇంటిముందు సోషలిస్టుల ప్రదర్శన

హైదరాబాద్, మే 2

మొన్న పీతారాంపేట సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యాలయంనుండి 100 మంది సోషలిస్టులు ఊరేగింపుగా బయలుదేరి రాత్రి 8-30 గంటలకు ముఖ్యమంత్రి నివాసగృహానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి గృహంలో లేనందువల్ల ముఖ్యమంత్రికి సమర్పించదలచిన నివేదిక నొకదానిని గేటుపై అంటించ యత్నించగా పోలీసులు మజ్ హారొద్దీన్, అంజయ్య అను వారలను అరెస్టుచేసి తర్వాతవిడిచిపెట్టారు.

ధరలను నిర్ణయించాలని, ప్రజాజీవితంతో వెనుకబడిన తరగతులకు 60 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని, ఇంగ్లీషుభాషను ప్రభుత్వ వ్యవహారాలలో వాడగూడదని వ్యవసాయంపై పన్నులుండగూడదని, వ్యవసాయ కూలీల పరిస్థితి మెరుగు చేయాలని ఆ నివేదికలో కోరబడింది.

భారతదేశానికి మరో ఎరువుల ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, మే 2

పర్షియన్ జల సంధి ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే రసాయనిక వాయువుల తయారుకాగల అమోనియాద్రవంతో ఎరువుల తయారుచేసే కర్మాగారాన్ని ఒక అమెరికన్ సంస్థ భారతదేశంలో ఏర్పరుస్తానన్నదని యీ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి సతీశ్ చంద్ర నేడు లోకసభలో తెలిపారు.

లియోపాల్డ్‌విల్లికి షోంబే

కాక్విల్ హోట్‌విల్లి, మే 2

కటాంగా అధ్యక్షులు మోసే షోంబే ఇంకా ఇక్కడ నిర్బంధంలోనే ఉన్నాడు. ఈతను ఇక్కడ జరుగుతున్న కాంగో నాయకుల సమావేశం పూర్తిఅయ్యే వరకు ఇక్కడే ఉంచబడగలడని చెప్పబడుతున్నది.

ఈతనిని జనరల్ మొబుటు పారాట్రూప్ సైనికులు కావలా కాస్తున్నారు. లియోపాల్డువిల్లికి షోంబే రహస్యంగా చేర్చబడి అక్కడ నిర్బంధంలో ఉంచబడగలడని తెలుస్తున్నది.

క్యూబా సోషలిస్టు దేశమే

ఎన్నికలు జరిపించబడవని కాస్ట్రో మేడే ప్రసంగం

కీవెస్ట్ (ఫ్లోరిడా), మే 2

క్యూబాను సోషలిస్టుదేశంగా ప్రకటిస్తూ గతరాత్రి మే దినోత్సవాల సభలో క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో దేశంలో ఎన్నికలేమీ జరుగబోవని వెల్లడించారు.

హవానా టెలివిజన్ బ్రాడ్‌కాస్టు ద్వారా కాస్ట్రో ప్రసంగం వినిపించింది.

అమెరికాను గతమాసపు విప్లవానికి మూలకందంగాదూషిస్తూ కాస్ట్రో "కెన్నెడీకి సోషలిజం ఇష్టంలేకపోతే మాకు సామ్రాజ్యవాదం, కేపిటలిజాలు ఇష్టంలేదు. తనదేశ తీరం నుండి 90 మైళ్ళలో సోషలిస్టు దేశాలు వున్నాయని కెన్నెడీ క్లెయిం చేసినట్లే మాకు 90 మైళ్ళలో కాపిటలిస్టు సామ్రాజ్యవాద దేశాలు వున్నాయని మేము క్లెయించేయవచ్చు" అన్నాడు.

కాస్ట్రో గొంతెత్తి "మీకు ఎన్నికలు అవసరమా?" అని ప్రశ్నించగా "అక్కరలేదు" అని జనంనుండి జవాబు వచ్చింది.

క్యూబాలో దమననీతిని ఉపయోగించే వర్గంవారికి పైకిరారు. శ్రామిక వర్గం యిప్పుడు ప్రభుత్వంలో ఉంది అని కాస్ట్రో ప్రకటించాడు.

నిన్న మేడే ఉత్సవాల్లో పాల్గొని కాస్ట్రో ప్రసంగాన్ని నిన్న ప్రజల 30 లక్షలుంటారని అంచనా వేయబడింది.

మోతీలాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవ

శత జయంత్యుత్సవసభలో ప్రశంస

హైదరాబాద్, మే 2

సంకుచిత మనస్తత్వము మతపాండిత్యము, గ్రూపుతత్వాల ప్రజలు విడనాడి జాతిసంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్రగవర్నర్ భీమసేనసచార్ కోరారు.

మోతీలాల్ నెహ్రూ శత జయంత్యుత్సవాల సందర్భముగా మొన్న ఎగ్జిబిషన్ మైదానములో జరిగిన కార్యక్రమానికి అధ్యక్షతవహిస్తూ గవర్నర్ మోతీలాల్ నెహ్రూ లాంటి జాతీయ నాయకుల జీవితాలనుండి ఉత్తమ గుణాలను ప్రజలు నేర్చుకోవాలని సలహా ఇచ్చారు. మన రాజకీయ నాయకులలో మోతీలాల్ నెహ్రూ అగ్రగణ్యుడన్నారు. నెహ్రూ కుటుంబము భారత జాతికి చేసిన సేవల్ని వివరించారు.

ఆతరువాత యు. పి. గవర్నర్ డాక్టర్ బి. రామకృష్ణారావుగారు ప్రసంగిస్తూ మన దేశము గాంధీజీ మోతీలాల్ పండిత్ పంత్ లాంటి జాతీయ నాయకుల కన్నదని వారి అడుగు జాడలలో మనమంతా నడచి దేశపురోభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

శ్రీయుతులు కె. వి. రంగారెడ్డి, వేదప్రకాశ్ దుసాజ్, మీర్ అక్బరలీ ఖాన్ ప్రసంగించారు. అలీదలీఖాన్ సందేశాల చదివి వినిపించారు.

డిగాల్ మంత్రివర్గంలో మార్పులు?

ఫ్రాన్సులో 350 కిపైగా అరెస్టులు

ప్యారిస్, మే 2

ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ తనపై హత్యా ప్రయత్నాల నుండి సంరక్షించుకొనే జాగ్రత్తలందు మంత్రివర్గంలో మార్పులు తేవడానికి ఉద్దేశిస్తున్నట్లు తెలుస్తున్నది.

అల్జీరియా విప్లవాన్ని అణచడములో మెలకువ చూపించి విజయం పొందిన రోజర్ ఫ్రే అను తన కార్యాలయాధికారిని పోలీసు తదితర రక్షక దళాల అధిపతిగా చేయడానికి డిగాల్ ఉద్దేశిస్తున్నాడట. ఇప్పటికి ఫ్రాన్సులో జాగ్రత్త చర్యలు తీసుకోబడుతూనే ఉన్నాయి. డిగాల్‌ను పరిరక్షిస్తూనే ఉన్నారు.

అల్జీరియా విప్లవము, డిగాల్ హత్యకుకుట్ర సందర్భంగా ఫ్రాన్సులో 350 అరెస్టులు జరిగినట్లు సమాచారమంత్రి తెలిపాడు.

కంపౌండర్ల పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 2

ఆంధ్ర వైద్యకళాశాల విశాఖపట్నంలోనూ, ఉస్మానియా వైద్యకళాశాల హైదరాబాదులోనూ, గడచిన మార్చిలో జరిపిన కంపౌండర్ల సప్లిమెంటరీ పరీక్షలలో దిగువనంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించబడింది:-

1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 12, 13, 14, 15, 17, 18, 19, 20, 21, 23, 25, 26, 27, 28, 29.

ఉలెన్ మరియు రేయాన్ కట్‌పీసు ముక్కలు,

పూర్తి పీసులు చిల్లరగాను టోకుగాను సరసమైన ధరలకు, ప్రత్యేకించి వివాహాలనిమిత్తం కొనుటకు సరికొత్తరకాలు వచ్చినవి

ఆర్. పి. వర్మ

క్లాత్ మర్చంట్,

పత్తర్‌గట్టి, హైదరాబాద్.

షరా:- వర్మ అనేపేరుతో మరోదుకాణం మాకులేదు. మీరు మా వద్దకు దయచేసే ముందు ఆర్. పి. వర్మ అనే పూర్తి పేరును తప్పక చూచి రండి.

గుడిపాడు చెరువు పథకం ప్రారంభోత్సవం

విజయవాడ, మే 2

ఆర్థిక మంత్రి (శ్రీ) కాసు బ్రహ్మానందరెడ్డి గుంటూరు జిల్లా పల్నాడు తాలూకాలోని గుడిపాడు చెరువు పథకాన్ని ఏప్రిల్ 29న ప్రారంభించారు.

మంత్రి ఆ సందర్భంలో మాట్లాడుతూ సూపరింటెండింగ్ ఇంజినీరు (శ్రీ) సి. కృష్ణారెడ్డి, ఎక్జిక్యూటివ్ ఇంజినీరు (శ్రీ) జి.సుబ్బారావు కృషిని ప్రశంసించారు. ప్రభుత్వం కొండజాతుల ప్రజల విద్యాభివృద్ధి, ఉద్యోగ విషయాలు, గృహ నిర్మాణ పథకాలపై తీసుకుంటున్న శ్రద్ధను వివరించారు. ప్రజలు ప్రభుత్వోద్యోగులతో సహకరించాలన్నారు. ఈ పథకం ద్వారా మునిగిపోయిన స్థలాల వారికి ముదరా ఇచ్చే విషయం శ్రద్ధతో ప్రభుత్వం పరిశీలించగలదన్నారు. శ్రీ బొజ్జా ఆదినారాయణ స్వాగతం చెప్పారు.

శ్రీ జి. సుబ్బారావు అభినందనలు తెల్పారు.

శృంగేరీ పీఠంలో
నృసింహ జయంతి

శృంగేరీ పీఠాధిపతి అభినవవిద్యాతీర్థ, జగద్గురు శంకరాచార్యుల వారి మఠంలో ఏప్రిల్ 29 న నృసింహ జయంతి జరిగింది.

ఆ క్రితంరోజు 64 వేద బాలురకు ఉపనయనాలను శృంగేరీ పీఠాధిపతి జరిపించారు.

స్వాములవారు ఇక్కడ మే 6 వరకూ వుంది తర్వాత బందరు వెళ్తారు. అక్కడ నుంచి గుంటూరు జిల్లాలో పర్యటిస్తారు. (స్వ. వి.)

ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా శ్రీకాళీ కృష్ణాచార్య

ఏడాదిపాటు నియామకం

హైదరాబాదు, మే 2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాస్థానకవిగా పండితశ్రీకాళీకృష్ణాచార్యులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈనియామకము ఏడాది పాటు అమల్లో ఉంటుంది. ఆయనకు వార్షికముగా రు. 1116 లు ఇవ్వబడతాయి. కాళీకృష్ణాచార్యులు యీ సంవత్సరము శాస్త్రి వతి సమ్మాన మందుకొన్న ప్రసిద్ధ సంస్కృత పండితులు.

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి మృతి చెందినందున కాళీ అయిన ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి పదవికి శ్రీకాళీ కృష్ణాచార్యులివ్వడు నియమింపబడ్డారు.

నేటికి 40ఏండ్ల వెనుక

హైద్రాబాద్ రాష్ట్రములో
ఏ కండ్ల పరీక్షకుడు?
ఏ కర్మాగారము ఉండెను?

మరియు కండ్ల అద్దముల పరిశ్రమకును, నేత్ర పరీక్షకునుహైద్రాబాదులో పునాది యెవరు వేశారో మీకు బాగా తెలియును. నేడు కూడా శ్రీ డాక్టర్ హెచ్. ఎం. సుల్తాన్ డి. ఓ. (కలకత్తా) కంటివైద్యుని కుమారుడు:

డా॥ఎస్.ఎం.లుఖ్మాన్

కండ్ల పరీక్షకులు (ప్రత్యేక) సుమారు 22 సంవత్సరాల నుండి హైద్రాబాద్ నగరంలోను, జిల్లాలలోను ప్రజాకంటి సేవ చేయుచున్న విషయం అధికారులు ప్రజలు ఒప్పుకున్నారు. మీరు కూడా డాక్టరుగారితో క్రింది అడ్రసుపై సలహా తీసుకోండి:

అడ్రస్: మేనేజర్, షోరూం మరియు కార్ఖానా.

జనతా ఆప్టీషియన్స్

కండ్ల పరీక్షకులు: న్యూ వసంత విహార్ లాడ్జి యెదుట, నిజాం పాహిరోడ్, హైద్రాబాద్.

ఫోన్: 5141.

అమ్మకం ప్రకటన

సెంట్రల్ చాందా డివిజన్ యొక్క నిల్వయున్న కోపులు 8పోలాట్ల యొక్క వేలం అమ్మకము సెంట్రల్ చాందా డివిజనల్ కార్యాలయములో 15-5-1961 ఉ॥ 11-0 గం॥ ప్రారంభించబడును.

పాట పాడదలచినవారు అమ్మకపు జాహిర్ నామ మరియు ఏదయిన ఇతర సమాచారమునకు దిగువవారితో సంప్రదించవలెను.

(ఎస్. ఎమ్. కల్యాణ్)
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
సెంట్రల్ చాందా డివిజన్.
చాందా
తేది: 18-4-61.

ప్లవ సం॥ వైశాఖ బ॥ తదియ
రా. 7-17 జ్యేష్ఠ రా. 2-49
ఉ. వ. 9-23 మొ: 10-54 వరకు
(శాలివాహన శకము: 18-2-1883)
3-5-1961 బుధవారము

"కఱఁపు పయిఁ గఱపు వొరయుచు వెఱపుపయిన్ వెఱపు దోఁప విడువని యిడుమం దొఱఁగమిపైఁ బురుషుఁ డిడుమఁ దొఱఁగమిఁ జేడ్పడచు నడచు దుష్కర్మములన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

3 మే 1961
బుధవారము

హరిజనులు, గిరిజనుల అభివృద్ధి

హరిజనులు, గిరిజనుల పురోభివృద్ధి కార్యక్రమాల పాలసీ 1959-60 నివేదిక కొద్ది రోజుల క్రిందట ప్రకటితమైనది. ఈ రిపోర్టులో హరిజనులు, గిరిజనుల అభివృద్ధి కొరకు జరుగుచున్న కృషి మరియు అకృషిలో యెదుర్కొనుచున్న సమస్యలు సమీక్షించబడినవి.

మన దేశ జనాభాలో హరిజనులు మరియు గిరిజనులు యేమాత్రమును అశ్రద్ధచేయరానంతటి పెద్ద సంఖ్యలో నున్నారు. అనేక సంవత్సరాల నుండి మన సమాజములో అట్టడుగున పడియున్న యింతమంది ప్రజల అభివృద్ధి సామాన్యమైన విషయము కాదు. మన దేశమునకు స్వాతంత్ర్యము లభించిన మరుక్షణమునుండి కేంద్రము మరియు రాష్ట్రప్రభుత్వాలచే హరిజనులు, గిరిజనులకు సంఘములో సమాన స్థాయిని కల్పించుటకు యెన్నో ప్రయత్నాలు చేయబడుచున్నవి. హరిజనులు, గిరిజనుల పురోభివృద్ధికి రాజ్యాంగ చట్టములో కూడా కొన్ని ప్రత్యేక సౌకర్యములు కల్పించబడి యున్నవి. రాజ్యాంగ చట్టములో నిర్దేశించిన యిట్టి సౌకర్యముల కాల పరిమితిని యింకను పొడిగించు అవకాశములు కూడ కలవని చెప్పవచ్చును.

ఇన్ని సౌకర్యములు, అవకాశములు కల్పించబడినప్పటికిని హరిజనులు, గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలలో కొన్ని సమస్యలు యెదురగుచున్నవి; ఉద్దేశించిన ప్రకారముగా పథకములు ఆచరింపబడుట లేదని 1959-60 సంవత్సరపు నివేదిక వలన తెలియుచున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో హరిజనులు, గిరిజనుల ప్రగతికి కేటాయించబడిన 91 కోట్ల రూపాయలలో 65 కోట్ల రూపాయలకు మించి వినియోగింపబడే అవకాశాలులేనట్లు పై నివేదిక స్పష్టము చేయుచున్నది. దీనికి సహేతుకమైన కారణములు కూడా కొన్నికలవు. కోట్లరూపాయలను విచక్షణా రహితముగా పంచిపెట్టుట సమంజసము కాదు. హరిజనులు, గిరిజనులకు శాశ్వతమైన ప్రయోజనములు కలిగించెడి పథకముల కొరకు యీ డబ్బును వెచ్చించవలసి యుండును.

విద్య, వ్యవసాయము, గృహ వసతి, ఆరోగ్యము, కుటీర పరిశ్రమలు మొదలగు విషయాలలో కేటాయించబడినడబ్బును వెచ్చించుట ద్వారా హరిజనులు, గిరిజనులకు శాశ్వతమైన ప్రయోజనాలను సాధించగలమని చెప్పవచ్చును. హరిజనులకు గ్రామాలయందు గృహవసతిని కల్పించుటలో ప్రత్యేకశ్రద్ధ వహించవలసి యున్నది. హరిజనులకు బంజరు భూములను పంచుటలో ఆలస్యము జరుగుతున్న ఘటనలు యింతకుముందు పలుమారు ప్రభుత్వము దృష్టికి తేబడినవి.

భూ వసతిని కల్పించినచో గిరిజనులు ఒకచోటస్థిరనివాసము యేర్పరచుకొనగలరు. ఈ విధముగా భూవసతి కల్పించబడిన గిరిజన ప్రాంతాలలో సహకార వ్యవసాయము సులభముగా సాధ్యపడగలదు. ప్రధాని అభిప్రాయపడినట్లు యిట్టి ప్రాంతాలలో గిరిజనుల కుటీర పరిశ్రమలను కూడా ప్రోత్సహించవలసి యుండును. హఠాత్తుగా గిరిజనులను అభివృద్ధిచెందిన ప్రజల వృత్తుల లోనికి ప్రవేశపెట్టుట కంటె యిదే మిక్కిలి శ్రేయస్కరముగా నుండగలదు. గిరిజనులకు భూములను కేటాయించి స్థిరనివాసమును యేర్పరచు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలది. ఈ విషయములో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన చర్యలను తీసుకొనవలసి యుండును.

గడచిన పన్నెండు సంవత్సరాలలో హరిజన, గిరిజనుల అభివృద్ధి గణనీయముగా జరిగినదని నిస్సందేహముగా ఉద్ఘాటించవచ్చును. కేవలము శాసనసంబంధమైన చర్యల వల్లనే కాకుండా ఆర్థికముగా, వైజ్ఞానికముగా, సాంఘికముగా హరిజనులు, గిరిజనుల పురోభివృద్ధికి పెక్కు కార్యక్రమాలు అమలు చేయబడి సత్ఫలితాలను యిచ్చినవి. పాఠశాలలలో ప్రవేశము మొదలుకొని ఉద్యోగాల వరకు ప్రతి రంగములో హరిజన, గిరిజనుల అభివృద్ధికి కావలసిన ప్రత్యేక అవకాశాలు కల్పించబడుచున్నవి. పరీక్షలు మొదలగు విషయాలలో అభివృద్ధి పేరిట ప్రత్యేక సౌకర్యాల దుర్వినియోగము జరుగుచున్న వార్తలు కొన్ని వినవచ్చినవి. విద్యా ప్రమాణాలు, స్థాయి దృష్ట్యా యిది అభిలషణీయము కాదు.

కేవలము ఆర్థికముగా అభివృద్ధి చెందినంత మాత్రమున సమాజములో హరిజనులు, గిరిజనులకు యితరులతో సమాన స్థాయి లభించదు. ఆర్థికాభివృద్ధితో పాటు వైజ్ఞానిక వికాసము కలిగినపుడే సంఘములో హరిజనులు, గిరిజనులకు గౌరవ స్థానము లభ్యము కాగలదు. హరిజనులు, గిరిజనుల సర్వతోముఖ అభివృద్ధి జరిగి సాంఘిక విచక్షణ, తారతమ్యాలు సంపూర్తిగా తొలగిపోయే రోజులు యెంతోదూరమున లేవని గట్టిగా విశ్వసించవచ్చును.

డాన్సింగ్‌క్లబ్‌లో అగ్ని ప్రమాదం

19 మంది మృతి నలుగురికి గాయాలు

బోల్టన్ (లంకాషైర్), మే 2

మొన్న రాత్రి యిక్కడి రోషల్ డాన్సింగ్ క్లబ్ ఆఖరు అంతస్తులో తటస్థించిన అగ్నిప్రమాదంలో మృతి చెందిన 19 మందిలో 11 మంది స్త్రీలని. మరో నలుగురు గాయపడ్డారని, పోలీసు అధికారులు ప్రకటించారు. నదివైపుకున్న క్లబ్ 4 వ అంతస్తులో 14 మంది యీ ప్రమాదం వల్ల మరణించారని 5 గురు ప్రమాదంతప్పించుకోవడానికి 80 అడుగుల ఎత్తు నుంచి క్రింద నీటిలోకి దుముకుటలో మరణించారు. గాయపడ్డవారిని ఆస్పత్రిలో చేర్పుటం జరిగింది.

సేద్యయోగ్యం చేయగల భూముల్లో 1.8 లక్షల ఎకరాల్లో ఉమ్మడి సేద్యం

250 ఎకరాలకుమించి ఉన్నచోట అమలునకు రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయం

హైదరాబాదు, మే 2

250 ఎకరములు అంతకు ఎక్కువ ఉన్న చవిటి భూమిలేక అడవులతోను, పొదలతోను కూడియున్న భూమిలేక నీటి సౌకర్యం లేని మెట్టభూములను ప్రభుత్వముచే వ్యవసాయ యోగ్యమొనరించిన పిదప సహకార సేద్యమునకు గాని లేక ఉమ్మడి వ్యవసాయమునకు గాని ప్రత్యేకించాలని జనరల్ ల్యాండు పాలసీలో ఒక సవరణ చేయుటకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయించింది ప్రభుత్వముచే వ్యవసాయ యోగ్యమొనరించుటకు లభ్యమగునని అంచనా వేయబడిన 1.7 లక్షల ఎకరాలలో 1.8 లక్షల ఎకరాలు యీ విధంగా ప్రత్యేకించ బడతాయట.

సహకార సేద్యము లేక ఉమ్మడి వ్యవసాయమునకు కేంద్ర ప్రభుత్వం ఋణ సౌకర్యము కలిగించనున్నట్లు సూచించిందని ఒక అధికార ప్రతినిధి వెల్లడించారు. బంజరు భూమిని ప్రభుత్వము వశపరచుకొను విషయములో పర్యావరిని సలహాలిచ్చుటకు భారత ప్రభుత్వ వ్యవసాయక కమిషనర్ డా॥ ఉప్పల్ అధ్యక్షతన యేర్పాటు చేయబడిన కమిటి చేసిన సూచనలలో యిది కూడ ఒకటని తెలిసింది.

ప్రాజెక్టు ప్రాంత భూముల కేటాయింపు ఆంధ్రనిబంధనలను తెలంగాణ ప్రాంతమునకు గూడ విస్తరించాలని మంత్రిమండలి నిర్ణయించింది. దీని వల్ల కలుగు ముఖ్యమార్పేమన వెల 20 వాయిదాలపై పేకరించబడుతుంది. ప్రాజెక్టు అధికారులు అవసమని అనుకుంటే డబ్బు చెల్లించి భూమిని తిరిగి తీసుకోవచ్చు కాని నష్టపరిహారమేమీ యుండదు. ఇట్టి నిబంధనలిప్పుడు నిజాంసాగర్, దిండి ప్రాజెక్టు ప్రాంతాలలో అమలు పరచబడుచున్నవి. ప్రస్తుతము తీసుకోబడిన నిర్ణయ ప్రకారము యికపై రాష్ట్రమంతటా ఒకే విధమైన నిబంధనలు అమలు జరుగుతాయి.

సహకారసంఘాలకు, బ్యాంకులకు రు. 12 లక్షల పైబడి గ్రాంట్లు

తమ ఋణాలను తీర్చుకొనుటకు వీలుగా కొన్ని సహకార సంఘాలకు మరియు సహకార బ్యాంకులకు రు. 12.19 లక్షల గ్రాంట్లను మంజూరు చేయుటకు మంత్రిమండలి మరో నిర్ణయము చేసింది. ఈ మొత్తములో హైద్రాబాదుకు రు. 48 వేలు, కరీంనగర్ కు రు. 95 వేలు. నల్లగొండకు రు.76 వేలు, మెదక్ కు రు.2 లక్షలు, ఆదిలాబాద్ కు ఒకలక్ష, భోన్‌గిర్ కు రు 5 వేలు, వరంగల్ కు రు 189 వేలు, ఖమ్మంకు రు. 8 వేలు, నిజామాబాదుకు రు. 20 వేలు, మహబూబ్ నగర్ కు రు 155 వేలు, కడపకు రు.325 లక్షలు కేటాయించబడినవి.

హైద్రాబాదు కేంద్ర భూమితనఖా బ్యాంకు కు రు 1 మధ్య బ్యాంకు కు ఆఫ్ ఇండియా యివ్వనున్న రు. 25 లక్షల ఋణమునకు హామీ నిచ్చుటకు ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి నిర్ణయించింది. ఈ మొత్తం మూసీ ప్రాజెక్టు ప్రాంత భూమి అభివృద్ధికై ఉపయోగింపబడింది.

కృష్ణా బ్యారేజి పథక ప్రాంతమునకై ఒక కోటి

కృష్ణాబ్యారేజి పథకప్రాంతంలోని బంజరు వేలను వేలం వేయుటకు, హరిజనులు భూమిని సేద్యయోగ్యంచేయుటకు లేక గృహములు నిర్మించుకొనుటకు గ్రాంట్ల రూపంగానో, ఋణ రూపంలోనో సహాయపడుటకు ఒక కోటి రూపాయలు విరాళ మిచ్చుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిన్న నిశ్చయించింది. జనరల్ ల్యాండు కేటాయింపు విధానమున కనుగుణ్యంగా ప్రస్తుతం లభ్యమగు 28 వేల ఎకరములను గ్రాంటుచేసిన కొన్నివందల హరిజనులకు మాత్రమే లాభము కలుగునని అలాకాకవేలం వేసినచో పెక్కురు లాభంపొందుదురనే తలంపుతో యీ విధాన మవలంబించబడింది.

విరిపాలనా సంస్కరణల సంఘ సూచనల పరిశీలనకు ఉప సంఘం

పరిపాలనా సంస్కరణల సంఘ సూచనలను పరిశీలించుటకు మంత్రిమండలి ఉపసంఘమొకటి యేర్పాటు చేయబడింది. పరిపాలనా సంస్కరణల సంఘం మే 8, 4 తేదీలందు విశాఖపట్టణములో సమావేశ మౌతుంది.

నేత్ర శస్త్రచికిత్సలను అర్హులు కాని వారు చేపట్టకుండా నరికట్టుటకు తగు చట్టాన్నొకటి రూపొందించాలనికూడ నిన్నటి మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది.

పథెట్ లావో రాజధాని

పెకింగ్, మే 2

పథెట్ లావో దళాల ఆక్రమణలో గల ఎక్సింగ్ కోహాంగ్ రాష్ట్రంలో లావోస్ తటస్థ నాయకుడు ప్రిన్స్ సువర్ణ ఫూమా తన రాజధానిని ఏర్పరచుకొనగలడని నవజీవన వార్తా సంస్థ ప్రకటించినది.

ప్రతిపక్షాలు గెల్చుకున్న సీట్లకు యీసారి కాంగ్రెస్ అభ్యర్థులు

— పరిశీలకుల ఏర్పాటు

హైద్రాబాదు, మే 2

ప్రస్తుతం రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షాలవారు గెలుచుకొని ఉన్న 48 సీట్లకు సంబంధించి కాంగ్రెసు అభ్యర్థుల్ని నియమించే విషయమై సిఫార్సులకు గాను 20 జిల్లాలలోను పరిశీలకుల్ని ప్రదేశ్ కాంగ్రెసు సంఘంనియమించింది. జంట నగరాలకు కూడా పరిశీలకులు నియమింపబడ్డారు.

ఈ సమావేశానికి పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వల్లంరాజు అధ్యక్షత వహించారు.

48 శాసనసభా స్థానాలకు, 8 లోకసభా స్థానాలకు అభ్యర్థులుగా దరఖాస్తులు పెట్టుటకు మే 31 ఆఖరు తేదీ.

పరిశీలకుల జాబితా ఇది:

శ్రీకాకుళం: టి. వీరభద్రరావు, ఎం. ఎల్. సి; జి. జగన్నాధరాజు ఎం. ఎల్. ఏ; విశాఖపట్నం: ఎ. చక్రధర్ ఎం. పి; ఎం. నాగేశ్వరరావు ఎం. ఎల్. ఏ; తూర్పుగోదావరి: కె. ఎస్. నారాయణ; ఎం. ఎల్. ఏ, ఎ. వెంకటామయ్య ఎం. ఎల్. ఏ; పశ్చిమ గోదావరి: ఎం సూర్యనారాయణ ఎం. పి; జి. బ్రహ్మయ్య, ఎం. ఎల్. సి; కృష్ణ: పాండురంగారెడ్డి ఎం. ఎల్. సి, పి నరసింగరావు, ఎం. ఎల్. ఏ; గుంటూరు: ఎన్. పి. రెంగల్రాయ నాయుడు ఎం. ఎల్. ఏ. అనెం సంజీవరెడ్డి ఎం. ఎల్. ఏ; నెల్లూరు: పి. వెంకట సుబ్బయ్య, ఎం. పి. ఆర్. నారదమునిరెడ్డి ఎం. ఎల్. ఏ; చిత్తూరు: పి ఎస్. అప్పారావు ఎం. ఎల్. ఏ, ఎ. చిదంబరరెడ్డి ఎం. ఎల్. ఏ. కర్నూలు: బి. సత్యనారాయణరావు ఎం. ఎల్. ఏ, వై. ఆదినారాయణరెడ్డి ఎం. ఎల్. ఏ; అనంతపురం: మూర్తి రాజు ఎం. ఎల్. ఏ. కె. బి ఎస్. పద్మనాభరాజు ఎం. ఎల్. ఏ; కడప: మల్లు సుబ్బారెడ్డి మాజీ ఎం.ఎల్.ఏ. బి. ఆదినారాయణ ఎం. ఎల్. సి; ఆదిలాబాద్: ఎర్రం సత్యనారాయణ ఎం. ఎల్. సి ఎన్ వి. జగన్నాధరము ఎం. ఎల్. సి; కరీంనగర్: ఆరిఫ్ ఖాన్ ఎం. ఎల్. సి. ఎం. ఆనందం ఎం ఎల్. సి; మెదక్: బి. లక్ష్మారెడ్డి, వి. సి. కేశవరావు ఎం. పి; సుబ్రహ్మణ్య నాయుడు ఎం. ఎల్. సి, మహబూబ్ నగర్: డి. రామానుజరావు ఎం. పి. సి. హనుమంతరెడ్డి ఎం. ఎల్. సి; నల్గొండ: వెంకట నరసింహారావు ఎం. ఎల్. సి. భోజరెడ్డి, ఎం. ఎల్. సి; వరంగల్: కె. రామచంద్రారెడ్డి ఎం. ఎల్. సి, వై. ఎస్. రావు, ఎం. ఎల్. సి, ఎస్. కె నాగారెడ్డి ఎం. పి. హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరాలు: పి. వి రాజేశ్వరరావు ఎం. ఎల్. ఏ కె. పున్నయ్య ఎం. పి, హైద్రాబాద్ జిల్లా: కె సుదర్శన్ ఎం. ఎల్ ఏ; జె సి. నాగిరెడ్డి ఎం. పి; సి జామాబాద్: బి. లింగయ్య, ఎం. ఎల్ సి. ఎ. బలరామరెడ్డి ఎం. పి; ఖమ్మం: ప్రభాకరరెడ్డి ఎం. ఎల్. సి. కె. జనారెడ్డి, ఎం. ఎల్. ఏ.

జాతీయ సమైక్యతా సాధనకు స్వప్రయోజనాలు విస్మరించాలి

మోతీలాల్ శతాబ్ద్యుత్సవ బహిరంగసభలో పలువురి అభిభాషణ

సికింద్రాబాదు, మే 2

జాతీయ సమైక్యతను సాధించుటకు స్వప్రయోజనాలను విస్మరించి, మత వర్గ తత్వాలకు స్వస్తిచెప్పి యీర్ష్య అసూయలకతీతులై కృషి చేయుటే ఏకైక మార్గమని నిన్న మహబూబ్ కళాశాల ఉన్నతపాఠశాల మైదానములో మోతీలాల్ నెహ్రూ శతాబ్ద్యుత్సవ సందర్భంగా నేర్పాటు చేయబడిన బహిరంగసభలో స్పీకర్ శ్రీ ఎ. కాశేశ్వర్ రావు, డా॥ బి. రామకృష్ణారావు నొక్కివక్కాణించారు. సభకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహించారు.

మోతీలాల్ నెహ్రూ జీవితంపై నిర్వహింపబడిన తెలుగు, ఇంగ్లీషు వ్యాసరచన పోటీలో ఉత్తమమైనవిగా నిర్ణయింపబడిన రెండు వ్యాసాలకు రు. 100 రొక్కపు బహుమతులను యీ సందర్భంగా డా॥ బి. రామకృష్ణారావు పంచారు. తెలుగులో శ్రీ వేణికుమార్ (ప్రస్తుతం ఢిల్లీలో పనిచేయుచున్నారు) కు, ఇంగ్లీషులో కుమారి షాహాబర్నీ (సికింద్రాబాదు) కి బహుమతులు లభించాయి.

నెహ్రూ కుటుంబంచేసిన త్యాగాలు దేశములో సాటిలేనివని, మోతీలాల్ నెహ్రూ వేలుగడించిపెట్టు న్యాయవాదవృత్తిని వదలి స్వాతంత్ర్య పోరాటంలోకి దూకారని, వేల్స్ యువరాజు భారత దేశమును దర్శించిన సందర్భంలో బహిష్కరణోద్యమాన్ని శ్రీ మోతీలాల్ నెహ్రూ యే నిర్వహించారని శ్రీ కాశేశ్వర్ రావు అన్నారు.

నెహ్రూ కుటుంబీకుల దయార్ద్ర స్వభావం అలహాబాదులో ప్రతి యింటా పొగడబడుతోందని డా॥ రామకృష్ణారావు అన్నారు. ప్రజలలో ఐక్యతను సాధించుటకు మోతీలాల్, జవహర్‌లాల్ అమోఘంగా కృషిచేశారు. వారి పేర ఉత్సవాలను నిర్వహించు ఉత్తమ మార్గం వారి ఆశయాలను ఆచరణలో పెట్టుటేనని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అంత్యమున మాట్లాడుచు ప్రజలుతమ విభేదాలను విస్మరించి దేశ సౌభాగ్యమునకు పాటుపడాలని కోరారు.

మోతీలాల్ నెహ్రూ జీవితంపై రచింపబడిన ఒక కవితను శ్రీ దాశరథి యీ సందర్భమున చదివారు. శ్రీ బి. వి. గురుమూర్తి ఎం.ఎల్.ఏ, శ్రీమతి సుశీలాదేవి విద్యాలంకృత కూడ యీ సమావేశంలో ఉపన్యసించారు.

జోషి హత్యకేసు ముద్దాయి తాహిర్ బిన్ అలీ లొంగుబాటు

హైద్రాబాదు, మే 2

సిటిజన్స్ క్లబ్ యజమాని శ్రీ జోషిని హత్య చేసిన నేరానికి పోలీసులచే అరెస్టుకై గాలింపబడుతున్న అరబ్ యువకుడు తాహిర్ బిన్ అలీ నిన్న సాయంత్రం 8 వ నగర మేజిస్ట్రేట్ శ్రీమతి దయాదేవి ఎదుటకు వచ్చి స్వయంగా లొంగిపోయాడు. తాహిర్ బిన్ అలీ 8 దినాల నుండి పరారీలో ఉన్నాడు

జోషి హత్యకేసులో యిప్పటికి 7 గురు అరెస్టయినట్లు.

కర్నూల్ జిల్లా గ్రామంలో రూ. 15 వేలు దొంగతనము

హైద్రాబాదు, మే 2

కర్నూల్ జిల్లా విదానపల్లి గ్రామానికి చెందిన ఇంట్లోకి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గత నెల 25, 26 తేదీలలో ప్రవేశించి 15 వేలు రూపాయలు విలువకలిగిన వెండిబంగారు వస్తువులను దొంగతనముగా యెత్తుకు పోయినట్లు మొన్న యిక్కడికి వార్త చేరింది.

రాష్ట్ర కార్మిక గోష్ఠి

హైద్రాబాదు, మే 2

హైద్రాబాద్‌లో జూన్ 17.18.19 తేదీలలో రాష్ట్ర కార్మిక వ్యవహారాలపై గోష్ఠి జరుగుతుంది. కేంద్ర గవర్నర్ శ్రీ వి. వి. గిరి ఈ గోష్ఠిని ప్రారంభిస్తారు దీనికి ఇతర రాష్ట్రాల కార్మిక మంత్రులు ట్రేడ్ యూనియన్ నాయకులు హాజరుకాగలరు. మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఈ గోష్ఠికి అధ్యక్షత(Kima)

నదీ జలాల సమస్య:

త్వరలో కేంద్రంచే నిపుణుల కమీషన్

కృష్ణాపరివాహ ప్రాంతంలో అధిక నీటి సప్లయికి అవకాశాల పరిశీలన

న్యూఢిల్లీ, మే 2

కృష్ణానదీ పరివాహ ప్రాంతములో నీటి సప్లయి అధికంచేసే అవకాశాల్ని పరిశీలించేనిమిత్తం కేంద్ర ప్రభుత్వం ముగ్గురు నలుగురు సాంకేతిక నిపుణులతో కూడిన కమీషన్‌ను ఏర్పాటు చేయదలిచినట్లు తెలుస్తున్నది.

ఈ సాంకేతిక నిపుణుల్ని ఎన్నుకొన్న తరువాత యీనిర్ణయం మరో వారంలోగా ప్రకటించబడగలదట. కృష్ణా పరివాహ ప్రాంతంలో తగినంత నీరు ఉండేట్లయితే నీటి సప్లయి సమస్యను మూడు రాష్ట్రాల మధ్య పరిష్కరించే నిమిత్తం పెద్ద కష్టం ఉండదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరుచెప్పారు. రాష్ట్రాలతో సమాలోచించిన పిమ్మట అనంతర చర్యగా భారత ప్రభుత్వం నిపుణుల కమీషన్ ఏర్పాటును ఆలోచించిందట.

కృష్ణా పరివాహ ప్రాంతంలో నీటి సప్లయి అధికం చేయడానికై గోదావరి నుండి కృష్ణకు ఒక కాలువను త్రవ్వడం ఒక పద్ధతిగా సూచించబడి ఉంది.

జాతీయ రిజిస్టరులో 69 వేలమంది శాస్త్రజ్ఞుల పేర్లనమోదు

న్యూఢిల్లీ, మే 2

ఈ సంవత్సరం జనవరి మాసాంతం వాటికి, జాతీయ రిజిస్టరులో ,000 మందికి పైగా శాస్త్రజ్ఞులు, సాంకేతికులపేర్లు నమోదుఅయినాయి. ఇందులో సుమారు 4,9 0 మంది విదేశాలలో నివసిస్తున్న భారతీయుల పేర్లు చేరిఉన్నాయి.

విదేశాలలో నివసిస్తున్న భారతీయుల పేర్లు ఒక ప్రత్యేక విభాగములో పొందుపరచబడ్డాయి. ఈ పేర్లు పబ్లిక్ ప్రయివేటు రంగాలలోని ప్రధాన యజమానులందరికీ అందజేయ బడ్డాయి. వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా మండలి ఇంతవరకు శాస్త్రజ్ఞులు, సాంకేతికులు. ఇంజనీర్ల పేర్లను ఎర్గీకరించి రూపొందించిన 10 జాబితాలను, వైద్యులు, ఇతర వైద్య సిబ్బందికి సంబంధించిన మూడు జాబితాలను, అకౌంటెంట్లు వ్యాపార నిర్వాహకులకు సంబంధించిన నాలుగు జాబితాలను యజమానులకు పంచిపెట్టింది.

ప్రత్యేక విభాగంలో చేర్చబడిన వ్యక్తులు లాంఛనముగా దరఖాస్తులు పెట్టుకోకపోయినా, యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్‌లు జాబితాలు వచ్చినప్పుడు వారి విషయం పరిశీలిస్తారు. విదేశాలనుంచి తిరిగివచ్చే భారతీయ సాంకేతికులను, శాస్త్రజ్ఞులను వినియోగించుకోడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన శాస్త్రజ్ఞులు సాంకేతిక బృందంలో నియామకానికి కూడా, వారివిషయం దరఖాస్తుతో నిమిత్తంలేకుండానే పరిశీలించడం జరుగుతుంది.

విదేశాలలోని భారతీయ దూత్య కార్యాలయాలు, వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలి, సిబ్బంది డైరెక్టరేట్లకు అర్హులయిన భారతీయ శాస్త్రజ్ఞుల పేర్లను వివరాలను రికార్డుచేయటం బోర్డు దృష్టికి తేవడానికి అధికారం వుంది.

జాతీయ రిజిస్టరులో ప్రత్యేకవిభాగంలో తమపేర్లను అదివరకు చాకాసమోదు చేసుకుని వుండని వ్యక్తులను దరఖాస్తులు పంపుకోవలసిందిగా ఏడాదికొకసారి లాంఛనముగా కోరడం జరుగుతోంది.

కడప, వైజాగ్‌లలో రిలే స్టేషన్లు

ఎ. ఐ. ఆర్. నిర్ణయం

హైదరాబాదు, మే 2

కడపలోను, వైజాగ్‌లోను రెండు రిలే స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ఆలిండియా రేడియో [illegible] కడపలో రిలే స్టేషనుకు [illegible] భూమి [illegible] ఉచితముగా [illegible] చింది. [illegible] నిమిత్త [illegible]

బోటు ప్రమాదంలో 12 మంది మృతి

బిహార్‌లో గాలివాన వల్ల

పంటలనష్టాలు

పాట్నా, మే 2

బిహార్ రాష్ట్రానికి చెందిన కొన్ని తావులలో నిన్న భీకరమైన గాలి దుమారం వచ్చింది. ఆ సమయాన గంగానదిలో మామూలు పడవలో 15 మంది ప్రయాణం చేస్తున్నారు. దారి మధ్యలో యీ వాతావరణానికి పడవలోవున్నవారు తెడుతుటవల్ల మంజీర్ వద్ద ఆదితల్రిందులుకాగా వారిలో 12 మంది నీట మునిగారు; మిగిలిన ముగ్గురు నదిలో యీదుకొంటూ ఒడ్డుకు చేరుకొన్నారు.

ఈ తుఫాన్ ప్రభావం పాట్నా ప్రాంతంలో కూడ నిన్న ఉదయం కన్పడ్డది. మధ్యాహ్నానికి యిది విస్తృతించినందున విద్యుత్ సరఫరా చాలా లిక్ మ్యూనిసిపాలిటీ వారు నిలిచిపోయినవి. ఉత్తర బిహార్ ప్రాంతాలనుంచి బయలుదేరిన తుఫాన్ ముజఫర్‌పూర్ నగరాన్ని అధిగమించింది. దీనివల్ల పూరిలోని తంతి తీగెలు తెగినాయి. రోడ్డు మీద వున్న రిక్షాలు తల్లక్రిందులై వాయని యిక్కడికి అందినవార్తలో పేర్కొనబడినది.

ఈ గాలికి కుంభవృష్టి కూడ తోడైనందున చాలారోడ్లు జలమయమైనవి. ఈ గాలి వానతో పాటు పడగండ్లు కూడ పడినందున పాట్నా జిల్లాలోని మామిడితోటలు మొదలైనవి దెబ్బతిన్నవి.

దాతలే గ్రహీతలు, నిర్మాయకులే నిర్వాహకులు!

నగర కార్పొరేషన్ కమిషనర్ల మార్పులోని వైచిత్ర్యం

హైద్రాబాద్, మే 2

దాతలే గ్రహీతలు కావడం, నిర్మాయకులే తమ సిద్ధేశాల్ని తామే అమలుపరచాల్సి రావడం విచిత్ర సంఘటనము లేక

శ్రీనాథభారతము

శ్రీనాథుని కాలపు మత, సాంఘిక, రాజకీయ పరిస్థితులు (1)

(ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల శ్రీనాథ విద్వద్గోష్ఠి మొదటి వ్యాసము ఆదివారముతో అంతమైనది. రెండవ వ్యాసము నిచట ప్రచురిస్తున్నాం—సంపాదకులు)

ఆంధ్రదేశము నుండి మహమ్మదీయులను తరిమికొట్టి హిందూ ధర్మ పునఃస్థాపన చేయుటయందు మునుమూరి ప్రోలయ నాయకునకు తోడ్పడిన దెబ్బది ఇరువురు నాయకులలో వేమారెడ్డి ముఖ్యుడు. ఈతడే రెడ్డి రాజ్యస్థాపకుడు. క్రీ. శ. 1324 ప్రాంతమున వీరిడు స్వతంత్ర రాజ్యమును స్థాపించెను. కృష్ణానదికి దక్షిణముగా నుండ్లకమ్మ కిరువైపులను పశ్చిమము శ్రీశైలము వరకును తనకని రాజ్యము విస్తరించినది. ఈతడు తన పోరదులైన మల్లారెడ్డిని కందుకూరునకును, మాచారెడ్డిని చందవోలునకును, అధిపతులుగా నియమించెను. వారి యనంతరము వారి సంతతివారే యా రాజ్యములను పాలించిరి. ప్రోలయవేముని యనంతరము అతని పెద్దకుమారుడు అనపోతారెడ్డి 1348 నుండి 1364 వరకును, అతని దినుక నాతని తమ్ముడు అనవేమారెడ్డి 1366 వరకును రాజ్యమును పాలించిరి. శ్రీనాథుని జన్మకాలము క్రీ. శ. 1365 అని వీరేశలింగము పంతులుగారును క్రీ. శ. 1365 అని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారును నిర్ణయించిరి. ఎట్లయినను శ్రీనాథుని జననము అనవేమారెడ్డి రాజ్యకాలమునసే జరిగినదని చెప్పవలయును. ఆనాడు ప్రబలముగానున్న రాజ్యములలో విజయనగరము రాచకొండ వెలమ రాజ్యము, బహమనీ రాజ్యము, ఒడ్డె రాజ్యము ముఖ్యమైనవి. విజయనగర రాజ్యమునకు ఉత్తరమున కృష్ణానది, దక్షిణమున నీలగిరులు, తూర్పు పడమరల సముద్రమును ఎల్లలు. తెలంగాణము పద్మనాయకుల పరిపాలనము నందుండెను. రాచకొండ రాజధానిగా అనవోతా నాయకుని సంతతి వారును, దేవరకొండయందు మాదా నాయకుని సంతతి వారును. పాలించిరి, వీరికి దూర్పున కొండవీటి రాజ్యమును పశ్చిమమున బహమనీ రాజ్యమును హద్దులు. పద్మనాయకులు గోలకొండ దుర్గమును బహమనీ సుల్తానులకిచ్చి వారితో మైత్రి పాటించిరి. రెడ్డి రాజ్యమునకును విజయనగర రాజ్యమునకును స్నేహ సంబంధములుండినవి. వెలమరాజులు రెడ్డి రాజులతో సదా యుద్ధములు సాగించుచుండిరి.

ఇవి కాక ఈశాన్యముగా తూర్పు సముద్రతీరము మొదలు నీ హా చలమువరకుగల దేశము సామంత దేశము. నిరవద్యపోలు (నేటి నిడద వోలు) ఆల్పనాథ్యాపరశియోలు పాలించుచుండిరి. పడమటి గోదావరిజిల్లా నూజివీడు, ఏలూరు, జల్లిపల్లి సీమలను కూరవర పట్టణము రాజధానిగా ఉండి రాజులు పాలించుచుండిరి. కోన పాశార సీమ, కురవాటసీమ, కోరుకొండరెడ్డ యధీనము నందుండెను. కొప్పుల వంశీయులు పిఠాపుర ప్రాంతమును పాలించుచుండిరి. కడప, కర్నూలు ప్రాంతములను ఎలమంచిలి రాజధానిగా చాళుక్యవంశీయులు పాలించిరి. సింహాచల ప్రాంతమున శారదానదీ తీరమందలి ఒడ్డాది రాజధానిగా మత్స్య వంశజులు పాలించుచుండిరి.

ఈ పరిస్థితులందనవేమారెడ్డి రాజ్య విస్తరణముగోరి దిగ్విజయము చేసెను. దివి, వేంగి, నిరవద్యపోలు, రాజమహేంద్రవరములను పశ్చరచుకొని మంచికొండ రెడ్లను సామంతులుగ జేసికొనెను. మన్నె రాజులను, కొప్పుల వంశ్యులను, ఎలమంచిలి, ఒడ్డాది రాజ్యములను జయించి సింహాచలము వరకు సేనల నడిపెను. ఈతని రాజ్యము తూర్పున సముద్రము వరకును, పశ్చిమమున శ్రీశైలము వరకును, ఉత్తరమున సింహాచలము వరకును, దక్షిణమున కందుకూరు వరకును వ్యాపించెను.

అనవేమారెడ్డి తరువాత అతని అన్నకుమారుడు కుమారగిరి రాజ్యమునకు వచ్చెను ((క్రీ. శ. 1388_1400). ఈతడు సింహాసనము నధిష్ఠించుటకు ముందు ఈతని దాయాదులు కొంత యలజడి జరిపినట్లు తెలియుచున్నది. అంతఃకలహములు సాధారముగానొని పలువురు సామంతులు స్వతంత్రించిరి. ఇట్టి విపత్కర పరిస్థితులందు ధర్మజునికి కృష్ణుని వలె ఇతని బావమరిది యగు కాటయ వేముడు సహాయమొనర్చెను. ఇతని కాలమున విజయనగరాధీశుడు రెండవ హరిహరరాయలు. ఇతడు రెడ్డిరాజ్యముపై దండెత్తి వచ్చి పరాజితుడై కాటయ వేమారెడ్డికి తన కుమార్తె హరిహరాంబనిచ్చి వివాహము జేసెను. కాటయవేముడు దిగ్విజయముజేసి సింహాచలము వరకు గల రాజ్యమును జయించి కుమారగిరికి వశపరచెను. ఈ విజయములకు సంతృప్తుడైన కుమారగిరి రాజమహేంద్రవరము నుండి సింహాచలము వరకుగల దేశమును కాటయ వేమారెడ్డికి శాశ్వతముగ నిచ్చివేసెను. ఆ కాలమున రాజమహేంద్రవరమున అల్లాడరెడ్డి కుటుంబమువారు ప్రబలులైయుండిరి. కాటయ వేముడు తన కుమార్తె అనితల్లిని అల్లాడరెడ్డి రెండవ కుమారుడగు వీరభద్రారెడ్డికిచ్చి వివాహముజేసి, వారితో సంబంధ బాంధవ్యము లేర్పరచుకొనెను. కుమారగిరి విలాసప్రియుడు. వసంతోత్సవాదులవలన అతని నామము చిరస్మరణీయముగ నిలిచిపోయినది.

కుమారగిరిరెడ్డి అంత్యకాలము కల్లోలములతో గడిచినది. అతని ఏకైక పుత్రుడు అనపోతారెడ్డి ఆ కాలమృత్యువువాతబడెను. దాయాదియగు పెదకోమటి వేమారెడ్డి బలవంతముగా సింహాసనము కాక్రమించెను. ఈ పరిస్థితులయందు కుమారగిరి రాజమహేంద్రవరమున తలదాచుకొనెను. కాటయ వేమునకును, పెదకోమటి వేమునకును యుద్ధములు జరిగినవి. తుదకు కుమారగిరి క్రీ. శ. 1400 ప్రాంతమున మరణించియుండునని చెప్పవచ్చును.

ఈ కలవరము కాధారము చేసికొని భక్తిరాజు కుమారుడైన అన్నదేవ చోడుడు రంగమున బ్రవేశించెను. ఈతడు వెలమ నాయకులయు, బహమనీ సుల్తానులయొక్కయు స్నేహమును సంపాదించుకొనెను. పిదప పెదకోమటి వేముని పక్షమువహించి కాటయ వేమునిపై దండెత్తెను. ఈతని రాజ్యము పట్టెసము (నేటి పోలవర సమీపమునున్న లంక) నుండి మోతీగడ్ (భద్రాచల ప్రాంతము) వఱకును వ్యాపించియున్నట్లు రాజమహేంద్రవర మ్యూజియము వలన తెలియుచున్నది. ఈ కాలమున విజయనగర రాజు మొదటి దేవరాయలు. బహమనీ సుల్తాను ఫిరోజిషా.

విజయనగర రాజగు దేవరాయలు కాటయవేముని మిత్రుడు. తన మిత్రుని రక్షించుటకీతడు పరోక్షముగా సహాయము చేసినట్లు తెలియుచున్నది. ఇందువలన కాటయ వేమారెడ్డి రాజ్యము నిలుపుకొనగలిగెను. క్రీ. శ. 1414 వఱకు రాజ్యము చేసి, ఏకో యుద్ధరంగమునసే మరణించెను. ఇతని యనంతరముకూడ రాజమహేంద్రవర మెన్నడును కొండవీటి సామంత రాజ్యము కాలేదు.

పెదకోమటి వేమారెడ్డి కాలమున పద్మనాయకులును, బహమనీ రాజులును పలుమార్లు రెడ్డి రాజ్యముపై దండయాత్రలు సల్పిరి. ఈతడు బహమనీరాజు ఫిరోజషాతో సంధి చేసికొనెను. విజయనగరాధీశ్వరుడగు దేవరాయలు రాజమహేంద్రవర రెడ్లకు పరోక్షముగా సహాయముజేయ బూని పెదకోమటి వేముడు వారిపై దండెత్తిన సమయమున వచ్చి, మోటుపల్లిని వశపరచుకొనెను. పద్మనాయకులు లింగమనీని నాయకత్వమున విజృంభించిరి. తుదకు 1421 లో యుద్ధమున పెదకోమటి వేముడు నిహతుడయ్యెను.

శ్రీనాథుడు తన యవసాన కాలమున స్మరించిన భాస్కరుడు (భాస్కరుడు ముసెనె దేవుని పాలి కరిగె) ఈ పెదకోమటి యాస్థానమందలివాడట. దేవరకొండ లింగమనీడు కొండవీటినుండి విజయాంకముగా గొనిపోయిన "సందికంత పోతరాజు" అను కటారి వెలమ దొరల వద్దనేయుండిపోగా, శ్రీనాథుడు తన ప్రజ్ఞావిశేషములచే దానిని గొనివచ్చి రెడ్లకిచ్చెనని ఐతిహ్యము గలదు. ఇది విశ్వసనీయము గాదందురు.

కుమారి బి. విజయ భారతి

రాజమహేంద్రవర రాజ్యము ఇట్టి కల్లోల పరిస్థితులయందు మరక్షితముగా నుండెనని. కాటయ వేముని కుమారుడైన రెండవ కుమారగిరి పక్షమున నల్లాడరెడ్డి రాజ్యమునజేసెను. రెండవ కుమారగిరి ఏలనో అకాల మరణము జెందగా, కాటయ వేమునకు కూతురు అనితల్లి పక్షమున అల్లాడరెడ్డి పాలనము సాగించి రాజమహేంద్రవరమును మరక్షితముగా కాపాడెను. శాశిఖండ, శివలీలా విలాసముల ప్రకారము, ఇతడు ధారానగర మరక్షణమని ఓడించెను. ఇతడు మాళవ దేశపు సుల్తాను. క్రీ. శ. 1405 లో సుల్తాన్ హుషంగ్ అను పేర ధారానగరము రాజధానిగా పాలించినవాడు. అల్లాడరెడ్డి విజయము లిట్లు వర్ణింపబడినవి:

సీ॥ యూడేళ వన సప్తమాడె బారుహ దొంతి
వంకుపాడి క్షితీశ్వరుల గెలిచి
వడ్డాది మత్స్యాన్వయార్జునుని చేత
బల్లవాధిపుచేత బలచమంది
దండకారణ్య మధ్య పుళింద రాజ రం
భాహి వంశజులకు పభయమొసగి
భానుమత్కుల వీర భద్రాన్న దేవేంద్ర
గర్వ సంరంభంబు గట్టి పెట్టి

గీ॥ యవన కర్ణాట కటక భూ ధవులతోడ
చెలిమి వాటించి యేలించె తెలుగు భూమి
దన నిజస్వామి నల్లాడ ధరణివాధు
ధళిరె యరిరోటి లింగన ప్రభువరుండు"

అల్లాడరెడ్డి క్రీ. శ. 1417 వరకును పరిపాలించెను. అల్లాడరెడ్డి అనంతరము అతని సోదరుడగు అనపోతారెడ్డి కుమారులు కొమరగిరి, అనపోతారెడ్డు బలవంతముగా రాజ్యము కాక్రమించి పాలనచేయ నారంభించినట్లు తెలియుచున్నది. కాని వీరి పరిపాలన ఎక్కువకాలము కొనసాగలేదు. క్రీ. శ. 1423 ప్రాంతమున అల్లాడరెడ్డి కుమారులు వేమ, వీరభద్రారెడ్లు రాజ్యమును వరపరచుకొనిరి. అనితల్లి మూలమున రాజ్యము లభించినది కనుక అనితల్లి భర్త అయిన వీరభద్రారెడ్డిని రాజుగాజేసి, అతని అన్న వేమారెడ్డి పరిపాలన నిర్వహింపసాగెను.

ఈకాలములో కొండవీడు పక్షమావస్థకు పాల్పడినది. పెదకోమటి యనంతరము అతని కుమారుడు రాచ వేమారెడ్డి రాజ్యమునకు వచ్చెను. ((క్రీ. శ. 1420_1424) ఈతడు క్రూరుడు; అసమర్థుడు. ఉత్తరమునుండి గజపతులు, దక్షిణము నుండి విజయనగర రాజులు విజృంభించిరి; రాజ్యము నాక్రమించిరి. ఇంతటితో కొండవీటి రెడ్డిరాజ్యమంతరించినది. ఈ కాలమున శ్రీనాథుడు పంటమైలారు రెడ్డిని దర్శించినట్లు తెలియుచున్నది ఈతడు నెల్లూరు జిల్లా కందుకూరు నందలి పహీడీపాడును పాలించిన ప్రభువు; క్రీ. శ. 1425 ప్రాంతమునను న్నట్లు శాసనముల వలన తెలియుచున్నది. అనంతరము శ్రీనాథుడు రెండవ దేవరాయలకడకరిగి సత్కారము నొందెనని యు, ఆ మార్గమునసే కంచికి పోయి అవచిత్పయశ్శేషికి తన హరవిలాసమును క్రీ. శ. 1425 ప్రాంతమున కృతినిచ్చి, క్రీ. శ. 1428 ప్రాంతమున రాజమహేంద్రవర రెడ్ల యాస్థానము నలంకరించెనని యు కవి తరంగిణీకారుల యభిప్రాయము.

రాజమహేంద్రవర పాలకులైన వేమ, వీరభద్రారెడ్లు తమ దాయాదులనుండి రాజ్యమును పశ్చరచుకొను ప్రయత్నమువందు కర్ణాట గజపతులకు సామంతులైనారేమోయని శంకింపవలసివచ్చుచున్నది. తరువాత అనతికాలమునసే ప్రౌఢదేవరాయలు కళింగోత్కళ రాజ్యాధిపతియైన గజపతి శాల్వవీర భానుదేవునిపై దండెత్తి సింహాచలము వరకుగల దేశమును జయించెను. ఈ సందర్భమున రెడ్లు గజపతులకుగాక విజయనగర రాజులకు సామంతులు గావలసివచ్చినది. ఇది నామమాత్రమే. వీరి స్వాతంత్ర్యమున కెన్నడును ఎట్టి ఆటంకమును కలుగలేదు. వీరి యాస్థానమున గల దండపూడి అన్నయామాత్యునకు శ్రీనాథుడు భీమేశ్వర పురాణము నంకితముజేసెను. క్రీ. శ. 1428_30 మధ్యకాలమునసీకృతి సమర్పణము జరిగినట్లెంచవచ్చును.

ఈ కాలపు బహమనీ సుల్తాను (1422_35) అహమ్మదుషా. రేవర్ల పద్మనాయకులు బహమనీ సుల్తానుల మైత్రి వదలి విజయనగర రాజులతో సఖ్యము పాటించిరి. 1427 ప్రాంతమున కందుకూరు రాజ్యము విజయనగర రాజ్యమున లీనమైనది.

శ్రీనాథుడు కస్తూరిశాభిక్షాదానము నర్థించిన తెలుగు రాయడు ప్రౌఢదేవ రాయల సామంతుడు. నెల్లూరి మండలములోని పొదిలి తాలూకాను, దానిని చేరియున్న కర్నూలు మండలములోని కొంత భాగమును ఇతడు పాలించినట్లు తెలియుచున్నది. శ్రీనాథుడు క్రీ. శ. 1440 ప్రాంతమున నీతనిని దర్శించెను.

క్రీ. శ. 1435-40 మధ్య ప్రాంతమున శ్రీనాథుడు కాశీ ఖండమును వీరభద్రారెడ్డి కంకితము చేసెను. క్రీ. శ. 1440 లో శివరాత్రి మాహాత్మ్యమును రచించి శ్రీశైల మఠాధిపతియైన ముమ్మడి కాంతయ్యకు కృతినిచ్చెను. శ్రీనాథుని అలభ్యకృతులగు నందనందన చరిత్రము ధనంజయ విజయము ఈ కాలమున రచింపబడి యుండును.

క్రీ. శ. 1430 ప్రాంతమున వేమారెడ్డి దక్షిణ కళింగమును జయించి సింహాచలము వరకును రాజ్యమును విస్తరింపజేసెను. ఆ విజయము కళింగాధీశుల కమాసకరముగ పరిణమించినది. క్రీ. శ. 1444 ప్రాంతమున కపిలేశ్వర గజపతి రాజమహేంద్రవరముపై దండెత్తిరాగా ప్రౌఢ దేవరాయలు రెడ్లకు సహాయము చేసెనట! రెడ్డి రాజుల శాసనములు క్రీ. శ 1437 తరువాత శాసనచ్ఛాయ లేదు. క్రీ. శ. 1445 ప్రాంతమున జరిగిన యుద్ధములో వేమ వీరభద్రారెడ్లు నిహతులైనట్లు తెలియుచున్నది. కాని యీ యుద్ధ మెవరితో జరిగినదో తెలియవచ్చుటలేదు.

సీ॥ పండువా నురధాని పావడం బంపిన
భద్రేభములు వీట బాళెముండు
కొడ్డె ధాత్రీ నాథుండుపద బుత్తెంచిన
బింబాధరోష్ఠి సంబెళ వహించు
కర్ణాట భూపతి కానుక జానిపిన
ముక్తాతపత్రంబు మ్రోల మెఱయు
యవనాధిపతి యుపాయనముగా నొసగిన
పాగా హయ బులు బాగె వచ్చు

గీ॥ దూరమంతంత బారుహ దొంతి మన్నె
సప్తమాడియ రాజన్య సమితి మ్రొక్క
రాయవేళ్యా భుజంగ సంగ్రామ ప్రార్థ
గాయ గోవాళ వేమన క్ష్మాధవునకు"—

అని శ్రీనాథుడు కాశీఖండమున వర్ణించియున్నాడు. దీనినిబట్టి చూడగా రెడ్డి రాజన్యులకు శత్రువులెవ్వరును గన్పట్టుటలేదు. రెడ్డిరాజ్య పతనమునకింకెవ్వరు కారకులో తెలియదు. ఎట్లయినను సుమారొక శతాబ్ది కాలము దేదీప్యమానముగా ప్రకాశించిన రెడ్డి రాజ్యము క్రీ. శ. 1445_46 ప్రాంతమున నస్తమించెనని చెప్పవచ్చును. క్రీ. శ. 1450 ప్రాంతము వరకును కృష్ణాతీర ప్రాంతము బహమనీ రాజుల పాలనమున నున్నట్లు తెలియుచున్నది. క్రీ. శ. 1448 నుండి అంతటను కపిలేశ్వర గజపతి శాసనములు గన్పట్టు చున్నవి.

రెడ్డిరాజ్య పతనానంతరము శ్రీనాథుడు మరికొంతకాలము జీవించి వార్ధక్యమున పలుకష్టముల ననుభవించెను. ఈతడు క్రీ. శ. 1380 ప్రాంతమున జన్మించి క్రీ. శ. 1450 ప్రాంతమున మరణించెనన్నట సమంజసముగా నున్నది.

అమెరికన్ శాస్త్రజ్ఞుల వాతావరణ పరిశోధనలు

12 వేల మంది పౌరుల ఉచిత సహాయం

(అమెరికా వాతావరణ సంస్థ (వెదర్ బ్యూరో) శాస్త్రవేత్తలు జరిపే పరిశోధనలకు అమెరికాలో 50 రాష్ట్రాల నుంచి 12000 మంది పౌరులు ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ఐచ్ఛికంగా ఎట్లా తోడ్పడుతున్నదీ ఈ వ్యాసం వివరిస్తున్నది. వాతావరణాన్ని గురించి ముందుగానే తెలుసుకొనటం, పరిశోధనలు యీ సంస్థ జరుపుతుంది.)

అమెరికా వాతావరణ సంస్థ బాగా పని చేయగల్గుతున్నదంటే, 50 రాష్ట్రాలలోను దాదాపు 12000 మంది పౌరులు ఎటువంటి ప్రతిఫల అపేక్ష లేకుండా తమ కాలాన్ని, శక్తులను వినియోగించి ఐచ్ఛికంగా తోడ్పడుతుండటం చాల పరకు కారణం.

ఈ స్వచ్ఛందంగా తోడ్పడుతున్న వారిలో పల్లెటూళ్ళ చిల్లర దుకాణదార్లు, గృహిణులు, రైతులు, కార్మికులు, ఉద్యోగాలు చేసే స్త్రీలు, లాయర్లు, జడ్జీలు, మత బోధకులు, డాక్టర్లు, టీచర్లు, పరిశ్రమల యజమానులు ఇట్లా అన్ని వర్గాల ప్రజలూ ఉన్నారు.

వీరిలో కొన్ని కుటుంబాలవారైతే గత 50 సంవత్సరాలుగా తప్పకుండా వెదర్ బ్యూరోకి తమ ప్రాంత వాతావరణ వివరాలు పంపుతున్న వారున్నారు. ఉదాహరణకి జార్జియా రాష్ట్రంలో రోస్ అనే ఊళ్ళోనున్న టవర్సు కుటుంబం 100 సంవత్సరాలకు పైగా వాతావరణ వివరాలు నేకరిస్తున్నది.

వెదర్ బ్యూరో పూర్తి కాలపు ఉద్యోగులుగల కేంద్రాలు 400 కి లోపే ఉన్నవి. కనుక ఈ స్వచ్ఛంద పౌర సహాయం లేకుండా ఈ సంస్థ వివిధ వాతావరణ పరిస్థితులను గురించిన సమగ్ర పరిశీలనలు జరుపగల్గేది కాదు. ఈ స్వచ్ఛంద సహాయకులకు వెదర్ బ్యూరో నాణ్యమైన వాతావరణ కాలక్ష పరికరాలను మాత్రం సప్లయి చేస్తుంది.

అమెరికన్ వెదర్ బ్యూరో అధిపతి డాక్టర్ ఎఫ్. డబ్ల్యు. రైవల్డర్సర్ ఈ స్వచ్ఛంద సహాయకులందరికీ వ్రాసిన ఒక లేఖలో ఇన్ని సంవత్సరాలుగా వారు చేస్తున్న నిస్వార్థ సహాయాన్ని శ్లాఘించారు. "మన జీవితాలలో అత్యావశ్యకమైన అనేక విషయాల వలెనాక, వాతావరణము గురించి మనం నేకరించే ప్రతి వివరమూ అమూల్యమైనది. దీర్ఘకాలం పాటు ఇట్లానే నేకరిస్తూపోతే, శీతోష్ణ స్థితిని గురించి మన పరిజ్ఞానము నిశ్చయమవుతుంది. ఈ స్వచ్ఛంద పౌర సహాయం లభించకపోతే అమెరికాలో పరపరప్రాంతాలలోఉండే వివిధ శీతోష్ణ స్థితుల గురించి సమగ్ర సమాచారము నేకరించటం అసాధ్యమై ఉండేది" అని రైవల్డర్సర్ వ్రాశారు.

వీరు పంపిన సమాచారం ఆధారముగా యీ వాతావరణ సంస్థ పెద్ద పెద్ద తుపాను వరదల గురించి ముందుగానే తెలుసుకొనుటం చేత ఎంతోమంది ప్రాణ, ధనాలు రక్షింపబడటం జరిగింది. చాలమంది యూపజ్జీవం యీ వివరాలు పంపుతూ వచ్చారు. మరికొందరు యీ కార్యక్రమంతో సాహసకృత్యాలుకూడా చేశారు.

కాన్సాస్ రాష్ట్రంలో లియోజీ అనే ఊళ్ళో 1923 ఆగస్టు 4వ తేదీన తుఫాను వచ్చి సాయంత్రము 5 గంటలప్పుడు శ్రీమతి ఎల్. ఇ. గార్సన్ అనే ఆమె ఇంటిని పెళ్ళగించివేసింది. అయితే ఆమె అలవాటు ప్రకారం 6 గంటలకు వాతావరణం కొలతలు గుర్తు పెట్టటము మాత్రం విడువకుండా ఆరోజు కూడా చేసింది.

న్యూ మెక్సికో రాష్ట్రంలో మెసో అనే ఊళ్ళో శ్రీమతి ఎడ్లైన్ ఎం. హినిక అనే ఆమె వర్షమాపకము దగ్గరికి వెళ్ళుతుంటే పాము అడ్డం వచ్చింది. ఆ పామును చంపివేసి మరి ఆమె అక్కడికి వెళ్లి వర్షం కొలత చూచింది. ఓక్లహామా రాష్ట్రంలో స్పెర్రీ అనే ఊళ్ళో పింక్ క్రీక్ పామ్ అనేకసార్లు వరద నీళ్ళలో గుండా గుర్రంమీద వెళ్ళి వర్షము కొలతలు తీయటం జరిగింది.

1959 సెప్టెంబరు 26న మిస్సోరీ రాష్ట్రంలో గ్రూవ్ స్ప్రింగ్ అనే వూరికి పెనుగాలి తుఫాను సమీపించినట్లు తెలుసుకున్న రాయ్, డబ్ల్యు. మెకెనెలి అనే ఆయన హడావిడిగా కారు వేసుకుని తిరిగి ఆ వార్త చెప్పి చాలమందిని రక్షింపగలిగాడు. ఆ ఉప్పెన ఆ ఊరిని తుడిచిపెట్టింది.

ఇటువంటి సేవ చేసిన వారికి వెదర్ బ్యూరో పతకాలు, ప్రశంసా పత్రాలు, ప్రత్యేక పతకాలవంటి బహుమానాలిచ్చి సమ్మానిస్తుంటుంది.

భారత నృత్య కళోపాసి సలనాజన్‌తో హెరాల్డ్ ట్రిబ్యూన్ ఇంటర్వ్యూ

రచన: వాల్టర్ లెరీ

(భారతీయ నర్తకులు గాయకులు కొందరు నూతనంగాస్థాపించిన నాట్య సమాజం 1961 ఫిబ్రవరి 12 వ తేదీని ఇచ్చిన తొలి ప్రదర్శనంలో ప్రేక్షకుల విమర్శకుల మన్ననలందుకొన్న సలనాజన్‌తో ఇంటర్వ్యూను ఈ రచయిత ఇందు వర్ణిస్తారు. అమెరికాలో జన్మించిన యువ నాట్య కళోపాసకుడు ఇంతకు పూర్వం రంగస్థల, టెలివిజన్ నాటకాలలో భారతీయ నృత్యాలు ప్రదర్శించినప్పటికీ, అమెరికన్ రంగస్థలం పై సంగీత వాద్య బృందంతో అదివారంనాడు జరిగిన ఆయన తొలి ప్రదర్శనం.)

"పూర్వం అమెరికన్ యువకులు ఏ నౌకా సంస్థలోనో చేరి సప్త సముద్రాలలో విహరించి వద్దామనో, లేదా ఏ సర్కస్ కంపెనీలో నయినా చేరి తమ శక్తి సామర్థ్యాలు ప్రదర్శిద్దామనో ఇంట్లో పెద్దలకు చెప్పకుండా పారిపోతూండేవారు. ఏమయినా అదొక మహత్తర సంప్రదాయమే. రోజులు మారాయి, కొన్నేళ్ళ క్రితం 16 ఏళ్ళ ఓ కుర్రాడు న్యూయార్కునుంచి పారిపోయాడు. ఒంటరిగా భారతదేశానికి ప్రయాణం కట్టాడు. ఆయనకంటే ముందు అట్లాచేసిన మార్గదర్శకులైన వ్యక్తులలో ఎవరికీ కల్గని ఆలోచనలంటే విద్యాభ్యాసం చేయాలని ఆయన నిశ్చయానికి వచ్చాడు.

"వాస్తవానికి సలనాజన్ ఆయన రంగస్థల నామధేయం) ఇల్లు విడిచి విశృంఖలంగా తిరగాలనిపారిపోలేదు. భారతీయ నృత్యాలు నేర్చుకోవాలనే ప్రగాఢ వాంఛతో ఆ లేత వయస్సులో ఆయన అమెరికా వదలి పెట్టాడు.

స్పానిష్ తండ్రికి రష్యన్ తల్లికి జనించిన సలనాజన్ తన 10 వ ఏట తొలి నాట్య పాఠాలు-పిన్‌టాన్ ప్రారంభించారు. పిమ్మట జాలే ఆర్ట్సులో చేరి పాశ్చాత్య పురాతన నృత్యం నేర్చుకొన్నారు.

కాని హిందూ పురాణ గ్రంథాలు తిరగేసే అవకాశం కలిగిన సలనాజన్ తన దృష్టిని భారతదేశంవైపు మళ్ళించారు. వివిధ దేశాల నాట్యాలలో ఒక ప్రామాణికురాలిగా ప్రసిద్ధిచెందిన అమెరికన్ యువతి లా మేరీ "అలరిప్పు" నాట్య ప్రదర్శనచూసి ఆయన ఎంతో ఉత్సాహపడి, భారతదేశానికి ప్రయాణం కట్టాడు.

ముందు హిందూ నృత్యంలో లామేరీవద్ద తొలి పాఠాలు అభ్యసించాడు. "నాట్యకళ పట్ల ఆమెకుగల శ్రద్ధాసక్తులు అసామాన్యం. భారతీయ నాట్యకారుల్లో చాల మందికంటే ఆమె భారతీయ నృత్యానికి ఎంతో సన్నిహితంగా ఉంటుంది" అన్నారాయన.

భారతీయ భాషలేవీ రాని సలనాజన్ భారతదేశానికివచ్చి ఏడాదిలోపుగానే ఆధునిక తమిళ భాష నేర్చుకొన్నారు. విమ్మటి, దక్షిణాది ప్రాచీన నృత్య భరతనాట్యం అభ్యసించేందుకు అవసరమైన ప్రాచీన భాషలను కూడా ఆయన నేర్చుకొన్నాడు. ఆయన తొలి గురువు ఒక అంధుడు; వరిపొలాల మధ్యగల ఒక చిన్న పల్లెటూరిలోని ఒక ప్రాచీన గృహంలో నాట్య శాస్త్రాధ్యయనం నేర్పాడు.

"వెంటనే నేను గజ్జె కట్టలేదు. మూడు నెలలపాటు సంగీతం నేర్చుకున్నాను. భారతదేశంలో నృత్య సంగీతాలు కవల పిల్లల్లా సరిసమానంగా ఉంటవి. తర్వాత నేను అడుగువేయటానికి సమ్మతించారు. ఒక ఏడాదిపాటు యాంత్రికంగా భావరాగ తాళాలకు నాట్యం చేయసాగాను.

"గురువు నేర్పే నాట్య శాస్త్రం ఇంతేననుకున్నాను. కాని ఒక రోజున నా అడుగులన్నిటినీ మార్చివేసి, నూతన భంగిమలు, దరువులు, వివిధ లయలకు నృత్యంచేయటం నేర్పసాగి నన్ను ఆశ్చర్య చకితుడుగా చేశారు.

"అటుపిమ్మట, దక్షిణ ఉత్తర భారతదేశాల్లోఅనేకమందిగురువులవద్ద నాట్యశాస్త్రం అభ్యసించిన తర్వాత ఉదాహరణకు "తిల్లానా"లో కొంత స్వేచ్ఛ తీసుకోవచ్చునని"అలరిప్పు"లో పూర్వ సంప్రదాయాన్ని ఏమాత్రం మార్చటానికి వీలులేదనీ-ఇలాంటి లోతుపాతులు గ్రహించగలిగాను.

"భారతీయ నృత్యం అభ్యసించే ప్రతి వ్యక్తి అనేకమంది గురువులవద్ద శిక్షణ పొందాలని భారతదేశంలో 5 సంవత్సరాలు గడిపిన నాజన్ అన్నారు.

"బాలే నృత్యం మాదిరిగానే సంపూర్ణ విజ్ఞానం సంపాదించాలంటే, నూతన విషయాలు కనిపెట్టాలంటే అనేకమంది గురువులవద్ద నాట్యం అభ్యసించాలి.

భారతీయ నాట్య కళా రంగంలో అమెరికన్ల సానం ఆయన ప్రస్తావించి లామేరీ అద్వితీయ సిద్ధిని గుర్తుకుతెచ్చి 1920 ప్రాంతంలో రూత్ సెయింట్ డేనిస్ భారతదేశంలో రంగస్థల నాట్యాభివృద్ధికి తోడ్పడిందనీ, అమెరికన్ మహిళ రాగిణీదేవి భారతదేశానికివెళ్ళి కథకళీ నృత్యం పట్ల శ్రద్ధాసక్తులు ఇనుమడింపజేసిందనీ. నృత్య నాటికలను రంగస్థల ప్రదర్శనకై సమకూర్చినదనీ శ్రీ సలజాన్ చెప్పారు.

మనిషికి యంత్రానికిగల సంబంధాన్ని వివరించే శాస్త్రం:

ఎర్గోనమిక్స్

మనుషులందరూ తమ దేహానుయాయి సంగతిని తెలుసుకొని ఉండడము ప్రపంచజ్ఞానమే అవుతుంది. అట్లాగే యంత్రాల సంగతి సంబంధాన్ని వివరించే ప్రశ్నలు మనస్తత్వ శాస్త్రవేత్తలూ, శరీర శాస్త్రవేత్తలవంటివారు కలిసి కృషి చేసే సమాధానాలను రూపొందించాలి. ఈ కృషి సంబంధించిన శాస్త్రమే "ఎర్గోనమిక్".

మోటారు కార్లకూ, మనిషికీ సంబంధించిన ఇంకా చాలా సమస్యలు పరిష్కారం కావలసివున్నయ్. రకరకాల మోటారు కార్లు, రకరకాల డ్రైవర్లు. కనుకనే సమస్యలిచ్చటికే చాలా వరకూ పరిష్కారమైనయ్.

పరిశ్రమలలో: ప్రత్యేకం ఓమాదిరి యంత్రాలను పరిమితంగా వాడుతూంటారు పరిశ్రమలలో. వాటిలో పని చేసేవారి విమర్శల దృష్ట్యా ఆ యంత్రాల సమూహాలను అభివృద్ధిచేసే ఉండకపోవచ్చు. కనుక పరిశ్రమలలో "ఎర్గోనమిక్స్" బాగా ఉపయోగపడే అవకాశాలు చాలా ఉన్నయ్.

ప్రత్యేకం ఓ మాదిరి యంత్రాలకు మాత్రమేకాదు-ఏ పరిసరాలలో ఏ రకం యంత్రాలతో పనిచేస్తున్నారూ? అక్కడ గాలీ వెలుతురూ ఎట్లా ఉన్నయ్. యంత్రాలు పనిచేస్తే ఏ రకం ధ్వని ఎంత వస్తుందనే విషయాలన్నింటినీ పర్యవేక్షించుకుంది. ఈ శాస్త్రం "పని పరిశీలన" (వర్క్ స్టడీ) అనేవి మనిషికి అతడు పనిచేసే పరిసరాలకూగల సంబంధాలను వివరించే శాస్త్రం ఎర్గోనమిక్స్‌లో భాగం.

ఇటువంటి పరిశీలనల ఫలితంగా చాలా చిన్న మార్పులతో చాలా ఎక్కువ ఫలితాలనేకం సాధించడం సాధ్యం కాగలదు.

ఒక ఉక్కు కార్ఖానాలో రెండు కొలుములను ఒకదానికి ఎదురుగా మరొక దానిని నిర్మించారు. మూడు జట్ల పద్ధతిలో రోజంతా పనిచేస్తయ్. చల్లగా ఉండేందుకు ఫాన్‌లను అమర్చారు. అయితే ఒక ఆపరేటర్ 7న్నర నిమిషాలసేపు మాత్రమే పనిచేసి వస్తే చల్లబడేందుకు 22న్నర నిమిషాలు విశ్రాంతి తీసుకోవలసివచ్చేది.

ఒక్కొక్క జట్టులో అయిదుగురు పనిచేయవలసి వచ్చేది.

పరిశీలన తరువాత: ఓ శాస్త్రవేత్త ఆ పని ప్రాంతంలోని పటమును లెక్కకట్టాడు. రెండు కొలుముల మధ్యా అల్యూమినియమ్ తెరను అమర్చితే కొలుములనుంచి ప్రసారమయ్యే వేడి కొంత తగ్గుతుందని సూచించాడు. తెరఖరీదు రు. 487 దానిని అమర్చిన తరువాత ఆవస్థపడకుండా ఒక్కో మనిషి అరగంటసేపు పనిచేయ గలిగాడు మనుషులను తగ్గించి ఇద్దర్నే నియమించారు. మిగతా తొమ్మిదిమందినే ఇతర పనులకు వినియోగించారు. పొదుపు రు. 80,000 లు కలిసి వచ్చింది. మారిన పరిస్థితులలో శ్రామికులు హాయిగా పనిచేయగలిగారు.

ఈ శాస్త్రాన్ని ఉపయోగించిన ఫలితంగా ఒక్కోసారి ఖర్చు తగ్గడంతోపాటు భద్రత కూడా

భారత, చెకోస్లావాకియా దేశాలలో మూడవ పంచవర్ష ప్రణాళికలు మొదలవుతున్న కొత్త సంవత్సరం 1961

భారత, చెకోస్లావాకియా దేశాలు- యీ పథకీకరణ శకం-1961 లో తమ మూడవ పంచవర్ష ప్రణాళికలను నిర్వహించబోతున్నాయి. కొత్త సంవత్సరం కొత్త కొత్త ఆశలను చివురొత్తుతూ వస్తున్నది. మన ఆశలూ, ఆకాంక్షలూ స్వస్థమైన పువాదులు పెందటి, రెండవ పంచవర్ష ప్రణాళికలలోనే వెయ్యబడ్డవన్నది సువిదితమే.

చెకోస్లావాకియా మూడవ పంచవర్ష ప్రణాళిక అభివృద్ధి చెందిన సోషలిస్టు సమాజం కమ్యూనిజం గమ్యాన్ని సమీపించటానికి అనువుగా, సర్వతోముఖంగా రూపొందించబడ్డది. అంతర్జాతీయ రంగాన్ని దృష్టిలో ఉంచుకొని, శాంతియుత ఆర్థిక పోటీ, శాంతియుత సహజీవనవాదాలకు తగ్గట్టు, ఎంతో అభివృద్ధి చెందిన పాశ్చాత్య రాజ్యాల పారిశ్రామికోత్పత్తి; జీవన ప్రమాణాల స్థాయిలను మించిపోవాలన్న లక్ష్యంతో యీ ప్రణాళిక రూపొందించబడ్డది.

ఈ ప్రణాళిక ద్వారా ఉద్దేశించబడుతున్న దేమిటి?

1965 కల్లా చెకోస్లావాకియా పారిశ్రామికోత్పత్తి, రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో సాధించబడిన ఉత్పత్తి స్థాయికి రెట్టింపవుతుంది. 1937 ఉత్పత్తితో పోలిస్తే యాంత్రిక అరంతలు తక్కువ. 1937 కల్లా దుక్కు యినుము ఉత్పత్తి 7.7 మిలియన్ టన్నులు; ఉక్కు ఉత్పత్తి 10.6 మిలియన్ టన్నులక్కు పెంచబడటంతో యీ దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశమవుతుంది. ఆ ఏడేళ్లలో చెకోస్లావాకియా తలసరి ఉక్కు ఉత్పత్తి 1955 ఉత్పత్తికి రెట్టింపవుతుంది.

కాలాన్ని బట్టి చెకోస్లావాకియా పని పద్ధతి పారిశ్రామిక వస్తూత్పత్తిని ఇతర పాశ్చాత్య రాజ్యాలతో పోల్చ వీలుపడక పోవచ్చు. అయినా వివిధ పాశ్చాత్య రాజ్యాల తలసరి పారిశ్రామికోత్పత్తిని పరిగణనకు తీసుకున్నట్టయితే యీ దేశం, శాంతియుత ఆర్థిక పోటీ దృష్ట్యా ప్రధాన స్థానాన్ని ఆక్రమించగలుగుతుంది. 1965 కల్లా వివిధ శాఖలలో చెకోస్లావాకియా తలసరి ఉత్పాదన పరిమితులు: బొగ్గు 5,703 కిలోగ్రాములు; విద్యుచ్ఛక్తి 2,800 కిలోవాట్ గంటలు; ఉక్కు 750 కిలోగ్రాములు; సిమెంటు 604 కిలోగ్రాములు; కృత్రిమ ఫైబర్ల ఉత్పత్తి 7.4 కిలోగ్రాముల స్థాయిలను అందుకొంటాయి.

దీనినిబట్టి చెకోస్లావాకియా, తలసరి బొగ్గు ఉత్పత్తిలో పాశ్చాత్య రాజ్యాలను అధిగమిస్తుందన్నది స్పష్టపడుతున్నది. విద్యుదుత్పాదనలో అమెరికా, గ్రేట్ బ్రిటన్, పశ్చిమ జర్మనీ దేశాలు మాత్రం కాస్త చెకోస్లావాకియాకు మిగులుగా ఉండవచ్చు. ఉక్కు ఉత్పత్తిలో ఒక్క బెల్జియానుమాత్రం మించిపోవలసి వస్తుంది. కృత్రిమ ఫైబర్ల ఉత్పత్తిలో ఏ పాశ్చాత్య దేశమూ చెకోస్లావాకియా స్థాయిని అందుకొనలేదు.

ముఖ్యంగా ఇంజనీరింగ్ పరిశ్రమకు యీ ప్రణాళికలో ఉన్నత స్థానం యివ్వబడ్డది. ఈ పరిశ్రమ లక్ష్యాలు- దేశీయ ఆవశ్యకతలదృష్ట్యా అంతేకాదు ఇతర సోషలిస్టు దేశాలకు, ఆసియా, ఆఫ్రికా దేశాల పారిశ్రామికీకరణానికీ, ఎక్కువకెక్కువ సహాయపడటానికీ అనువుగా అగ్రస్థాయికి తీసుకుపోబడ్డాయికూడా.

1948 తో పోలిస్తే ఇంజనీరింగ్ పారిశ్రామికోత్పాదన దాదాపు ఏడంతలు పెరిగింది. ఇప్పుడిది మరి 76 ప్రతిశతి పెరగిపోతున్నది. యుద్ధానికి పూర్వం చెకోస్లావాకియా ఎగుమతుల మొత్తంలో యంత్రాల పాలు ఆరు ప్రతిశతి మాత్రమే ఉండేది. ఇప్పుడు యీ యంత్రాల ఎగుమతులు మొత్తం ఎగుమతులలో 44 ప్రతిశతి మేరకున్నాయి. వీటిలో సగానికిపైగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 1961తో మొదలు అయ్యే మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చెకోస్లావాకియా తలసరి యంత్రాలు ఎక్కువగా కావలసివున్న దేశాలకు యంత్రాలను, యాంత్రికోపకరణములను ఇదివరకటి కంటే రెట్టింపు మేరకుపైగా సరఫరా చెయ్యటానికి అనువుగా యీ ఇంజనీరింగ్ పరిశ్రమను విస్తృతీకరిస్తున్నది.

ప్రణాళికలో సమాజంగా భారీ పరిశ్రమకే ప్రాముఖ్యం యివ్వబడినప్పటికీ, జాతీయ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన శాఖలన్నిటిలో పెంపు సాధించబడబోతున్నది. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పథకాలను పెంచటంద్వారా, ధరలను పరిమితం చెయ్యటంద్వారా ప్రజల వాస్తవాదాయాలు విడిగట ఒక వంతు పెంచబడ్డాయి. ఈ మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో తలసరి ఆదాయం కాలుగింట ఒక వంతు పెరుగుతుంది. వ్యక్తిగత వస్తు వినియోగం మూడింట ఒక వంతు పెరుగుతుంది. ఈ క్రమాన చెకోస్లావాకియా ఇతర బిరోపా రాజ్యాలకంటె అధికతర జీవన ప్రమాణాలను సాధించగలుగుతుంది.

వ్యక్తిగత ఆదాయాల పెంపుతో పాటు తక్కువ గంటల పని దినం ప్రవేశ పెట్టబడుతుంది. 1965 వరకల్లా చెకోస్లావాకియాలో 42 గంటల పని వారం అమలుకు వస్తుంది. భూగర్భములు, గనులు పెందలైనవోట్ల పని చేసే కార్మికులు వారానికి 40 లేక 35 గంటలకు మించి పని చెయ్యరు. వీలైన ప్రతి శాఖలో ఐదు రోజుల పనివారం ప్రవేశపెట్టబడుతుంది.

చెకోస్లావాకియాకు నిరుద్యోగ సమస్య అన్నదే లేదు. మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో కావలసినంత మానవ బలం దొరకటం కష్టము కావచ్చు. మరి యీ సమస్యను ఎట్లా పరిష్కరించుకోబాలో తక్కువ గంటల పనివారాన్ని ఎట్లా అమలుపరచ వీలు అవుతుంది? పని ప్రమాణం పెక్కువ చెయ్యబడుతుందా? కాదు. ఇందుకుగాను ఆధునిక సాంకేతిక రీతులు విరివిగా వినియోగించుకొనబడతాయి

అభివృద్ధి చెందిన ఉత్పాదక రీతులను అనుసరించడంద్వారా, స్వయంచోదకీకరణంద్వారా మానవ శక్తిని వికేంద్రీకరణంగా, పొదుపరిగా వినియోగించుకొనటంద్వారా కార్మికోత్పాదన అధికం చెయ్యబడుతుంది. ఈ సాధనలతో పారిశ్రామికోత్పాదనలో 83.9 ప్రతిశతి పెంపు, నిర్మాణ పరిశ్రమలో 93.8 ప్రతిశతి పెంపూ సాధించబడాలని నిర్దేశితమైంది. అసలు కార్మిక ప్రజలే యీ పథకము రూపొందటానికి సన్నిహితముగా సహకరించారు. ప్రణాళిక నిర్దేశిత లక్ష్యాలు మొట్టమొదట పారిశ్రామిక సంస్థలలో విడివిడిగా చర్చించబడ్డవి. ఈ చర్చల ప్రాతిపదికమీదనే పథకీకరణ కార్యకర్తలు పారిశ్రామిక వస్తూత్పాదన లక్ష్యాలను 6 ప్రతిశతి పెంచగలిగారు. యుద్ధానంతరపు పారిశ్రామిక వస్తూత్పత్తి పోలిస్తే యీ పెరుగుదల జాగ్రత్తంట ఒక వంతున హెచ్చిందని చెప్పవచ్చు. ఇది కార్మికులు ప్రణాళికను నిర్వహించడానికే కాదు, ప్రణాళిక లక్ష్యాలను మించిపోవడానికికూడా ఒక బలవత్తరమైన ప్రేరణ అవుతున్నది.

భారత, చెకోస్లావాకియా దేశాల మధ్యన ఉభయ దేశాల ప్రణాళికలూ విజయవంతంగా నెరవేర్చబడటానికి దృఢతరమైన సహకారపు పాదులు వెయ్యబడిఉన్నాయి. భారత దేశపు రానున్న ప్రణాళిక అమలుజరపబడటానికి, ఆ దేశానికి సోదర సహకార మిచ్చుటకు ముందుకు వచ్చినది సోవియట్, చెకోస్లావాకియా దేశాలే.

ఈ ఉభయ దేశాల మధ్యన జరిగిన [illegible] బడికలను [illegible] పురస్కరించుకొని, [illegible] పారిశ్రామికరంగాలలో [illegible] పరిశ్రమలను [illegible] రాంచీ, [illegible]

భారీ యంత్ర పరికర నిర్మాణ పరిశ్రమను ఒకటే, ఎలక్ట్రో-సాంకేతిక పరికరములను తయారు చేసే పరిశ్రమను ఒకటే యీ ఒడంబడికలను పురస్కరించుకొని చెకోస్లావాకియా సహకారముతో భారతదేశంలో నిర్మించబడబోతున్నాయి. ఈ ఎలక్ట్రో- సాంకేతిక ఉపకరణముల పరిశ్రమ హైప్రెషర్ బాయిలర్లనుకూడా ఉత్పత్తి చేస్తుంది. చెకోస్లోవాకియా ఎనిమిదేళ్ళ గడువులో భారతదేశానికి 231 మిలియన్ రూపాయల ఋణాన్ని కూడా మంజూరు చేసింది. సాంకేతిక సహకారానికీ, భారత నిపుణులకు సాంకేతిక శిక్షణ యివ్వటానికీ కంపెన్సేషన్ కోరకుండా చెకోస్లోవాకియా భారత దేశానికి మరి 60 లక్షల రూపాయల ఋణాన్ని యివ్వబోతున్నది.

వివిధ ఒప్పందాలను పురస్కరించుకొని యివ్వబడిన యీ ఋణాలను భారతదేశం, చెకోస్లావాకియా అభివృద్ధి ప్రణాళికలకు అవసరమయ్యే వస్తుసామగ్రిని సరఫరా చెయ్యటము ద్వారా చెల్లిస్తుంది.

కాగా భారత, చెకోస్లావాకియా సంస్థల సంయుక్త సహకారంతో భారతదేశంలో పంచదార ఫ్యాక్టరీలు, విద్యుత్ స్టావరాల నిర్మాణము అవుతున్నాయి. వీటిలో కొన్నిటి నిర్మాణం పూర్తయిందికూడా. ఈ సోదర సహకారంతో ఒక పింగాణీ పరిశ్రమ, మోటార్ సైకిళ్లు, స్కూటర్లను తయారు చేసే కర్మాగారంకూడా నెలకొల్పబడుతున్నాయి.

1961 లో యీ ఉభయ దేశాల సంబంధాలకు మరింత సుస్థిరత్వమై; భారత, చెకోస్లావాకియా దేశాలు- శాంతి, అభ్యుదయ పథాన వేయి వేయి కలిసి మందంజ వెయ్యగలదన్న ఆశాభావం వ్యక్తమవుతున్నది.

--- పీటర్ స్వోవ్‌స్కీ

కొత్త విద్యా విధానం

జార్మిలా హవాఫోవా

చెకోస్లావాకియాలో గత 15ఏళ్ళలో వచ్చిన ఆర్థిక, సాంఘిక పరివర్తనలన్నీ 1960 చెకోస్లావాక్ కొత్త రాజ్యాంగ చట్టములో పొందుపరచబడ్డాయి. చెకోస్లావాకియాలో సామ్యవాద విజయానంతరి మరొక పొదమును చేర్చి ఒక పరిణామగామేనీ పొడబడినది. ఇట్లే మిగతా పరిణామములందలి పొదములుకూడ దానిలోనివి శాస్త్రీయముగా కృతజ్ఞతలను పంపిరిగాని యింతవరకు ఏమైనది కూడ తెలియలేదు. వారికి అర్థమైటుల సరిపోయినదో తెలియకున్నది.

24-4-61 తేదీ ఉదయమున (1) జయ జయ రమాశాధ (2) జయ జయ వైష్ణవిదుర్గే (3) కలియ యశోదే అను తరంగములను ఉదయం 6 40 నెందలు 6-55 లోగా జాతిని ఆపాటలో భక్తి లేదు రక్తి లేదు. భావ శూన్యముగ, వ్యర్థముగను పాడబడినవి. సంప్రదాయము సంగతి చెప్పనక్కరలేదు.

ఆకాశవాణి అధికారులను అనుటకు అవకాశము ఉండదు. ప్రొడ్యూసర్లు, జూరీ కమిటీవారు దీనికి బాధ్యులు. జ్యూరీ కమిటీవారికి ఇందు నేరుగా సంబంధము లేకపోయినను వినిరిమార్కు చేయవలసిన భాధ్యత వారియందు గలదు. ఇకను ప్రొడ్యూసర్లు మాత్రమే నెందటినుండి తుదివరకు బాధ్యులు కాగలరు.

మేము సరిగానే పాడితిమి, విను టయే పొరపాటని పెలవిచ్చేయదల హైదరాబాదువారే తనిఖీవారిని పిలిపించి సభ ఏర్పాటు చేయబడును. అట్టి సభలో భక్తిరంజని విద్వాంసులు గూడ పాడవలసి యుండును. తరంగములు నెందలయిన కీర్తనలు గూడ పల్లె పదములు క్రింద జమకట్టబడినవి. ఎచ్చట నిలువవలయునా ఎచ్చట స్థాయియో, వాణీ ఏదో తెలియక, మార్కెటు మార్కెటు మార్కెటు మార్కెటు పాడేవారిని పెలట్టు చేయుటకుగల కారణములు కనుపించుటలేదు. ఆకాశవాణీయందు గూడ శిక్షారసే ప్రధానమనుచో మాట్లాడేటేలేదు.

ఇందరు సంగీతజ్ఞులున్న సంస్థలో నేటి భక్తిరంజని ప్రోగ్రాములయొక్క నిలువవలే ప్రకింపబారు లేకుండేటా? దీని చక్కదిద్దుటకు శ్రోతల విమర్శలు అవసరమగునా? భక్తిరంజని యనుపేర ఈ విధముగ పంచమాళ కష్టాయమును ప్రదర్శించుటకంటే ఈ శాఖను మరొక మంచి పనికి వినియోగించుట ఉత్తమము కదా. శ్రోతలకు వినుటను, బాధను కలిగించు ప్రోగ్రాములను ఈ శాఖలను గూడ ఏర్పాటు చేయుచున్నారనిన పైన అనేవారు లేరన్నమాట.

అయితే బాగున్నవను అభిప్రాయములు చాల కలవు. అనుటయే తదాలోచనకు సమాధానము రావచ్చును. అట్టి జాబులు కావలయుననిన బాగు లేదని కూడ సహాప్రాధికములుగ రాగలవు. ప్రతివారును మనకొందులకని ఉపేక్షా భావముతో నుండుటచేత అటుల జరుగుచున్నది గాని జాబులే కావలయుననిన కొరత కాలాలదు. శ్రోతల విమర్శలమీద ఆధారపడి చేయదలిచినో అందుకొరకు స్టేషనులలో ప్రత్యేకముగ సంగీత విద్వాంసులు, ప్రొడ్యూసర్లు అవసరము.

నిష్పక్షపాతి బుద్ధితో లోపమునకు నుంచివానిని ఎన్నుకొని విడుపించుటకు ప్రయత్నించుట వారి విద్యుక్త ధర్మము. అంతేగాని జాబుల ప్రభలోనికి దిగకూడదు.

మంచి సంప్రదాయములను [illegible] హింతక ఈ విధముగ రోగంటి [illegible] పాడే విధానమును ప్రోత్సహించుట మన దేశమున కీర్తన సంప్రదాయము నరించిపోగలదు. అట్టిది దేశమునకు మహాపకారము కాగలదు.

(1) కాబట్టి భక్తిరంజని పేర ఉదయమున జరుగుచుండు ప్రోగ్రాములలో సంప్రదాయ విరుద్ధములను చక్కదేంబంతవలసినదిగా రేడియో అధికారులకును, (2) తాము గురుముఖమున అధ్యయనించి అందు కృషి చేయని తరంగములు నెందలయిన వానిని ఊహించి కుచిన రీతిని పాడవలదని సంగీతజ్ఞులతో (3) ప్రత్యేకముగ కోరి సంప్రదాయ ఏర్పాటు చేయునంతవరకు రేడియో కార్యక్రమములలోని సంప్రదాయ విరుద్ధములను రేడియో అధికారులకు తెలియజేయుచు తగినదిగా శ్రోతలకును మనవి చేయుచున్నాను.

--పుచ్చా వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి

(3 వ పేజీ తరువాయి)

పరిశ్రమలలో ఈ శాస్త్రం సాధించిన విజయాలు చాలా ఉన్నయ్. ట్రేస్‌లను నడిపేవారు హాయిగా కూర్చుని నడిపే సాధనాలను రూపొందించడం సాధ్యమైనది. [illegible] పనిచేసేప్పుడు ధ్వనిని [illegible] నలా జరిగినట్లే [illegible] ఇదం [illegible]

గోలకొండ గ్రంథాలయము

ఆస్ట్రో హెర్బల్ మేగజైన్- ఆంగ్లములో ప్రచురింపబడిన ఈ త్రైమాసిక పత్రిక ప్రథమ సంపుటము ప్రథమ సంచిక మాకార్యాలయము చేరినది. వేలీలు 62. సంవత్సర చందా రు. 10/- (పది రూపాయలు). ఇది చందాదారులకుమాత్రమే లభ్యము. ఏ చందాదారైనను పంపే రెండు ప్రశ్నలకు ఉచితముగా సమాధానమివ్వబడును. చందాదారులు కాని వారు ప్రశ్న ఒకటింటికి రు. 2 ప్రశ్నతోపాటు పంపుచూ స్వంత చిరునామా, తగిన పోస్టేజిగల కవరును పంపవలెను. ప్రశ్నలు "అగస్త్య" శేరాఫ్ "ఆస్ట్రో హెర్బల్ మేగజైన్ 1-1-336/96 విజేతనగర్ హైదరాబాదు-20 అను చిరునామాకు పంపవలెను.

ఆరోగ్యము, వ్యాధి అను అంశములపై జాతక పరిశీలనచేసి తదనుగుణమైన అధిదైవిక మైన ఉచితసలహా లివ్వబడును. రత్నాంతరి ఆస్ట్రో హెర్బల్ రీసెర్చ్ అసోసియేషన్ రిజిస్టర్డ్ - కన్సల్టేషన్ డిపార్టుమెంట్ 1-1-336/96 విజేతనగర్ చిక్కడపల్లి, హైదరాబాదులో కలసి సంప్రతింపవలెను.

జ్యోతిషము- ఓషధులకు సంబంధించిన సంచిక ఇది. 1920 ప్రాంతమున కైలాసినుంచి వైద్య - జ్యోతిషములు రెంటినీ పరస్పర పూరకముగా కర్చి చు పత్రిక వెలువడుతూఉండేది. ఈశాడు మరల అట్టి ఉద్యమము చేపట్టబడినది.

"ఓషధీషో నిశాకరః" అనుటచే చంద్రుడు ఓషధులకు అధిపతి అని విదితమే. "నక్షత్రేశః తమోపాకరః" అనుటచే ఆ చంద్రుడే నక్షత్రములకధిపతి అనియూ స్పష్టమే. ఓషధులకు నక్షత్రములకును సంబంధము కలదు. ఏ నక్షత్రమున అంకురించిన వ్యాధికి ఏ ఓషధితో చికిత్సకు ఉపక్రమించవలెను, మరియు ఏ గ్రహము చాలనితో ఏ వ్యాధి సంప్రాప్తమగును దానికి ఏ చికిత్స యోగ్యమైనది ఇత్యాది విషయములిందు రాసబడియున్నవి. ఈ మొదటి సంచిక ఉపోద్ఘాత ప్రాయమే.

ఇందు ద్వాదశ రాసులవారికి శుభ సంవత్సర ఫలితములు ఇవ్వబడినవి. మరియు ప్రపంచ సంఘటనలు రష్యా అమెరికా, చైనా, పాకిస్తాన్, ఇండియా, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధులూ తెలుపబడినవి. విద్యుత్తు, తంతులు, మినుములు, పేరుపెరగ, వెల్లుల్లి, మిర్చి మున్నగు ఆహార పదార్థములు అర్థములు సరించియు వివరము లివ్వబడినవి. చెప్పిన ఫలితములు తూర్పుగ్రహణము జ్యోతిష్యమునకు పరకూర్చబడుట ఈ సంచిక 1-4-1961 న వెలువడినది. వలయువారు సంపాదకులు డి. కృష్ణమూర్తి 1-1-336/96 విజేతనగర్, హైదరాబాద్-20 అను చిరునామాకు వాసి తెప్పించుకోవలెను.

చిత్ర సీమ

శివాజీ జయంత్యుత్సవాలు

ఫిల్ము డివిజను వార్తా చిత్రం ఏప్రిల్ 28 వ తేదీన విడుదల కానున్న ఫిల్ము డివిజనువారి వార్తా చిత్రంలో మహారాష్ట్రంలోనూ, ఇతర ప్రాంతాలలోనూ జరిగిన శివాజీ మహారాజ్ జయంత్యుత్సవాలు చిత్రీకరించబడ్డాయి.

డార్జిలింగులోని హిమాలయ పర్వతారోహణ సంస్థకు ప్రధాన మంత్రి నెహ్రూ రాకడ. మద్రాసులోగవర్నరుచే పోలీసు పతకాల ప్రదానీకరణ, న్యూఢిల్లీలో ఆకాశవాణి అరవ సాహిత్య సమ్మేళనానికి ప్రారంభోత్సవం, వంజాబులో యువజనోత్సవ పద్ధతి భారత జాతీయ ఫ్రీడ్ యూనియన్ కాంగ్రెస్ వార్షిక సమావేశం మొదలైనవి యీ వార్తా చిత్రంలో చూపించారు.

ఇక యీ చిత్రంలో క్రీడా ప్రియులకు ఆకర్షణీయమైన అంశం కూడా ఒకటి వుంది. ఎమ్. ఇ. జి. వారు గెలుపొందిన, బొంబాయిలో జరిగిన గోల్డుకప్ హాకీ ఫైనలు ఆటదృశ్యాలు కూడా ఇందులో పొందుపరచబడ్డాయి.

ఇసుక రేణువులనురచి ఇంధనం

ఇసుక రేణువులనుంచి ఇంధనం- అనే పేరుతో ఫిల్ము డివిజనువారు తీసిన చిత్రం యీ వారాంతంలో విడుదల అవుతోంది. ఇసుకలో ఉష్ణాదనలో భారతదేశం పాగిస్తున్న కృషిని యీ చిత్రం వివరిస్తుంది.

అగ్నిలోనుంచి అపరమైన శక్తిని సంపాదించి దానిని పాదకంగా వినియోగించుకోవచ్చునని మానవుడు మొదటకనిపెట్టిన నాటికీ నేటికీ మధ్య కాలంలో మనం ఎంతో పురోగమించాము. అణుశక్తికి ఆకర్షణమైనంతకి పదార్థాలలోనం మూలపుడు యీశాస్త్రపు అన్వేషణ సాగిస్తున్నారు. భారత దేశంలో అణుశక్తి విచ్ఛిత్తికి అనువైన పదార్థాలు సమృద్ధంగా ఉన్నాయి. ఇవి మద్రాసు, కేరళ, బీహారులలో లభిస్తాయి. వీటిని ట్రాంబేలోని అణుశక్తి సంస్థకు పంపుతారు. అక్కడ అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకువినియోగించే విధానాలమగురించి ప్రయోగాలు జరుగుతున్నాయి.

ఒక ఒరియా గ్రామంలో నవజీవనం

ఒరిస్సాలో ఒక అటవీ ప్రాంతంలో ఒకప్పుడు అనామకరంగా ఉండే కాంబిల్లో గ్రామం వేడెంతో అభివృద్ధిచెంది మొత్తం రాష్ట్రంలో ప్రముఖ గ్రామమైంది.

కాంబిల్లో వంటి గ్రామాలలో గుర్తించిన విజయాలు ప్రోద్బలంగా నూతన జీవనంలో మానవ శకారంభానికి దేశ విస్తృతంగా ఒక విప్లవాత్మకమైన మార్పు వస్తున్నది.

స్వయం సహాయంపై జరిగే సమాజాభివృద్ధి కార్యక్రమంల్లో కాంబిల్లో గ్రామస్థులను ఎంతగానో ఆకర్షించింది. వారు నిరంతరంగా ఎనిమిది సంవత్సరాలు కృషిచేసి గ్రామ స్వరూపాన్నే మార్చేశారు.

ఎనిమిదేండ్ల క్రిందట ఇరుకుగా, జనసమర్దంగా ఉండే గ్రామం యీనాడు సర్వ సమృద్ధి సౌభాగ్యాలతో ముచ్చటగా కన్పిస్తున్నది. ఇప్పుడీ గ్రామంలో ఒక సహకార గృహ నిర్మాణ సంఘం, ఒక సహకార వ్యవసాయ సంఘం, ఒక సహకార స్టోర్సు ఉన్నాయి. గ్రామ వీధులు విశాలంగా ఉన్నాయి. గ్రామ మధ్యలోఉన్న "సభా గృహం"వద్ద గ్రామస్థులంతా కలుసుకుంటూ ఉంటారు. గ్రామస్థులందరికీ కలిసి ఒక వంటశాల, గోశాలలు ఉన్నాయి [illegible] ఇరు ప్రక్కలా [illegible] గుంటలు ఉన్నాయి, [illegible]

సమష్టి కృషి

గ్రామస్థులంతా కలిసి ఒక మోటారు ట్రక్కుకొని సమష్టిగా నిర్వహిస్తున్నారంటే ఈ గ్రామంలో ఏ మేరకు సహజీవనం వెంపొందిందో గ్రహించవచ్చును. ఇప్పుడీ ట్రక్కు గ్రామానికి దగ్గరగా ఉన్న గనిప్రాంతంలో అద్దెకు తిరుగుతున్నది.

గ్రామంలోని పరిపంట పొలం అంతా ఇప్పుడు మేలిరకం సాగుదలక్రిందకు వచ్చింది. కాయగూరల విషయంలో ఉమ్మడి వ్యవసాయ పద్ధతి అనుసరించారు.

మహిళా సమితి గ్రామంయొక్క సాంస్కృతికాభివృద్ధి విషయం చూస్తున్నది. ఈ సమితి గ్రామంలో చురుకుగా పనిచేస్తున్నది.

1959 లో యీ గ్రామం రాష్ట్రంలో ఉత్తమ గ్రామంగా ఎన్నికైరు. 1250 లు నగదు బహుమానం సంపాదించిరి.

ఈనాడు ఒరిస్సాలో సలక్షణమైన చిలుకుగావున్ని అన్ని గ్రామాల వంటిదికాదు. కాంబిల్లో మిగిలిన గ్రామాలకంటే ఎక్కువ అభివృద్ధి సాధించడం మూలంగా యీ గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శం అయింది. కాంబిల్లో సాధించిన విజయకాంతిది ఒరిస్సాలోని ఇతర గ్రామాలలోనూ, దేశంలో ఇతర ప్రాంతాలలోనూ ఎంతగానో ప్రభావం చూపుతుంది.

శాంతి దూతలు

ఘోరాతి ఘోరమైన ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి గురి అయిన తర్వాత నేను జర్మనీలో యువతీ యువకుల మనోభావాలు ఎలా ఉన్నాయి? వారి రహస్యపు ఆలోచనలు ఏమిటి? గతించిన చారిత్రక సంఘటనల గురించి వారి వైఖరి ఏమిటి? ముందు తరంవారి స్వభావం ఎలా ఉంటుంది? అన్న ప్రశ్నలు, అనేక మంది హృదయాలలో ఉత్పన్నమవుతున్నాయి. ఈ మధ్యనే, రాజకీయాలతో ఏ విధమైన సంబంధం లేకుండా, స్వచ్ఛందంగా జరిగిన సంఘటనవల్ల మనకి ప్రశ్నలకి కొంత సమాధానం లభిస్తుంది.

ఫెడరల్ జర్మన్ రిపబ్లిక్‌లోని యువతీ యువకులు కొందరి పద్నాలుగు పెలవులలో ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో చనిపోయిన బెల్జియన్ జర్మన్ సైనికుల సమాధులు కాగుచేసి, అక్కడ స్థలం పరిశుభ్రపరిచి స్మశాన వాటికనుందరంగా ఉంచేలా చేయడానికి, జర్మనీనుంచి, బెల్జియంలోని ఒక చిన్న గ్రామానికి వెళ్ళారు. ఆ గ్రామంలో ఉన్న ఒక రొమైల వర్తకుడు, "రైమండ్ విశాల్డు" యీ అతిథులకి వసతి సౌకర్యం కల్గజేశాడు. అతడు యుద్ధ కాలంలో జర్మనీలో యుద్ధ ఖయిదీగా చాల సంవత్సరాల పాటు ఉన్నాడు, ఈ జర్మనీ యువతీ యువకులకి, వసతి సౌకర్యాలు తన స్వంత స్థలంలో ఏర్పాటు చేసి, వారి మధ్యలో కాలం గడిపాడు. ఇతడు వారూ కూడా ఇందులో పాల్గొనవలసి వచ్చింది.

ఇసుక రేణువులమంచి ఇంధనం

"నేను జర్మనీలో యువతీ యువకుల మనోభావాలు ఎలా ఉన్నాయో? వారి రహస్యపు ఆలోచనలు ఏమిటో? గతించిన చారిత్రక సంఘటనల గురించి వారి వైఖరి ఏమిటి? ముందు తరంవారి స్వభావం ఎలా ఉంటుంది? అన్న ప్రశ్నలు, అనేక మంది హృదయాలలో ఉత్పన్నమవుతున్నాయి. ఈ మధ్యనే, రాజకీయాలతో ఏ విధమైన సంబంధం లేకుండా, స్వచ్ఛందంగా జరిగిన సంఘటనవల్ల మనకి ప్రశ్నలకి కొంత సమాధానం లభిస్తుంది.

ఫెడరల్ జర్మన్ రిపబ్లిక్‌లోని యువతీ యువకులు కొందరి పద్నాలుగు పెలవులలో ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో చనిపోయిన బెల్జియన్ జర్మన్ సైనికుల సమాధులు కాగుచేసి, అక్కడ స్థలం పరిశుభ్రపరిచి స్మశాన వాటికనుందరంగా ఉంచేలా చేయడానికి, జర్మనీనుంచి, బెల్జియంలోని ఒక చిన్న గ్రామానికి వెళ్ళారు. ఆ గ్రామంలో ఉన్న ఒక రొమైల వర్తకుడు, "రైమండ్ విశాల్డు" యీ అతిథులకి వసతి సౌకర్యం కల్గజేశాడు. అతడు యుద్ధ కాలంలో జర్మనీలో యుద్ధ ఖయిదీగా చాల సంవత్సరాల పాటు ఉన్నాడు, ఈ జర్మనీ యువతీ యువకులకి, వసతి సౌకర్యాలు తన స్వంత స్థలంలో ఏర్పాటు చేసి, వారి మధ్యలో కాలం గడిపాడు. ఇతడు వారూ

శాంతి గురించి మాట్లాడేటప్పుడు: శాంతి దానిని గురించి నేను నిశ్చయంగా కార్య రూపంలో ఏదైనా చేయదల్చుకున్నా" నన్నాడు రైమండ్ విశాల్డు.

ఈ జర్మన్ యువతీ యువకులు తమ వేసంగి శలవుల్లో, తామ కూడ బెట్టుకున్న స్వల్పమైన సొమ్ము త్యాగం చేసి, కార్య రూపేణా, శాంతి సంస్థాపనా భావంతో ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో, యుద్ధ భూమిలో మరణించిన బెల్జియన్, జర్మన్ సైనికుల సంస్మరణార్థం తీసుకున్న యీ పగ్యలవల్ల జర్మన్ యువతీ యువకుల మనోభావాలెలా ఉన్నాయో మనకి గోచరిస్తుంది. ఈ శాంతిదూతలు చక్కని దుస్తులు ధరించి, బెల్జియంలో ఒక కాడతి ఘోరమైన యుద్ధానికి గురిఅయిన గ్రామంలోని స్మశాన వాటిక చేరుకుని అసంఖ్యాకమైన ఆ గోరీలు చూసేసరికి కాదు విస్తుపోయారు. దిగ్భ్రమ చెందారు. నోట మాట రాలేదు. ఆ ప్రపంచ భీభత్సం దానికి ఆహుతి అయిన ఆ దేశభక్తుల సమాధులు, శిలువలు, చూసేసరికి, వారికి కల్గిన నిస్పృహ, యుద్ధం యొక్క అసహ్యం, చెప్పనలవికాదు. హేంబర్గ్ నగరానికి చెందిన 17 ఏళ్ళ యువతి ఒక సమాధి దగ్గర శిలువపై కాసేపటి చదివి ఎ తోసేస్త వల వలా ఏడ్చింది. అక్కడ సమాధి అయిన వీరుడు తన కవయస్సువాడు. 17 ఏళ్లు నిండని యోధుడు.

(శేష [illegible])

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

గురువారం, మే 4

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 7-00 తె॥వా, 7-15 విజయవాడ వరకు 7-45 సంగీత శిక్షణ, 8-00ఆం॥వా, 8-15 హిం॥వా, 8-30 సంగీతపరిచయ కార్యక్రమము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1-30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే), 1-50 తె॥వా, 2-00 శాస్త్రీయసంగీత, 2-10 ఉ॥వా, 2-20 హైదరాబాద్ వి వరకు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె॥వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము (హైదరాబాద్ నుండి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే), 8-30 రేడియో వార్తాచిత్రం, 8-40 లలిత సంగీతం, 9-00 ఆం॥వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 అఖిలభారత కావ్య కార్యక్రమము (హైదరాబాదునుండి రిలే), 10-00 సంగీత వాటికా గీతాలు, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 శుభోదయం ప్రసారవిశేషాలు, 6-40 భక్తిరంజని సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు, 7-00 తె॥వా, 7-15 కె. మస్తానయ్య: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం॥వా, 8-15 హిం॥వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 1-00 కె. మస్తానయ్య: నాదస్వరం, 1-30 రేడియో కళాశాల, 1-50 తె॥వా, 2-00 వ్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె॥వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము (హైదరాబాద్ నుండి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే), 8-30 రేడియో వార్తాచిత్రం, 8-40 విరామ సంగీతం, 8-45 [illegible] (మద్రాసు), 9-00 ఆం॥వా, 9-15 ఉ॥వా, 9-30 అఖిల భారత కావ్య కార్యక్రమం "మోనో మోతీ [illegible] ఖయాల్, [illegible] వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హుయిబాబాదు-బి

[illegible] మీ (6120 కిలోసైకిళ్లు)

[illegible] 6-30 హైదరాబాద్ ఎ వరకు, [illegible] ప్రసార సమాప్తి.

10.98 మీ (9720 కిలోసైకిళ్లు)

[illegible] 12-30 హైదరాబాద్ ఎ వరకు, [illegible] రాజమండ్రి, 1-30 [illegible] ఎ వరకు, 2-00 ఆర్. [illegible], 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వరకు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె॥వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాద్ ఎ వరకు, 9-00 ఆం॥వా, 9-15 లలిత సంగీత, 9-30 హైదరాబాదు ఎ వరకు 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

బుద్ధ జయంతి ఉత్సవం

బుద్ధగయ, మే 2

బుద్ధజయంతి ఉత్సవాలు ఇక్కడ ప్రారంభమైనవి. మొన్న వైశాఖ పూర్ణిమ. బుద్ధుని జననం లోధినత్వునిగా మారడం మహాపరి నిర్వాణం ఈ రోజునే జరిగాయి. థాయిలాండ్ టికెట్ సిలోన్ బర్మా భారతదేశాల నేలకొలది బౌద్ధ భిక్షువులు బుద్ధగయలో ఊరేగింపు తీశారు. మహాబోధి దేవాలయానికి వెళ్ళి ప్రార్థనలు జరిపారు.

వికలాంగుల సంక్షేమం

స్వచ్ఛంద సంస్థలకు ఉదారంగా గ్రాంట్లు

న్యూఢిల్లీ, మే 2

వికలాంగుల కోరకై ఏర్పడిన స్వచ్ఛంద సంస్థలలో అర్హమైన వాటికి గ్రాంటును పాటి అభివృద్ధి కార్యక్రమాలకు అయ్యే నికర వ్యయంలో 60 శాతం నుండి 75 శాతానికి పెంచాలని భారతప్రభుత్వం నిశ్చయించింది.

వికలాంగుల విద్యా వ్యవహారాల జాతీయ సలహా సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్. పి. నాయక్ ఇక్కడ యీ సంఘ అంతిమ సమావేశంలో తెలియజేశారు. అంతకు పూర్వం యీ సంఘ సమావేశాన్ని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి ప్రారంభించారు. రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు కూడా యీసమావేశానికి హాజరైనారు.

ఈ సంఘానికి చెందిన శిక్షణ ఉప సంఘం గ్రుడ్డివారికి, చెవిటి వారికి ఇంజినీరింగు వృత్తులలో శిక్షణ ఇచ్చేందుకై ఒక పథకం తయారు చేసింది. ఈ శిక్షణ మూలముగా వికలాంగులకు సాధారణ పరిశ్రమలలో ఉపాధి లభించే అవకాశం పెరుగుతుందని ఆశిస్తున్నారు. ఉద్యోగాల విషయంలో సామర్థ్య ప్రమాణాను తగ్గించకుండానే అర్హమైన సందర్భాలలో వికలాంగులకుఅనుకూలముగా వయస్సు, విద్యార్హతలను సడలించాలని కూడా యీ సంఘం సిఫార్సు చేసింది.

వికలాంగుల విద్యా సంక్షేమాల కొరకై ఒకసమన్వీత కార్యక్రమాన్ని రూపొందించి, అమలు పరచేందుకై భారత ప్రభుత్వం ఒక అంతః శాఖ స్థాయీ సంఘాన్ని నియమించాలని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అటువంటి చర్యలే తీసుకోవాలని యీ సంఘం గట్టిగా కోరింది.

రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక పాఠశాలల పాఠ్య గ్రంథాలలో వికలాంగుల సమస్యలు, సామర్థ్యాలను గురించి వ్రాసిన ఒక పాఠం ఉండేలా ఏర్పాటు చేయాలని కూడా యీ సంఘం సిఫార్సుచేసింది. అంటువ్యాధులతో బాధపడుతున్న పిల్లల ద్వారా బడిలోని ఇతర పిల్లలకు ఆ వ్యాధులు సోకకుండా చూచేందుకుగాను పాఠశాలలో మధ్య మధ్య తనిఖీ జరుగుతుండాలని కూడా యీ సంఘంవారు అభిప్రాయపడ్డారు.

రాజస్థాన్‌లో పంచాయతీ రాజ్యం

తిలకించిన ఆంధ్ర ప్రతినిధిబృందం

హైద్రాబాదు మే 2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజస్థాన్‌లో ప్రజాస్వామ్య పరిపాలన వికేంద్రీకరణ పథకము, పంజాబు రాష్ట్రములో లఘుపరిశ్రమల స్థాపన కార్యక్రమాల అభివృద్ధిని పరిశీలించుటకయి రాష్ట్ర ప్రణాళిక శాఖ ఉన్నతోద్యోగులు, జిల్లాపరిషత్తుల, పంచాయతీ సమితుల అధ్యక్షులతో కూడుకొనిన ప్రతినిధివర్గమును జనవరి 1961 చివరి వారములో పంపినది.

తు ప్రతినిధి వర్గము శ్రీ కె. బి. లాల్, (జాయింట్ డెవలప్ మెంటు కమిషనర్), శ్రీ జి నింహాద్రి, (స్థానిక స్వపరిపాలనా శాఖా డై రెక్టరు), శ్రీ యం. జయానందం (స్పెషల్ ఆఫీసర్), ఎ. చిదంబరరెడ్డి (అనంతపూర్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు), యం. వాగేశ్వరరావు (గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు), జి. యస్. రెడ్డి (నల్లగొండ జిల్లా పరిషత్తు అధ్యక్షులు), యు. సూర్యనారాయణ (గంటియాడ పంచాయతీ సమితి అధ్యక్షులు), జి. వి. చంద్రశేఖరరెడ్డి (చిన్న గొట్టిముల్ల పంచాయతీ సమితి అధ్యక్షులు), పి. రామచంద్రారెడ్డి (పటేల్ రెడ్డు సమితి అధ్యక్షులు), కారలతో కూడియుండినది.

దర్భాంగ, మంఘైర్ జిల్లాల గ్రామాలలో అగ్ని ప్రమాదాలు

ఒక పసిబిడ్డ అగ్ని కాహుతి

ఘోఘర్టిహా (బిహార్) మే 2.

దర్భాంగజిల్లా మధేపూర్ తాలూకాకు చెందిన రాఘవ, సంగ్రాం అనే రెండు గ్రామాలలో గత వారం మొదట్లో సంభవించిన అగ్ని ప్రమాదములో 4 వందల యిండ్లు దగ్ధమయ్యాయి. ఒక పసిబిడ్డ సజీవంగా అగ్ని కాహుతి అయిందని యిక్కడికి వార్త చేరింది.

రాఘవగ్రామం పూర్తిగా పరశురామపట్టి అయిందని, సంగ్రాం గ్రామములో కొంతభాగం తగులబడిపోయిందని, యీ ప్రమాదమువల్ల సుమారు 2 వేలమంది గ్రామీణులు నిరాశ్రయులయ్యారని వార్తలో పేర్కొనబడింది.

సంఘయిర్ జిల్లా అభయిపూర్ గ్రామంలో గత మంగళవారం వాడు సంభవించిన అగ్ని ప్రమాదంలో 40 హరిజనుల యిండ్లు ఖాదీద అయిన [illegible] రూపాయల అస్తి నష్టమైనదని యిక్కడికి అందిన సమాచారం తెలియజేస్తున్నది.

నగర వార్తలు

శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం

చిక్కడపల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు యీ దిగువ కార్యక్రమము ప్రకారం జరుగుతున్నాయి: స్వస్తి శ్రీ ప్లవ నామ సం॥ వైశాఖ శు॥ 15 ఆదివారము దిని 30-4-61 రోజున ఆరంభించి వైశాఖ బ॥ 8 సోమవారం 8-5-61 వరకు ప్రతిదినము ఉదయము గం॥ 8 నుంచి వేదపారాయణ హోమబలి హరణాదులు శ్రీ స్వామి వారి సేవలు మధ్యాహ్నం గం॥ 12 వరకు జరుగును. సాయంత్రము గం॥ 6 నుంచి శేషవాహనాది సేవలు గం॥ 10 నుంచి హరికథలు భజనలు సమయానుకూలముగా జరుగును. వైశాఖబ॥ 4 గురువారము దిని 4-5-61 సాయంత్రము గం॥ 6 నుంచి శ్రీ స్వామి వారి కల్యాణ మహోత్సవము వైశాఖ బ॥ 6 శనివారము దిని 6-5-61 రోజున సాయంత్రము గం॥ 4 నుండి శ్రీ స్వామివారు రథముపై వేంచేసి రాత్రి గం॥ 11 వరకు శృంగార రథోత్సవము అనేక వాద్య విశేషములతో జరుగును. వైశాఖ బ॥ 8 సోమవారము దిని 8-5-61 శృంగార డోలోత్సవము అతివినోదముగా జరుగును.

చట్ట వ్యతిరేకమయిన తూకాల స్వాధీనం

తూకాలు, కొలమానాల శాఖకు చెందిన ఇన్‌స్పెక్టర్లు ఏప్రిల్ 27 వ తేదీనే హైదరాబాదులోని జామ్మే రాత్‌బజార్, ముస్లింజంగ్ పూలు, ఫీల్ ఖానా, బేగంబజారు చేపలు, కూరగాయలు, మాంసం మార్కెట్లు నుంచి చట్ట వ్యతిరేకమయిన పాత తూకాలను స్వాధీనము చేసుకోవాలికి సమష్టిగా దాడి జరిపారు. మొత్తము యీ ప్రాంతాల నుంచి 4.5 వందల తూకాల చాలా స్వాధీనము చేసుకున్నారు. అంటువ్యాధులతో బాధపడుతున్న పిల్లల ద్వారా బడిలోని ఇతర పిల్లలకు ఆ వ్యాధులు సోకకుండా చూచేందుకుగాను పాఠశాలలో మధ్య మధ్య తనిఖీ జరుగుతుండాలని కూడా యీ సంఘంవారు అభిప్రాయపడ్డారు.

శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం నూతన కార్యవర్గం

శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయము నూతన కార్యవర్గం ఎన్నికలు ఏప్రిల్ 29 వ తా॥ బి. రామరాజు అధ్యక్షతన జరిగి యీ దిగువ వారు ఎన్నికయ్యారు:

అధ్యక్షుడు కోదాటి నారాయణరావు, ఉపాధ్యక్షుడు అయ్యోపత్య నారాయణరావు, కార్యదర్శి పోతుకూచి సాంబశివరావు, సహాయకార్యదర్శి టి. పి. విఠల్, కోశాధికారి ఇ సత్యనారాయణ మూర్తి, లైబ్రేరియన్ ఆర్. సూర్యనారాయణ శాస్త్రి, సభ్యులు దాశరథి, ఎం. శాతాచారి, పేమరాజు నరసింహారావు, ఎం. ఎల్. నరసింహారావు, దుళ్ళ శారదాదేవి, పెమ్మరాజు వెంకటేశ్వరరావు, బి. నరసింహారావు, పి. ఎస్. ఆర్. పి. ప్రభు వల్లూరి సుబ్బరాజు

మోసపు కేసు

సుల్తాన్‌బజారు పోలీసు యస్సుపెక్టరు శ్రీ దశరథరెడ్డి మోసపు కేసు సందర్భములో దర్యాప్తు చేయటము ప్రారంభించారు.

ఈ కేసులో ఒక టాక్సీ యజమాని గ్రాండ్ హోటల్ వద్దనున్న కొంత స్థలాన్ని కుత్బీగూడాలోని సరస్వతి అనే స్త్రీకి అమ్ముతానని చెప్పి ఆమె వద్దనుంచి బయానాగా రు. 850 లు పుచ్చుకొని పరారైనట్లు ఆరోపింపబడినది.

ఆత్మహత్యాభియోగం

7 గురు బిడ్డలను కన్న అంకమ్మ అనే 55 యేండ్ల స్త్రీ యి ఖిహం పట్నంలోని తన యింట్లో శుక్రవారం నాడు ఆత్మహత్య చేసుకొనినదానికి విఫల ప్రయత్నము చేసింది. యెక్కువ ప్రమాద స్థితిలో వుండగా చికిత్సా నిమిత్తం ఆమెను యిక్కడ ఉస్మానియా ఆస్పత్రికి చేర్చుటంజరిగింది. ఆస్పత్రిలో మేజిస్ట్రేటు అంకమ్మ వద్ద మరణ వాఙ్మూలం తీసుకొన్నారు.

శరీరంలో యేర్పడ్డ తీవ్రమైనదుష్కృత్యను తట్టుకోలేక దాని బారినుంచి తప్పించుకోవడానికి పదునైన కత్తితో గొంతుకోసుకోవడానికి ప్రయత్నించిందని తెలుస్తున్నది. అప్జల్ గంజ్ పోలీసు సబ్ యిన్సుపెక్టరు ఆత్మహత్య కేసును రిజిస్టర్ చేశారు.

శ్రీమతి రామేశ్వరి నెహ్రూకు లెనిన్ బహుమతి

మాస్కో, మే 1

ఆఫ్రికా-ఆసియా సంఘటన భారతీయ సంఘము అధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరి నెహ్రూకు గూడా 1960 సంవత్సరపు లెనిన్ శాంతి బహుమతి లభించింది. ఈ బహుమతులు మొత్తం [illegible] మందికి లభించాయి.

భారతదేశానికి రు. 53 కోట్ల బ్రిటిషు ఋణం

న్యూఢిల్లీ, మే 2

యునైటెడు కింగ్‌డమ్ ప్రభుత్వం నుంచి రు. 53 కోట్లు (40 మిలియను పౌండ్లు) ఋణంగా భారత ప్రభుత్వానికి లభించే రెండు ఒప్పందాలపై భారత దేశంలోని బ్రిటిషు హైకమిషనరు శ్రీ పాల్ గోంబాన్, భారత ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా నిన్న సంతకాలు చేశారు.

మొదటి ఒప్పందం క్రింద లభించేరు. 40 కోట్లు భారతదేశ తృతీయ ప్రణాళికకు ప్రాథమిక విరాళం. ఈ ఋణం 25 ఏళ్ళలోగా తీర్చాలి. ఈ ఋణ మొత్తం తృతీయ ప్రణాళికాశాఖలానికి విస్తరించవేస్తారు. యునైటెడు కింగ్‌డమ్ నుంచి కొనుగోళ్ళకు యీ మొత్తాన్ని వినియోగిస్తారు. అందులో సగం విడి ప్రాజెక్టులకూ, మిగిలినది భారీ యంత్ర పరికరాల కొనుగోలుకు వినియోగిస్తారు. భారత ప్రభుత్వం ఎంచుకున్న వాటికే యీ ధనం ఖర్చు చేస్తారు. భోపాల్‌లోని భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ, అస్సాంలోని నహార్ కాటియావద్ద రసాయని ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం, మధ్యప్రదేశ్‌లోని హోసంగాబాద్ వద్ద కాగితం మిల్లు, రూపనారాయణపూర్‌లోని హిందూస్థాన్ కేబుల్స్ ఫ్యాక్టరీ విస్తరణ విడి ప్రాజెక్టులు.

రెండవ ఒప్పందం క్రింద లభించే 18.8 కోట్లు రూ॥ లు యునైటెడు కింగ్‌డమ్ నుంచి అనేక రకాల సరుకులు కొనడానికి వినియోగిస్తారు. ఈ ఋణం కూడా 25 సంవత్సరాలలో చెల్లించాలి. తృతీయ ప్రణాళికా కాలం అఖరువరకూ అంటే 1966 వరకూ తిరిగి చెల్లింపు ప్రారంభం కానవసరం లేదు. ఈ ఋణ మొత్తాలను యునైటెడు కింగ్‌డమ్ నుంచి వెంటనే తీసుకోడానికి ఏర్పాట్లు జరిగాయి. 1961-62 లో భారతదేశ చెల్లింపుల శేషం పద్దుబాటుకుఇదివుపయోగపడుతుంది.

నిన్న సంతకాలు జరిగిన రెండు ఋణఒప్పందాలు లండనులో క్రిందటి సెప్టెంబరులో భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, బ్రిటిషు ఆర్థిక మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్‌కు జరిగిన సమావేశంలో సూత్రప్రాయంగా అంగీకరించబడ్డాయి. మొదటి ఋణ మొత్తం 31 మిలియను పౌండ్లూ బ్రిటిషు ప్రభుత్వం విదేశాలలో అభివృద్ధి కృషి సహాయానికి ఇచ్చిన ఋణాలన్నిటిలోకి పెద్దది.

1961 జాతీయ కళా ప్రదర్శన

ప్రధాన కార్యదర్శి శ్రీ పాయ్ చే ప్రారంభం

హైద్రాబాదు, మే 2

ఒక వ్యక్తి తానుచూచిన విషయాలలో లేక తనకు కలిగిన భావనలకు రూపకల్పన చేయుటే కళ అనబడుతుందని. అట్టి కల్పన చేయువాడే కళాకారుడని గత సాయంత్రం ఎగ్జిబిషన్ క్లబ్‌లో లలిత కళా అకాడమీ, హైదరాబాద్ ఆర్టు సొసయిటీ, ఎగ్జిబిషన్ సొసైటీఆధ్వర్యమున జరుపబడిన 1961 జాతీయ సంచార కళా ప్రదర్శనసారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ అన్నారు.

హైద్రాబాద్ కళాకారులకు ప్రసిద్ధి చెందినా ప్రస్తుత ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్‌కు తగు స్థానం లభించనందున శ్రీ పాయ్ విచారం వెలిబుచ్చుతూ ముందుముందు తగుప్రాతినిధ్యంపొందుటకు ఆంధ్రప్రదేశ్ కళాకారులు ప్రయత్నిస్తారనే ఆశాభావాన్ని ప్రకటించారు. అంతకు ముందు శ్రీ గుప్త అతిథులనాహ్వానించారు.

ప్రారంభోత్సవమునకు నగరమునకు చెందిన పలువురు కళాకారులు హాజరయ్యారు.

1961 సంవత్సరమునకు కళాఖండాల ఎంపికకు 497 గురు కళాకారులు 1186 కళాఖండాలనంపగా జాతీయ ప్రదర్శన ఎంపిక సంఘము 1960 డిసెంబర్ 27 నుండి 31 వరకు సమావేశమై 108 గురికి చెందిన 128 కళాఖండాలనెన్నుకున్నది. వీటిలో యేడీ అత్యుత్తమమైనదిగా నిర్ణయింపబడనందున సువర్ణపతకం దేనికీ లభించలేదు. పైగా 10 కళాఖండాలకు మాత్రం బహుమతులు లభించాయి. ఎంపిక చేసుకున్నవాటిలో 74 తైలవర్ణ చిత్రాలు, 22 శిల్పాలు, 27 గ్రాఫిక్‌లు వున్నవి. వీటన్నిటినీ యీ ప్రదర్శనలో చూడవచ్చు.

లలిత కళా అకాడమీ 1959 లో రు. 8225 విలువగల 17 కళాఖండాలను, 59 లో రు. 8,950 విలువగల 24 కళాఖండాలను, 60 లో రు 18 700 విలువగల 22 కళాఖండాలను కొనుగోలుచేసింది. ఈ సంవత్సరంకూడా ప్రస్తుతం ఎంపికచేసుకున్నవాటిలో కొన్నిటిని కొన్నది.

నిన్న ప్రారంభింపబడిన యీజాతీయ కళా ప్రదర్శన 9 వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 5 నుండి 8 గంటల వరకు తెరిచియుంచబడును. (మా. వి.)

నగరంలో మే దిన ఉత్సవాలు

హైద్రాబాదు, మే 2

హింద్ మజ్‌దూర్ సంఘ్‌కు అనుబంధం చేయబడ్డ నగరంలోని వివిధ కార్మికసంస్థలు నిన్న శాంతియుతంగ జరిగిన మే దినోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నాయి. జంట విద్యుచ్ఛక్తి పబ్లిక్ వర్క్సు వర్క్‌షాపు శాఖలకు చెందిన సిబ్బంది సంఘాలు యీ సందర్భంలో బయలుదేరతీసిన ఊరేగింపులో చేరాయి.

ఊరేగింపు తర్వాత జరిగిన కార్మికుల సమ్మేళనానికి శ్రీ బి. యస్. మహాదేవ్ సింగ్ అధ్యక్షతవహించారు. సమ్మేళనంలో పశ్చిమజర్మనీ కార్మిక నాయకుడు క్లాస్ బైస్, శ్రీ యస్. బి. గిరి, శ్రీ యోగేంద్రాచారిమాట్లాడారు.

ఐ. ఎన్. టి. యు. సి. ఆధ్వర్యాన సనత్‌నగర్‌లో జరిగిన ఉత్సవ సభకు జి. వెంకటస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ టి. అంజయ్య సభలో ప్రసంగించారు.

ఐ. ఎన్. టి. యు. సి. కి చెందిన మున్సిపల్ కార్పొరేషను సిబ్బంది సంఘం మే దినోత్సవం జరిపింది. ఈ సందర్భంలో ఊరేగింపు కార్మిక సమ్మేళనం నిర్వహించబడినవి. సమ్మేళనానికి బదిలీఅయి వెళుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీ సి. ఎన్. శాస్త్రిఅధ్యక్షత వహించారు. ఈ సమయంలోనే ఆయనకు కార్మికులు వీడ్కోలు యిచ్చారు.

శ్రీ అర్జున్‌కుమార్, శ్రీ పర్ఫరాజ్ షరీఫ్ కార్పొరేషనుకమీషనర్ విధులను సమర్థతతో నిర్వహించిన శ్రీశాస్త్రి సేవానిరతిని కొనియాడుతూ ఉపన్యసించారు. శ్రీ శాస్త్రి తమనుగురించి మిత్రులు చెప్పిన మంచి మాటలకు ఉచితరీతినిజవాబు చెప్పారు.

జంటనగరాలలో మే దినోత్సవ సందర్భంలో పెద్దయెత్తున సాగిన ఊరేగింపులో ఉత్తరప్రాంతాలకు చెందిన వేలాది కార్మిక బృందాలు పాల్గొన్నాయి. వివిధ కూడలిందు పతాక వందనాలు. హైద్రాబాదులోనిప్రకాశ గిర్జిలోతీలో బహిరంగసభలు జరిగాయి.

డి. బి. ఆర్. మిల్స్, ప్రాగా టూల్స్ కార్పొరేషన్, ఆర్. టి. సి. కాలనీలముందు సభాకార్యక్రమాలు జరిగింది. ఊరేగింపు అనంతరం ప్రకాశగిర్జిలోతీలో ఎ. ఐ. టి. యు. సి. ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభకు జా. రాజ్ బహదూర్ గౌడ్ ఎం. పి. అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి ప్రసంగించారు. రామనగరులో జరిగిన ఉత్సవసభకు చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ కార్మికుడు శ్రీ బి. కృష్ణ అధ్యక్షత వహించారు. సభా స్థలిలో మత్తెకొడవలి వున్న ఎర్రజండా ఎగురవేయబడింది. సభలో శ్రీ యం. శ్రీరాములువాయుడు ప్రసంగించారు. ఆర్. టి. సి. కాలనీలో జరిగిన ఉత్సవ కార్యక్రమం సందర్భంలో రాష్ట్ర రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషను చీఫ్ ఇంజనీర్ శ్రీ యం. ఆర్. బాబీ సభకు ప్రతిష్ఠ చేశారు. కార్మిక సంక్షేమాధికారి శ్రీ కె. వి. కృష్ణన్ కాలనీలో నెలకొల్పబడ్డ గ్రంథాలయ భవనమందిరాన్ని ఆవిష్కరించారు. శ్రీదాపోటీలు నిర్వహించబడినవి. కాలనీలోని పిల్లలకు మిఠాయి పంచబడింది. రాత్రి సాంస్కృతిక ప్రదర్శనాలు జరిగాయి.

రంగూన్‌లో నేపాల్ దౌత్య కార్యాలయం

ఏర్పాటుకు నిర్ణయం

ఖాట్మాండ్, మే 2

రంగూన్‌లో తమ రాయబార కార్యాలయాన్ని తెరచుటకు నేపాల్ ప్రభుత్వం నిర్ణయించినది. పెకింగ్‌లోని నేపాల్ రాయబారే బర్మాలో నేపాల్ రాయబారిగాగూడా వ్యవహరిస్తాడు కావున రంగూన్ చార్జిడి అఫైర్స్ క్రింద ఈ దౌత్య కార్యాలయము పనిచేస్తూ ఉంటుంది. ఇంతవరకు రంగూన్‌లో నేపాల్‌కు కాన్సులేట్ మాత్రమే ఉన్నది.

ఆంధ్రలోమామిడి పంట

ఈసారి తక్కువగా ఉన్నదట

హైద్రాబాదు, మే 2

ఈ సంవత్సరం మామిడిపంటతక్కువగా ఉన్నది. ప్రతిపాదు కాసేదానిలో ఆంధ్రలో 12 శాతం తెలంగాణాలో 40 శాతం మాత్రమే మామిడి పంట పండిందట. పూతప్రారంభకాలంలో వర్షాలు కురువడంవల్ల మామిడిపంటచాలా వరకు దెబ్బతిన్నది. అదీకాక మామిడి పంట ఒక ఏడువిడచి మరోఏడు బాగా ఉంటుందట.

ఆంధ్రప్రదేశ్ ఏటా రు. 1.83 లక్షలువిలువగల మామిడి పండ్లను కాయలను ఎగుమతి చేస్తుంది.

పిల్లవాని ప్రాణాలు తీసిన బొంగరాల ఆట

హైద్రాబాదు, మే 2

బాలయ్య అనే 11 యేండ్ల పిల్లవాడు బజారులో సాగుతున్న ఆటలో తాను కూడ ఆడుతోవాలనే కోరికకు స్వంత ప్రాణాన్ని బలియిచ్చుకోవటం తటస్థించింది.

బాలయ్య గత నెల 26 న నిజాంబాదులోని మోండా మార్కెటు ప్రాంతానికి చెందిన తకర్‌బస్తీలోని తన యింటికి వస్తుండగా రోడ్డు మధ్యలో కొందరు రోడ్డు మీద బొంగరాలాడుకొనటం వానికంటపడింది. దీనిలో తాను కూడా చేరాలని ఉబలాటం కలిగి వారిలో ఒకనిగా చేరుకొన్నాడు అడగటం, అందుకు ఆ పిల్లలు విరాకరించిన కారణముగా యేర్పడ్డ తగువులో అందులోని ఒక పిల్లవాడు బాలయ్య పొత్తి కడుపు మీద తన్నటం జరిగింది. తర్వాత బాలయ్యను ఆస్పత్రిలో చేర్చిన మీదట ప్రాణాలను కోల్పోవటం సంభవించింది. పోలీసులు యీ విషయం దర్యాప్తు ప్రారంభించారు.

శాంతి దూతలు

(4 వ పేజీ తర్వాయి)

ఈ సైనిక స్మశాన శాంతికనిపించాలంటే ఎంతో కష్టపడి, శ్రమకోర్చి, బాగుచేసి, గౌరవ ప్రదమైన ఒక స్మృతి చిహ్నంగా రూపొందించారు. ఆ గ్రామవాసులు ఈ బృహత్కార్యం చేసిన పనిని అభినందించారు. ఈ యువతీ యువకులు తమ పని పూర్తి చేసి, తిరిగి వచ్చేటప్పుడు, ఆ గ్రామవాసులు వారికి వీడ్కోలు చెప్పే సందర్భంలో ఎందరో కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు.

వీరివలెనే జర్మన్ యువతీ యువకులలో ఎందరో పరిసర దేశాలలో శాంతి సంస్థాపనా కృషి సాగిస్తున్నారు. ఈ ఏడు మేనెలలో [illegible] 4,700 మంది యిటువంటి కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. అదేవారి మనోభావాలకి సూచిక.

—:ఇంద్రా

ప్రకటన

హైద్రాబాద్, ముషీరాబాద్‌లోని గ్రామ పరిశ్రమల (Upgrading Scheme) శిక్షణ కేంద్రములోని యీ దిగువ వృత్తి పనులలో రెండు సంవత్సరముల "కంపోజిట్ హాయ్యర్ సర్టిఫికెట్ కోర్సు" నందు శిక్షణపొందుటకు దరఖాస్తులు పంపగోరుచున్నాము.

"కంపోజిట్ హాయ్యర్ సర్టిఫికట్" కోర్సు (మూలు, ఉన్ని నేత [illegible], రంగుల అద్దకము మరియు అల్లి)

1. శిక్షణయొక్క గడువు రెండు సంవత్సరములు. 1961 జూన్ నెలనుండి ఆరంభమగును.
2. సంవత్సరమునకు రూ. 60 లు జీతము చెల్లించవలెను. ఇది రెండు వాయిదాలలో చెల్లించవచ్చును. ప్రవేశ సమయమందు రూ. [illegible] ప్రవేశమైన తరువాత రూ. 30 లు చెల్లించవలయును.
3. పై శిక్షణయందు దరఖాస్తు పెట్టుటకు అర్హతలు యీ దిగువ నివ్వబడినవి:

(ఎ) డిపార్టుమెంటు యొక్క ఏదైన కేంద్రమునందు ఒక సం॥ కాలమందు ఉత్తీర్ణులై యుండవలెను.

లేక

(బి) నేత పని వృత్తిగా నవలంబించిగాని లేక నేత పనియందు తగినంత అనుభవము కలిగియుండిగాని వుండవలెను.

లేక

(సి) మెట్రిక్యులేషనందు ఉత్తీర్ణులై, వృత్తివిద్యలందు తగినంత అనుభవము సంపాదించి వుండవలెను.

(డి) ఏ గ్రామ పరిశ్రమల వృత్తి కేంద్రములోనైనా నేత సహకార సంఘములలోనైన ఒక సం॥ శిక్షణపొంది, ఉత్తీర్ణులైనవారికి మరియు తగినంత అనుభవముగలవారికి ప్రాధాన్యమివ్వబడును.

4. వయస్సు 18 సం॥ ల నుండి 28 సం॥ లలో వుండవలెను.
5. దరఖాస్తులో వయస్సు, అర్హతలు, తండ్రిపేరు, కులము మరియు పత్రాల మొదలగు వివరములతోనింపి, సకాలములో [illegible] పంపవలెను
6. దరఖాస్తులు ముట్టుటకు ఆఖరు తేది మే 18, 1961.
7. దరఖాస్తులు, సూపరింటెండెంట్ వి. బి. టి. సి. (Upgrading Scheme) ముషీరాబాద్, హైద్రాబాద్ దక్కన్ షుగర్స్ పంపుకోవలెను.
8. అభ్యర్థులు 29-5-1961 న హైద్రాబాద్ ముషీరాబాద్ రోడ్డు లోని గ్రామ పరిశ్రమల శిక్షణ కేంద్రమునకు తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూ నిమిత్తము రావలసియుండును.

సం॥ ఆర్. వి. రావు,
పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు తరఫున.

సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

దిగువ జోనులలో 1961-62 సంవత్సరమునకు వార్షిక పెర్మనెంట్ కంట్రాక్టులకొరకు 24-5-61 మధ్యాహ్నం 12-00 గం॥ వరకు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి:

I. (ఎ) మెయింటెనెన్స్, రిపేరువర్క్సు మరియు నూతన పనులు ఖరీదు రు 50,000/ (అన్ని అంశములు మాస్టర్ షెడ్యూల్)

(బి) మెయింటెనెన్సు, రిపేరు వర్క్సు మరియు నూతన పనులు రు. 50,000/- వరకు అంశపు నెంబర్లు 08401, 08402, 08404 నుండి 08417 వరకుగల మాస్టర్ షెడ్యూల్ యొక్క సప్లయి మరియు తలుపులు బిగించుట, కిటికీ ఫ్రేములు, పట్టీలు మినహాయించి.

II. ఒక పర్యాయమునకు అంశమునకు రు. 5000/- లకు మించనట్టి వస్తువుల సప్లయి.

| | పనియొక్క విలువ | ఇ.డి. |

నేడే చూడండి:
ఎల్. బి. లక్ష్మన్ వారి

మేమ్ దీది

తా: తనూజ, జయంత్, డేవిడ్, ధుమల్, లలితాపవర్.

ప్ర భా త్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 6-30, 9-30
—అన్నపూర్ణ పిక్చర్స్ రిలీజ్.

10 వ సంయుక్త వారము!
ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి

భార్యాభర్తలు

నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతం, గిరిజ, గుమ్మడి, పద్మనాభం.

కమల్ రాజేశ్వర్ శ్రీనివాస్
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్.
నేడు 2 ఆటలు: 6-00, 9-30.
—నవయుగ.

మే 5 శుక్రవారం నుండి ప్రారంభం
పి. కె. ఫిల్మ్స్ వారి

మిట్టీ మె సోనా

సంగీతం: ఓ. పి. నయ్యర్.



తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, నజీర్ హుసేన్, మనోరమ, ఎస్. కె. పెన్కెమ్ సలిలాచటర్జీ, ఆగ.
నిర్మాత: ప్రదీప్ కుమార్
దర్శకత్వం: చందర్ సైగల్.

లిబర్టీ ప్రకాష్ మనోహర్
బషీర్‌బాగ్. మంగల్‌హాట్. సికింద్రాబాద్.
ఆటలు: 3-15, 6-15, 9-30.
(Nima) —శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్.

ఉద్రేకపరుచు ఒక కుటుంబ చిత్రం
యఫ్. ముఖర్జీ అండ్ ఫిల్మాలయాస్ వారి:

హం హిందుస్తానీ

(ఈస్టరన్ కలర్)

తా: సునీల్‌దత్, పాలన్, జాయ్‌ముఖర్జీ, ముబారక్, లీలాచట్నీస్, ఆగ, శ్యాంఛటర్జీ.

దర్శకత్వం: రాయ్ ముఖర్జీ
సంగీతం: ఓ పా ఖన్నా

మే 5 వ తేదీ నుండి ప్రారంభం

దీపక్ మహల్ హైదరాబాద్ — శుక్ర, శని, ఆది 4 ఆటలు: 11-30; 3-00; 6-15; 9-30 గం॥
అజంతా సికింద్రాబాద్ — శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-00; 6-15; 9-30 గం॥

దీపక్‌లో ప్రతిరోజు ఉ॥ 11-00నుండి 1-00 గం॥ మరియు ఆటలసమయమున అజంతాలో ఆటల సమయమున అడ్వాన్సు బుకింగ్ కలదు.

(Trupix) —చిత్రకళా పిక్చర్స్ రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Reddy
M. A. for the Golconda Publication Ltd
Golconda Printing Press Hyderabad (A. P.)

బంగారమిచ్చు వ్యాపారులు

మెసర్స్ కల్వసూర్యనారాయణ
కరెంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, మే 2
(క్వింటల్ ధరలు)

వానకబియ్యాలు	57-00 60-00
గర్కలు	51-00 54-00
పాలకుర్కులు	56-00 58-50
24 నంబర్లు	62-00 64-00
ఎంగారుబియ్యాలు	68-00 71-50
గుజ్జలు	58-00 60-00
గొట్టెబియ్యం	49-00 51-50
కుసుమబియ్యం	58-00 60-00
దొడ్డబియ్యం	52-00 54-50
సరుకు బియ్యం	54-50 59-00
సాంబర్లు	68-00 71-00
కొత్త సాంబర్లు	64-00 68-00
సూకలు	29-00 38-00
వరంగల్ సాం. పాం	74-50 75-00
బన్సి గోధుమలు	53-00 56-50
కర్నూలు గోధుమలు	55-50 54-00
కుస్మలు	51-00 54-50
కందులు పెద్దవి	41-00 44-00
కందులు చిన్నవి	38-00 41-00
మినుములు	51-00 55-00
పెసలు	45-00 47-00
శెనగలు	28-00 35-00
శెనగపప్పు కొ॥	52-00 56-00
ఉలవలు	36-00 38-00
తొగరి పప్పులు	88-00 95-00
మిరపకాయలు	100-00 215-00
పసుపు	85-00 98-00
ఉల్లిగడ్డ కొ॥	8-00 10-50
చింతపండు కొ॥	65-00 90-00
నల్ల వులువలు	88-00 93-50
తెల్లమువ్వులు	140-00 160-00
నర్దలు	85-00 87-00
పెద్ద కందిపప్పు	55-00 56-50
చిన్న కందిపప్పు	51-00 52-50
పెసరపప్పు	52-00 54-54
పెసరపప్పు	72-00 76-00
మినుపపప్పు	71-00 78-00
ఆముదాలు	65-00 66-00
అంకపిండి	43-50 44-00
ఇలాతిదాన చిం॥ 1కి	86-00 88-00
యెర్ర నువ్వులు	110-00 118-00
అల్లం	60-00 62-00
యెల్లిగడ్డ	52-00 77-00
పల్కునూనె	21-50 21-75
ధనియాలు	81-00 88-00
ఆలుగడ్డ	3-50 3-75

వెండి, బంగారు ధరలు

సముద్రాల రామలు గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.
హైదరాబాదు, మే 2

బంగారము	144-75
ఆశోక్ చీపులు	145-00
సవరన్	95-00
వెండి 100 తు.	239-00
చిల్లర	2-44

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి ఇద్దరు ఉపనాయకులు

ప్రధాని సూచనకు పార్టీసమ్మతి

ఉపనాయకుల ఎన్నిక మాత్రం ఆగస్టులో జరిగే సెషన్ వరకు వాయిదా

న్యూఢిల్లీ, మే 2

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి లోకసభనుండి ఒకరు, రాజ్యసభనుండి మరొకరుగా ఇద్దరు డిప్యూటీ నాయకులు ఉండేట్లుగా నిబంధనావళి సవరించాలన్న ప్రధాని నెహ్రూ సూచనను నిన్న పార్టీ ఆమోదించింది.

పార్టీ కార్యవర్గం నిబంధనావళి సవరణకై యీ సూచనను పరిశీలించి తన సిఫార్సుల్ని వచ్చే సెషన్ మొదట్లో నివేదించవలెనని కూడా శ్రీ నెహ్రూ ప్రతిపాదించారు.

దీనితో పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ ఉపనాయకుని ఎన్నిక సమస్య పార్లమెంటు వచ్చే సమావేశానికి-అంటే ఆగస్టు నెలకు-వాయిదా పడిందన్నమాట. పార్టీ ముగ్గురు కార్యదర్శులకు, కోశాధికారికి, పార్టీకార్యవర్గపు 24 గురు సభ్యులకుగాను నిన్న నామినేషన్లు దాఖలయ్యాయి. ఓటింగ్ మే 5 న జరుగుతుంది. కొత్త కార్యవర్గమే నిబంధనావళి సవరణను గురించి పరిశీలిస్తుంది.

(1) నాయకుడే ఉపనాయకుల్ని నామినేట్ చేయాలా లేదా వారిని ఎన్నుకోవాలా? (2) ఉపనాయకుల్ని ఏటా ఎన్నుకోవాలా లేక ఐదేళ్ళకొకసారి ఎన్నుకోవాలా? (3) ప్రస్తుతం ఆగస్టు తరువాత ఎలాగూ త్వరలోనే ఎన్నికలు రానున్నవి కావున యీ సారి డిప్యూటీ నాయకులు నామినేట్ కావాలా, ఎన్నిక కావాలా? - యీ మూడు సమస్యలను కొత్త కార్యవర్గం చర్చించవలసి ఉంది.

1958లో ఇద్దరు ఉపనాయకులు ఉన్న విషయము (మౌలానా ఆజాద్, రాజ్యసభలో పార్టీ నాయకుడుగా ఉన్న గోపాలస్వామి అయ్యంగార్) శ్రీ నెహ్రూ నిన్నటి పార్టీ సమావేశములో గుర్తుకు తెచ్చారు.

విద్యా మంత్రులు నిర్ణయించిన స్కేళ్ళు

టీచర్లకు అమలు పరచుటకు భారత ప్రభుత్వం హామీ

హైదరాబాద్, మే 2

ఉపాధ్యాయుల స్కేళ్ళ విషయములో విద్యామంత్రుల సదస్సు చేసిన నిర్ణయాలను అమలుపరచుటకు భారత ప్రభుత్వం హామీ యిచ్చిందని అఖిల భారత ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సమాఖ్య, సమాఖ్య పోషకుడు శ్రీ వి. శేషయ్యకు తెలియజేసింది.

ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కోరికలతోకూడిన 7 అంశముల నివేదిక పొరబాటును సమాఖ్య కొద్ది కాలంక్రితం ప్రధాన మంత్రికి సమర్పించింది. శిక్షణ పొందని ఉపాధ్యాయులకు రు.45కు శిక్షణ పొందినవారికి రు.5కు తక్కువ వేతన ముండకూడదని, దేశమంతటా ఒకేవిధమైన ప్రాథమిక పాఠ్య ప్రణాళిక అమలు పరచాలని సమాఖ్య కోరింది. అయితే దేశమంతటికీ ఒక ప్రాథమిక విద్యా విధానాన్ని సూచించ వీలవుతుందికాని ఆ విధానమును యిదమిత్థంగా నిర్ణయించ వీలుపడదని భారత ప్రభుత్వం అభిప్రాయపడిందట. ప్రాథమిక ఉపాధ్యాయులకు ఎగువ సభ అభ్యర్థుల నెన్నుకొనువిషయంలో హక్కుకల్పించుటకు మాత్రం ప్రభుత్వం పరిశీలించుచున్నదట. ప్రాథమిక విద్యను కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలను విజ్ఞప్తికి భారత ప్రభుత్వం విముఖత్వమును తెలిపుచ్చింది.

ఏడో ఉపాధ్యాయులకు అదనముగా చెల్లింపులు జరిగాయని వారి స్వల్ప వేతనాలనుండి విద్యా శాఖ మినహాయింపు చేయుటను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులసమాఖ్య ఆంధ్రప్రదేశ్ శాఖ కోరికపై ఆపివేసింది. ఇంతవరకు మినహాయింపు చేయబడిన మొత్తాలు తిరిగి ఆయాఉపాధ్యాయులకు చెల్లింపబడును.

1958 నవంబర్ 1 నుండి పదవతరగతి ఉపాధ్యాయులు రు. 40 ప్రాథమిక వేతనంపై నియమింపబడుట గమనించవలసిన విషయం. వారి వేతనాన్ని తర్వాత రు.30కి తగ్గించి అదనముగా చెల్లించిన మొత్తాలను ప్రభుత్వం మినహాయించుటకు ప్రారంభించి యుండెను.

పిల్లలు కలుగకుండా ఆపరేషన్లు

ఆరు వారాల్లో నే మహారాష్ట్రలో 15 వేల మంది చేయించుకున్నారట

న్యూఢిల్లీ, మే 2

పిల్లలు కలుగకుండా ఆపరేషన్‌లు చేయించుకొనేవారికి మగవారైతే రు. 15, ఆడవారికయితే రు. 25, ఇటువంటి ఆపరేషన్‌లను ప్రోత్సహించి తెచ్చిన స్వచ్ఛంద సంస్థలకైతే ఆపరేషన్ ఒక్కంటికి రు. 5 లు బహుమతులుగా ముట్టజెప్పే ప్రభుత్వ పథకము చాలా విజయవంతమౌతున్నట్లు నేడు రాజ్యసభలో ఆరోగ్య మంత్రి శ్రీ కర్మార్కర్ తెలిపారు. ఈ పథకము అన్ని రాష్ట్రాలకూ విస్తరింపబడింది. ఒక్క మహారాష్ట్రలోనే 6 వారాల్లో 15 వేల మంది యీ ఆపరేషన్లు చేయించుకున్నారని శ్రీ కర్మార్కర్ తెలిపారు.

పంపిణీ ఐన సేద్య యోగ్య భూములు

1951 నుండి వివిధ రాష్ట్రాలలో 7.8 మిలియన్ల ఎకరాల సేద్యయోగ్యమైన బంజర్లు పంపిణీ చేయబడ్డాయనీ యీ కార్యక్రమం మూడో ప్రణాళికలో కూడా సాగింపబడుతుందనీ ప్లానింగ్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. ఎస్. మిశ్రా నేడు లోకసభలో వెల్లడించారు.

ప్లానింగ్ కమిషన్‌కు చెందిన భూ సంస్కరణల ఉపసంఘం మొత్తం 50 లక్షల ఎకరాల్ని 70 లక్షల భూములేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు పంచాలన్న ప్రతిపాదనను ఆలోచిస్తున్నదనీ యీ 50 లక్షలఎకరాల్లో బంజర్లు, భూదాన గ్రామదాన భూములు, కుటుంబ కమత నిర్ణయంవల్ల లభించే మిగులుభూమి కలిపి ఉన్నాయనీ ఉపమంత్రి చెప్పారు.

ఏర్‌కండిషన్డు హోటళ్ళలో పొగ త్రాగుడు

ఏర్‌కండిషన్డు హోటళ్లలో-సినిమాల్లోవలెనే- పొగ త్రాగడాన్ని నిషేధించాలన్న ప్రతిపాదనను కేంద్రారోగ్య శాఖ త్రోసిపుచ్చినట్లు తెలుస్తున్నది.

గౌహతి నూనె శుద్ధి కర్మాగారం

గౌహతి, మే 2

ఏడాదికి 750 వేల టన్నుల ముడి నూనెను పరిశుద్ధము చేయగల ఇంధన తైల కర్మాగారాన్ని కేంద్ర కార్మిక మంత్రి మొన్న పరిశీలించారు. గౌహతిలో నిర్మింపబడిన ఈ కర్మాగారం ఈ సంవత్సరంలో ఉత్పత్తిని ప్రారంభిస్తుంది.

పత్రికా పరిశ్రమలో మేనేజీరియల్ సిబ్బంది ప్రాధాన్యం

ప్రభుత్వం గుర్తించక పోతున్నందుకు రాష్ట్ర సంఘం నిరసన

హైదరాబాదు, మే 2

ఆంధ్రప్రదేశ్ వార్తా పత్రికల మేనేజీరియల్ సిబ్బందిసంఘపు వార్షిక సమావేశం ఏప్రిల్ 30న పబ్లిక్ గార్డెన్స్‌లోని నిజామియా సూపర్ కేఫ్‌లో జరిగి అధ్యక్షుడుగా శ్రీ డి. ఎన్. గుప్త (దక్కన్ క్రానికల్), ఉపాధ్యక్షుడుగా శ్రీ కె. వి. నాగేశ్వరరావు (గోల్కొండపత్రిక), ప్రధాన కార్యదర్శిగా శ్రీ డి. ఎన్. ఖానోట్ (మిలాప్), సంయుక్త కార్యదర్శులుగా శ్రీ శేషగిరిరావు (ఆంధ్రభూమి), నిజాముద్దీన్ (అమర్ ఖారక్), కోశాధికారిగా సాయెల్ సింగ్, కార్యవర్గ సభ్యులుగా శ్రీ కె. సత్యనారాయణ, ఎం. ఏ. ఖాదిర్, వి. వెంకటస్వామి, వై. జి. గాంధి ఎన్నికయ్యారు. మరో ముగ్గురిని అభ్యర్థుడు నామినేట్ చేస్తారు.

వార్తాపత్రికాపరిశ్రమలోని రెండు విభాగాలమధ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విచక్షణ చూపుతున్నందుకు నిరసిస్తూ తీర్మానం ఆమోదించబడింది. వార్తాపత్రికా పరిశ్రమ ప్రగతికి సంపాదకవర్గ విభాగం ఎంత ప్రధానమో మేనేజీరియల్ సిబ్బంది విభాగం కూడా అంటేనని తీర్మానంలో పేర్కొనబడింది మేనేజీరియల్ సిబ్బందికి బ్యాయం చేయూ రేట్లు పరిశ్రమలోని వారంతా కలిసి పోరాడాలనీ యీ విషయంలో ఆలిండియా వార్తాపత్రికా ఉద్యోగుల ఫెడరేషన్ చేస్తున్నకృషిని తీర్మానంలో అభినందించారు.

101 మంది ప్రభుత్వోద్యోగులపై బహిరంగ విచారణ

ప్రత్యేక పోలీసుశాఖ కృషి

న్యూఢిల్లీ, మే 2

కొమ్మండుగురు గెజిటెడ్ ఆఫీసర్లపైనా, మరో 92మంది ప్రభుత్వోద్యోగులపైనా 1961 మార్చినెలలో ప్రత్యేక పోలీసుశాఖ బహిరంగ విచారణలు ప్రారంభించింది.

గెజిటెడ్ ఆఫీసర్లలో కేంద్ర పబ్లిక్ వర్క్స్ శాఖకు చెందిన వారిద్దరూ, హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్‌కు చెందిన వారిద్దరూ, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందినవారిద్దరూ, దేశీయాంగ మంత్రిత్వశాఖ, శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ, బాబిడిపన్ను శాఖలకు చెందినవారు తలఒకరుఉన్నారు.

రైల్వేలకు చెందిన అయిదుగురినీ, పునరావాస కల్పనశాఖ, రవాణా, కమ్యూనికేషన్ల శాఖలకు చెందిన చెరిఒకరినీ బహిరంగపరచుతూ వుండగా పట్టుకున్నారు.

ఏడుగురు ప్రభుత్వోద్యోగులకూ, ఆరుగురు ప్రయివేటు వ్యక్తులకూ, ఒక సంవత్సరంవరకూ జైలుశిక్ష, మొత్తం రు. 5,650ల జరిమానా విధించారు.

లంచం పుచ్చుకున్నందుకుగాను ఆగ్నేయ రైల్వేలో అసిస్టెంట్ సర్జనుగా పనిచేస్తున్న డా॥ ఎ. కె. మజుందార్‌కు ఒకసంవత్సరం కఠినశిక్ష, రు. 25ల జరిమానా విధించారు. దొంగపత్రాలు దాఖలుచేసి దిగుమతి లైసెన్సు సొందినందుకు బొంబాయిలోని మెసర్స్ మూల్‌చంద్ అండ్ కంపెనీ భాగస్వామి హజారీహార్‌చంద్ పంజాబీకి ఒక సంవత్సరం కఠినశిక్ష, రు. 400ల జరిమానా విధించారు.

లంచం, అవినీతి, మోసం, నమ్మకద్రోహం—యీ మొదలైన నేరాలకు ముగ్గురు గెజిటెడ్ ఆఫీసర్లపైనా మరో 25మంది ప్రభుత్వోద్యోగులపైనా దర్యాప్తు పూర్తిచేసి నేరారోపణచేశారు.

జీవితభీమాసంస్థలో ఒక ఆఫీసరకు అధికారికమైన లాభం చూపెందుకు రు. 500ల లంచం పుచ్చుకున్నందుకు ఒక అసిస్టెంటుడివిజనల్ మేనేజరుపై నేరారోపణ జరిగింది.

తమకు ఆర్థికలాభం చేకూర్చుకునే నిమిత్తం చెందర్లూ, సప్లయిఆర్డర్లూ కాంట్రాక్టులు చేసినందుకు ఒక అసిస్టెంట్ ఇంజినీరు (కేంద్ర పబ్లిక్ వర్క్స్ శాఖ), సెక్షను ఆఫీసరు, మరో ఇద్దరు వ్యక్తులపై నేరారోపణచేశారు.

ఏడుగురు గెజిటెడ్ ఆఫీసర్లకూ, మరో 35 మంది ప్రభుత్వోద్యోగులకు వ్రభుత్వశాఖాధ్యక్షులు శిక్షణవిధించారు. వారిలో అయిదుగురిని డిస్మిస్ చేశారు లేదా ఉద్యోగంలోంచి తొలగించారు. ఒకరిచే ఉద్యోగానికి రాజీనామా ఇప్పించారు. మరో 26మందిని ఇతర విధాల శిక్షించారు.

అవినీతి నేరాలకుగాను తగుచర్య తీసుకోవలసిందని 78మంది ప్రభుత్వోద్యోగులను గురించి ఆయాప్రభుత్వ శాఖలకు తెలియజేశారు.

48,000 మంది ప్రజలచే సమాచార విభాగం సందర్శన

హైదరాబాదు, మే 2

ఈ మధ్య విజయవాడలో జరిగిన అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ సందర్భాలలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో రాష్ట్ర సమాచారశాఖ కూడా పాల్గొన్నది. ఈ విభాగములో ఒక ప్రత్యేకత, 'ఆంధ్రప్రదేశ్' పత్రికకు ఆటోమాటిక్ వెండరు, స్టాలు సందర్శించిన వారిని లెక్కించే ఆటోమాటిక్ యంత్రమూ ఏప్రిల్ 7నుంచి 17 వరకు జరిగిన ప్రదర్శనకాలంలో యీ విభాగాన్ని 48,000 మంది ప్రజలు సందర్శించి ఉత్సుకతతో పై యంత్రాలను పరీక్షించారు.

రాకపోకలు

ఆర్థిక, న్యాయశాఖల మంత్రి శ్రీ కానూ బ్రహ్మానందరెడ్డి, మే 4 న రాత్రి 8 గం.లకు మద్రాసునుంచి బయలుదేరి ఉదక మండలం వెళ్ళి 12 వ తేదీ వరకు అక్కడ మకాం చేస్తారు 15 వ తేదీ ఉదయం 5-35 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ప్రణాళికా మంత్రి, శ్రీ పి. రంగారెడ్డి, మే 8 వ తేదీ ఉ॥ 10-05 గంటలకు లైలుదేరి విమానంలో మద్రాసు వెడతారు. అక్కడనుంచి మదనపల్లి, కోన, కర్నూలు పర్యటించి 6 న రాత్రి 7-15 గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

ఆరోగ్య, వైద్యశాఖల మంత్రి శ్రీ పి. వి. జి. రాజు, మద్రాసునుంచి మే 6 వ తేదీ సా॥ 5-44 గంటలకు విజయనగరం చేరుకుంటారు. 8 వ తేదీ సాంతత్రం 4-15 గంటలకు హైద్రాబాదుకు చేరుకుంటారు.

న్యూయార్కు పత్రి
న్యూయార్కు, ఏప్రిల్ 21
ప్రారంభం 38-36
ముగింపు 38-[illegible]

4 వ సంయుక్త వారము!
ప్రసాద్ ప్రొడక్షన్స్:

ససురాల్

తారాగణం:-
రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్, లలితాపవార్, అన్వర్ హుస్సేన్, సుభాషిణి, జయశ్రీగాడ్‌కర్, ధుమల్.

రాయల్ - హైదరాబాద్.
ప్రతిరోజు 3 ఆటలు:
3-00, 6-15 మరియు 9-30
ప్యారడైజ్ - సికింద్రాబాద్
2 ఆటలు: 6-15, 9-30 గం॥
మరియు రమేష్ టాకీస్
నిజామాబాద్.
ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.
(Trupix)

ఎవరైనతప్పుపనిచేసిన

అది నిరూపించి స్పష్టపరచినగాని ఆ తప్పు తప్పుగా అనుకొనరు అదే మాదిరి మేముగూడ తెలియక పొరపాటుచేసిన వ్యక్తుల పొరపాట్లు దూరముచేయుట మా విధి.

ఒక ఉన్నతస్థాయిగల షోరూం

కంటి అద్దముల పరిశ్రమలో కొందరికి సంశయము కలుగవచ్చును గొప్ప దుకాణములలో అధిక ధరలు కలిగి యుండును. మీ ఆర్థిక స్థితినిబట్టి మీకు తగిన అద్దములు లభించజాలవని అపోహపడుదురు ఇది అసత్యము. నిజానికి మా అభివృద్ధి మీ మన్నన యొక్క ఫలితము. ఏ దుకాణమైనను మనుజులైనను ప్రకటనలవల్ల డబ్బాలు వాయించుకొనుమాత్రాన అభివృద్ధికి రాజాలవు. నిజాయితి ముఖ్యావసరము. ఓర్వలేని శక్తులు విజృంభించి మంచికి వ్యతిరేకముగా ప్రచారము చేయును మంచి కంపెనీలకు వ్యతిరేకంగా వారి గిరాకులను తప్పుత్రోవ పట్టుటలో విజయము సాధింతుమని తలంతురు. మిక్కిలి పేదవారు మధ్యతరగతి వారును మానుండి తప్పని సరిగా లాభము పొందుదురు. 12, 15 రూపాయలలో మంచిరకపు ఒకదృష్టి జోడు 20, 25 రూపాయలలో మంచి రకపు రెండు దృష్టులజోడు మరియు ఒక అందమైన వైరుగల ఫ్రేమ్ యుక్తము లభించును. కాని జ్ఞాపకముంచుకొనండి. ఇంతకు మించిన విలువగలఅందమైన లెన్స్ ఫ్రేంలు లభించును. కంటి అద్దముల శాస్త్రీయ పరిజ్ఞానము చాలవిశాలమైనది. ఇదేగాక కంటి అద్దములు కొనువారికి నేత్ర పరీక్ష రుసుము తీసికోబడదు: కావున

ఈ క్రింది అడ్రసు వారివద్దికి విచ్చేసిన నిపుణులచే నేత్ర పరీక్ష జరుగుటయేకాక ఉత్తమ తరగతి కంటి అద్దములు లభించును.

మేనేజర్ షోరూం
డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్
"జనతా ఆప్టిషియన్"
నేత్రపరీక్షకులు మరియు ప్రఖ్యాత కంటి అద్దములు చేయువారు.
పత్ర విహార్ ఎదురు ఫోన్ నెం: 5141 నిజాంహాహీ రోడ్.

నేడు, రేపు సా॥ 2-30 గం॥ మ్యాటినీలు.

బొమ్మల పెళ్ళి

తా॥ శివాజీగణేశన్, జమున, రమణారెడ్డి, గుమ్మడి, సూర్యకాంతం.

కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

నేడే చూడండి:
ఇంపైన సంగీతమయ చిత్రము

దో ఉస్తాద్

సంగీతం: ఓ. పి. నయ్యర్.
తా॥ షేక్ ముక్తార్, రాజ్‌కపూర్, మధుబాల, సులోచన.
మనోహర్ - సికింద్రాబాద్
ఆటలు: 6-30 మరియు 9-30.

మే 5 నుండి బ్రహ్మాండమైన విడుదల!
వివాహ మహోత్సవమునకు దయచేయండి!

డి. బి. ఎన్. వారి

పెండ్లిపిలుపు

(తెలుగు)

(మ్యారేజ్ ఇన్‌విటేషన్)

కుటుంబములకు చక్కని సందేశమిచ్చు అసమాన కథా వస్తువు.

దర్శకత్వం: ఎ. శేషగిరిరావు
సంగీతం: ప్రసాదరావు.
లిరిక్స్: శ్రీశ్రీ, ఆరుద్ర

తా॥ ఎన్. టి. రామారావు, దేవిక, రేలంగి, గిరిజ, కన్నాంబ, సి. ఎస్. ఆర్, సూర్యకాంతం.

అశోక్ చిత్ర
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00 మరియు [illegible]
(Nima)

ప్రకటన

హైద్రాబాద్ ముషీరాబాద్ రోడ్డులోని గ్రామ పరిశ్రమల శిక్షణ కేంద్రములో దిగువ వృత్తిపనులలో శిక్షణ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

శిక్షణ సౌకర్యములుగల వృత్తులు

1. నేత, నూలు, ఉన్నిపని, 2. అద్దకము (రంగులు వేయుట), 3. అల్లిక (నిట్టింగ్), 4. రంగుదారాల కుట్టు, 5. లక్క సామాను బొమ్మల తయారి, 6. చెత్తపు పని, 7. చేతితో కాగితము తయారు చేయుట, 8. నూనె తీయుట, 9. తోలు పదును, 10. తోలు వస్తువుల తయారి.

ఇందు 1961 జూన్ 1వ తేదీనుంచి 1962 ఏప్రిల్ నెలాఖరు వరకు శిక్షణ పొంద వలయును.

దరఖాస్తులు 1961 మే 15వ తేదీలోగా గాని, ఆ తేదీనగాని గ్రామ పరిశ్రమ శిక్షణ కేంద్రము సూపరింటెండెంటు గారికి చేరవలయును. వాటిలో వయస్సు, అర్హతలు, అనుభవము ఇతర వివరములు పూర్తిగా పేర్కొన వలయును. ఏ పరిశ్రమలో శిక్షణ కావలయునో స్పష్టముగా పేర్కొన వలయును. వృత్తిపని వారి కుటుంబమునకు చెందియుండి ప్రభుత్వము గుర్తించిన ఏ పాఠశాలలో నైనను 5వ తరగతి చదివిన వారికి, గ్రామ ప్రాంతములకు చెందిన వారికి ప్రాధాన్యత యివ్వబడును.

జిల్లానుండి వచ్చు అభ్యర్థులకు శిక్షణ కేంద్రమునకు అనుబంధితమైన వసతి గృహములు ఉచిత వసతి సౌకర్యములు కలిగించబడును. అభ్యర్థులు 28-5-1961 తేదీన హైద్రాబాద్ ముషీరాబాద్ రోడ్డులోని గ్రామ పరిశ్రమ కేంద్రమునకు యింటర్‌వ్యూకు తమ స్వంత ఖర్చులపై రావలయును. అర్హులైన అభ్యర్థులకు నెలకు రు. 25/- శాస్త్రీయ స్టయిఫండ్లు యివ్వబడును.

సం. ఆర్. వి. రావు
డైరెక్టర్ పరిశ్రమలు, వాణిజ్య శాఖ.